ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

# జనంసాక్షి

www.janamsakshi.org

శనివారం 20.12.2025 | సంపుటి : 12 సంచిక : 151 | పేజీలు : 12 వెల : రూ. 4/-

RNI NO.TELTEL / 2013 /50370




హైదరాబాద్ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్



యూపీఎస్సీ నియామకాల్లో

# మరింత పారదర్శకత అవసరం

- నియామకాల్లో ఎదురవుతున్న సవాళ్లకు త్వరితగతిన పరిష్కారం అవసరం
- పబ్లిక్ సర్వీస్ కమిషన్స్ నేషనల్ కాన్ఫరెన్స్ కార్యక్రమంలో రాష్ట్రపతి ముర్ము
- టీజీపీఎస్సీ పరీక్షలను సక్రమంగా నిర్వహించింది : తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్
- సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌తో రాష్ట్రాల పబ్లిక్ సర్వీస్ కమిషన్ల సామర్థ్యం పెంపు: యూపీఎస్సీ ఛైర్మన్ డా.అజయ్ కుమార్

**హైదరాబాద్(జనంసాక్షి):**పబ్లిక్ సర్వీస్ కమిషన్స్ ఛైర్‌పర్సన్ల సదస్సులో పాల్గొనడం గౌరవంగా భావిస్తున్నానని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు. నియామకాల విషయంలో సర్వీస్ కమిషన్లు వేగంగా స్పందిస్తున్నాయన్నారు. 1950 తర్వాత యూపీఎస్సీ, పబ్లిక్ సర్వీస్ కమిషన్ల ఏర్పాటు మొదలైందని చెప్పారు. పబ్లిక సర్వీస్ కమిషన్ల విషయంలో అంబేడ్కర్ కీలక పాత్ర పోషించారని వివరించారు. లక్ష్యాలు సాధించే దిశగా పబ్లిక్ సర్వీస్ కమిషన్లు ఉండాలని సూచించారు. నియామకాల్లో ఎదురవుతున్న సవాళ్లకు త్వరితగతిన పరిష్కారం అవసరమని రాష్ట్రపతి అభిప్రాయపడ్డారు. హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్‌సిటీలో పబ్లిక్ సర్వీస్ కమిషన్స్ ఛైర్‌పర్సన్ల నేషనల్ కాన్ఫరెన్స్ జరుగుతోంది. ఈ సదస్సులో పాల్గొన్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ సందర్భంగా మాట్లాడారు. భారత వృద్ధిలో పబ్లిక్ సర్వీస్ కమిషన్లు కీలక పాత్ర పోషిస్తున్నాయని, పారదర్శక ఉద్యోగ భర్తీ విధానాల ద్వారా పబ్లిక్ సర్వీస్ కమిషన్లు దేశంలోనే అత్యంత నమ్మకమైన సంస్థలుగా నిలుస్తున్నాయని కొనియాడారు.

మిగతా 2లో..

# దేశానికే ఆదర్శంగా మన 'ప్రజావాణి'

74% సమస్యల పరిష్కారం గొప్ప విజయం



- భారతదేశంలో ఎక్కడా ఇలాంటి కార్యక్రమం అమలు జరగడం లేదు
- ప్రజావాణి రెండవ వార్షికోత్సవ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**హైదరాబాద్(జనంసాక్షి):**ప్రజావాణి వంటి కార్యక్రమం భారతదేశంలో ఎక్కడ అమలు జరగడంలేదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శుక్రవారం ఆయన జ్యోతిరావు పూలే ప్రజా భవన్ లో నిర్వహించిన ప్రజావాణి రెండవ వార్షికోత్సవ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రభుత్వం, పాలన ప్రజల కోసమే అని సీఎం రేవంత్ రెడ్డి తో పాటు యావత్ క్యాబినెట్ సహచరులు అంతా కలిసి తీసుకున్న విప్లవాత్మక నిర్ణయం ప్రజావాణి అని డిప్యూటీ సీఎం వివరించారు. ప్రజల సమస్యలు విని పరిష్కారం చేయడానికి ప్రతి మంగళ, శుక్రవారాలు రెండు రోజులపాటు క్రమం తప్పకుండా దరఖాస్తులు తీసుకొని 74% సమస్యలు పరిష్కారం చేయడం గొప్ప విజయమని డిప్యూటీ సీఎం అన్నారు. ప్రజావాణి పెట్టడమే కాదు వచ్చిన దరఖాస్తులను నిబద్ధతతో దృష్టి సారించి ఉద్యోగ బృందం ప్రయత్నం చేయకపోతే 74% విజయం సాధ్యం కాదని తెలిపారు. ఇంకా పరిష్కారం కానీ పైప్ లైన్ లు వంటి అంశాలను పరిష్కరించే అవకాశం ఉందని డిప్యూటీ సీఎం భరోసా ఇచ్చారు.

మిగతా 2లో..

## నైనీలో థర్మల్ పవర్ ప్లాంట్

- ఏర్పాటుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధ్యయనం చేస్తోంది
- ఒరిస్సా సీఎం మోహన్ చరణ్ మాంజీతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క భేటి

12లో..

# డీజీపీ ముందు 41 మంది మావోయిస్టులు లొంగుబాటు

## మిగిలిన వారూ జనజీవనస్రవంతిలో కలవండి

- లొంగిపోయిన వారిలో కామారెడ్డికి చెందిన రాష్ట్ర కమిటీ సభ్యుడు ఎర్రగుళ్ల రవి
- ఒడిశా, ఛత్తీస్‌గఢ్‌కు చెందిన ఆరుగురు డివిజన్ కమిటీ సభ్యులు
- ఈ ఏడాదిలో ఇప్పటి వరకు 509 మంది మావోయిస్టులు జనజీవనస్రవంతిలోకి..
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి రావాల్సిన పరిహారాన్ని అందిస్తాం: డీజీపీ శివధర్ రెడ్డి



**హైదరాబాద్(జనంసాక్షి):** తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి ఎదుట 41 మంది మావోయిస్టులు లొంగిపోయారు. అందులో కామారెడ్డికి చెందిన రాష్ట్ర కమిటీ సభ్యుడు ఎర్రగుళ్ల రవి, ఒడిశా, ఛత్తీస్‌గఢ్‌కు చెందిన ఆరుగురు డివిజన్ కమిటీ సభ్యులు ఉన్నారు. మావోయిస్టుల నుంచి పోలీసులు 24 తుపాకులను స్వాధీనం చేసుకున్నారు.వివిధ దళాల్లో పని చేస్తున్న మావోయిస్టులు

మిగతా 2లో..



ఆస్ట్రేలియాలో ఉగ్రదాడికి.. హైదరాబాద్‌కు సంబంధం లేదు

: డీజీపీ శివధర్‌రెడ్డి 2లో

ఫోన్ ట్యాపింగ్ కేసు..

## ప్రభాకర్ రావు కస్టోడియల్ విచారణ పొడిగింపు

మైనర్‌బాలికతో పెళ్లి..

## భర్త, తండ్రికి జీవిత ఖైదు

రంగారెడ్డి పోక్సో కోర్టు కీలక తీర్పు

ఆ ఐదు గ్రామాలను

## తెలంగాణలో కలపండి

- పెద్దవాగు ప్రాజెక్ట్ ఆధునీకరణ పనులు పూర్తి చేయాలి
- చంద్రబాబును కోరిన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత
- ప్రసాద్ స్కీంలో భద్రాచలానికి రూ.200 కోట్లు విడుదల చేయండి
- కేంద్రానికి వినతి

వివరాలు 2వ పేజీల్లో..


గ్రీన్ కార్డు లాటరీ

# నిలిపివేత



## తాత్కాలిక వాయిదా వేస్తూ ట్రంప్ సంచలన నిర్ణయం

**వాషింగ్టన్(జనంసాక్షి):** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. డైవర్సిటీ వీసా ప్రోగ్రామ్‌గా ప్రసిద్ధి చెందిన గ్రీన్‌కార్డ్ లాటరీను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు.ఇటీవల బ్రౌన్ యూనివర్సిటీలో జరిగిన కాల్పుల్లో ఇద్దరు



విద్యార్థులు మృతి చెందగా.. తొమ్మిది మంది గాయపడ్డారు. అదే సమయంలో ఎంఐటీ ప్రొఫెసర్ హత్యకు గురయ్యారు. ఈ దుర్ఘటనకు కారణం పోర్చుగీస్ జాతీయుడు క్లాడియో నేవెస్ వాలెంటే (48)నని అమెరికా పోలీసులు గుర్తించారు. వాలెంటే అమెరికాలోకి ప్రవేశించేందుకు గ్రీన్ కార్డ్ లాటరీని అస్త్రంగా ఉపయోగించినట్లు దర్యాప్తు సంస్థలు నిర్ధారించాయి. ఈ క్రమంలో హోంల్యాండ్ సెక్యూరిటీ సెక్రటరీ క్రిస్టి నోమ్ సోషల్ మీడియాలో స్పందించారు. ఇలాంటి దారుణాలకు పాల్పడే వ్యక్తులు అమెరికాలో అడుపెట్టేందుకు అనర్హులు. అందుకే, అధ్యక్షుడు ట్రంప్ ఆదేశాల మేరకు గ్రీన్ కార్డ్ లాటరీని నిలిపివేస్తోంది' అని తెలిపారు.

### గ్రీన్‌కార్డ్ కేటాయింపులు ఇలా

ప్రతి సంవత్సరం 50వేల గ్రీన్‌కార్డులను అమెరికాలో తక్కువ ప్రాతినిధ్యం ఉన్న దేశాల అభ్యర్థులకు కేటాయిస్తారు. వీటిలో ఎక్కువగా ఆఫ్రికా దేశాల అభ్యర్థులు ఉంటారు. 2025 లాటరీకి దాదాపు 2 కోట్ల మంది దరఖాస్తు చేశారు. వారిలో కుటుంబ సభ్యులను కలుపుకొని 1,31,000 మందిని ఎంపిక చేశారు. పోర్చుగీస్ పౌరులకు కేవలం 38 స్లాట్లు మాత్రమే లభించాయి. ఈ ప్రోగ్రామ్‌ను అమెరికా కాంగ్రెస్ సృష్టించింది. కాబట్టి దీని నిలిపివేతపై న్యాయపరమైన సవాళ్లు ఎదురయ్యే అవకాశం

మిగతా 2లో..

# ఢిల్లీలో డేంజర్ బెల్స్

- దేశరాజధానిలో రెడ్ అలర్ట్
- 150కి పైగా విమాన సర్వీసులు రద్దు



**న్యూఢిల్లీ(జనంసాక్షి):**ఉత్తర భారతాన్ని పొగమంచు కప్పేసింది దాంతో శుక్రవారం ఉదయం 100 మీటర్ల దూరంలో ఉన్న వాహనాలు కూడా కనిపించని పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో ఢిల్లీకి భారత వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. రోడ్డు, రైలు, వాయు మార్గాల్లో రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుందని హెచ్చరించింది. దానికి తగ్గట్టే 150కి పైగా విమాన సర్వీసులు రద్దయ్యాయి. మరో 200 సర్వీసుల్లో జాప్యం చోటుచేసుకుంది. ఈ అంతరాయాలు కొనసాగుతాయని ఢిల్లీ ఎయిర్‌పోర్ట్ వెల్లడించింది. పంజాబ్, హరియాణా, ఢిల్లీ, ఉత్తర్‌ప్రదేశ్, మధ్యప్రదేశ్, బిహార్ రాష్ట్రాలను దట్టమైన పొగమంచు కప్పేసిందని,

మిగతా 2లో..

# పార్లమెంట్ నిరవధిక వాయిదా



## చివరిరోజు ఎలాంటి కార్యక్రమాలు చేపట్టకుండానే ముగింపు

- ఎంపీలకు స్పీకర్ ఓంబిర్లా తేనీటి విందు
- సరదాగా ముచ్చటించుకున్న సభ్యులు
- హాజరైన ప్రధాని మోడీ, రాజ్‌నాథ్ సింగ్
- ప్రధాని విదేశీ పర్యటనపై ప్రియాంక ఆరా

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**పార్లమెంటు శీతాకాల సమావేశాలు శుక్రవారంతో ముగిశాయి. లోక్‌సభ, రాజ్యసభలు రెండూ నిరవధిక వాయిదా పడ్డాయి. ఉక్రవారం ఉదయంలోక్‌సభ ప్రారంభమైన కొద్దిసేపటికే వందేమాతర గీతాలపన అనంతరం స్పీకర్ ఓంబిర్లా సభను నిరవధిక వాయిదా వేశారు. లోక్‌సభకు ప్రధాని నరేంద్రమోడీ కూడా హాజరయ్యారు. ఆయన కూడా వందేమాతర గీతాన్ని పాడా రు. అలాగే రాజ్యసభ 11 గంటలకు ప్రారంభమైంది. సభకు ఉపరాష్ట్రపతి సి.పి రాధా కృష్ణన్ హాజరయ్యారు. యధావిధిగానే ఆయన టేబుల్‌పై పత్రాలు, ప్రకటనలు, నివే దిక సంబంధించినవి ఆయన టేబుల్‌మీద ఉన్నాయి. సభ ప్రారంభమైన

మిగతా 2లో..



ఎంపీలకు స్పీకర్ ఇచ్చిన తేనీటి విందు కార్యక్రమంలో ప్రధాని మోదీ, రాజ్‌నాథ్, ప్రియాంక



# 'పంచాయతీ'లు ముగిశాయి

## ఇక ఎంపీటీసీ, జడ్పీటిసిలపై దృష్టి పెట్టండి

- ఎన్నికలేవైనా మనమే గెలవాలి
- పంచాయతీ పోరులో గులాబీ జెండాను హత్తుకున్న రాష్ట్ర ప్రజలు
- గెలిచిన సర్పంచ్‌ల అభినందనలో కేటీఆర్

**రాజన్నసిరిసిల్ల(జనంసాక్షి):**పార్లమెంట్ ఎన్నికల్లో గెలవడం సులభం కానీ.. పంచాయతీ ఎన్నికల్లో గెలవడం కష్టమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సిరిసిల్ల జిల్లాలో కాంగ్రెస్ 10 సీట్లు గెలవలేదని.. కానీ ఇప్పుడు బీఆర్ఎస్ 80 గ్రామాల్లో గెలిచిందని తెలిపారు. సిరిసిల్ల నియోజకవర్గంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు, వార్డు సభ్యులతో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో సమావేశమైన కేటీఆర్.. వారికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ ఎన్నికలు అయిపోయాయి కాబట్టి.. పగలు, పంచాయితీలో పక్కనబెట్టి కలిసికట్టుగా ఉండాలని పిలుపునిచ్చారు. సిరిసిల్ల ప్రజలు గులాబీ జెండాను గుండెలను హత్తుకున్నారని కేటీఆర్ అన్నారు. పంచాయతీ ఎన్నికల్లో కొన్ని చోట్ల రెండు వైపులా బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులే నిలబడ్డారని తెలిపారు. త్వరలోనే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు జరగబోతున్నాయని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీకి, మండల పరిషత్‌కు అనుసంధానకర్త ఎంపీటీసీ అని కేటీఆర్ తెలిపారు. అలాగే జిల్లా పరిషత్‌కు, మండల పరిషత్‌కు సమన్వయకర్త జడ్పీటీసీ అని పేర్కొన్నారు.

మిగతా 2లో..

## మళ్లీ భగ్గుమన్న బంగ్లా

దేశంలో మిన్నంటిన ఆందోళనలు 9లో



# పదవీవిరమణ సమయంలో అత్యధిక తీర్పులు సరికాదు

## జడ్జీల ప్రస్తుత ధోరణిపై సుప్రీంకోర్టు అభ్యంతరం

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**పదవీ విరమణ సమీపించిన జడ్జీలు వరుస పెట్టి పలు తీర్పులు ఇస్తున్న ధోరణిపై సుప్రీంకోర్టు అభ్యంతరం వ్యక్తం చేసింది. బ్యాటింగ్ చివరి ఓవర్లో ఆటగాళ్లు సిక్సర్లు బాదినట్లుగా ఈ వ్యవహారం ఉందని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మల్యా బాగ్చి, జస్టిస్ విపుల్ ఎం.పంచోలి ధర్మాసనం పేర్కొంది. మధ్యప్రదేశ్‌కు చెందిన ప్రిన్సిపల్ అండ్ డిస్ట్రిక్ట్ జడ్జి దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేసింది.ఆ జడ్జి నవంబరు 30న పదవీ విరమణ చేయనుండగా హైకోర్టు

మిగతా 2లో..

## 'సర్'పై అభ్యర్థనలను పరిశీలించండి

వినతుల నేపథ్యంలో ఎలక్షన్ కమిషన్‌కు సుప్రీం సూచన 2లో

నకిలీ నోట్లతో పంట రుణం

## చెల్లింపునకు యత్నం

నిజామాబాద్ జిల్లా వర్ని మండల కేంద్రంలో కలకలం

**వర్ని(జనంసాక్షి):** ఓ వ్యక్తి బ్యాంకులో పంట రుణం చెల్లించేందుకు తీసుకొచ్చిన నగదు పూర్తిగా దొంగ నోట్లుగా బ్యాంకు అధికారులు గుర్తించారు. రైతు తీసుకొచ్చిన రూ. 2,08, 500 (అన్నీ రూ.500 నోట్లు) నకిలీగా తేల్చారు. ఈ ఘటన నిజామాబాద్ జిల్లా వర్ని మండల కేంద్రంలో చోటు చేసుకుంది. బ్యాంకు అధికారులు వర్ని పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది.ఎస్సై రాజు తెలిపిన వివరాల ప్రకారం.. నిజామాబాద్ జిల్లాలోని

మిగతా 2లో..

భారత్ చైనా మధ్య భారీగా పెరిగిన

# అంతరం

## వాణిజ్యలోటు 100 బిలియన్ డాలర్ల పైనే

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**భారత్-చైనా మధ్య వాణిజ్య అంతరం నానాటికీ పెరుగుతోంది. ఓవైపు బీజింగ్ నుంచి మన దేశానికి దిగుమతులు భారీగా ఉంటుండగా.. భారత్ నుంచి చైనాకు ఎగుమతులు మాత్రం చాలా తక్కువస్థాయిలో ఉన్నాయి. దీంతో ఈ ఏడాది చైనాతో మన వాణిజ్యలోటు 106 బిలియన్ డాలర్ల వరకు ఉండొచ్చని గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇనీషియేటివ్ అంచనా వేసింది. చైనా నుంచి అత్యధికంగా ఎలక్ట్రానిక్స్, మెషినరీ, ఆర్గానిక్ కెమికల్స్, ప్లాస్టిక్ సంబంధ దిగుమతులు పెరుగుతున్నట్లు తెలిపింది. జీటీఆర్ఐ నివేదికలో కీలక అంశాలివే..2021లో

మిగతా 2లో..



# నైనీలో థర్మల్ పవర్ ప్లాంట్

**ఏర్పాటుకు తెలంగాణ ప్రభుత్వం అధ్యయనం చేస్తుంది**

**ఒరిస్సా సీఎం మోహన్ చరణ్ మాంజీతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క భేటి**

హైదరాబాద్(జనంసాక్షి):సింగరేణి ఆధ్వర్యంలో కొనసాగుతున్న నైనీ కోల్ బ్లాక్ పిట్ హెడ్ వద్ద థర్మల్ పవర్ ప్లాంట్ ఏర్పాటు సాధ్య అసాధ్యాలపై తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు తెలంగాణ అధికారుల బృందం అధ్యయనం చేస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. గురువారం ఒడిస్సా సీఎం మోహన్ చరణ్ మాంజీ తో బేగంపేటలోని ఓ హోటల్లో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన ఇంధన శాఖ అధికారుల బృందం నైనీ ప్రాంతాన్ని సందర్శించి అంచనాలు రూపొందిస్తుందని తదుపరి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తగు నిర్ణయం తీసుకుంటుందని డిప్యూటీ సీఎం వివరించారు.సమావేశంలో ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ విట్టల్, సింగరేణి సిఎండి కృష్ణ భాస్కర్ సింగరేణి అధికారులు సత్యనారాయణ, తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.

## భారత్ చైనా మధ్య భారీగా పెరిగిన అంతరం

భారత్‌లోకి చైనా దిగుమతుల విలువ 87.7 బిలియన్ డాలర్లు ఉండగా.. గతేడాది 109.6 బిలియన్ డాలర్లకు పెరిగింది. 2025లో ఆ దిగుమతుల విలువ ఏకంగా 123.5 బిలియన్ డాలర్లు ఉండొచ్చని అంచనా.ఇక, 2021లో చైనాకు మన దేశం నుంచి ఎగుమతి చేసిన వస్తువుల విలువ 23 బిలియన్ డాలర్లు ఉండగా.. గతేడాది నాటికి ఆ మొత్తం 15.1 బిలియన్ డాలర్లకు పడిపోయింది. 2025లో ఎగుమతుల విలువ స్వల్పంగా పెరిగి 17.5 బిలియన్ డాలర్లకు చేరొచ్చని జీటీఆర్ఐ అంచనా వేసింది. అయితే, గతంతో పోలిస్తే ఈ విలువ చాలా తక్కువే. ఎగుమతులు తగ్గుతుండటంతో చైనాతో భారత్‌కు వాణిజ్య లోటు భారీగా ఉంటోంది. 2021లో భారత వాణిజ్య అంతరం 64.7 బిలియన్ డాలర్లుగా ఉండగా.. గతేడాది 94.5 బిలియన్ డాలర్లకు పెరిగింది. ఈ ఏడాది వాణిజ్య లోటు 106 బిలియన్ డాలర్లకు చేరుతుందని అంచనా.ఈ ఏడాది జనవరి–అక్టోబరు మధ్య చైనా నుంచి అత్యధికంగా ఎలక్ట్రానిక్స్ సంబంధిత పరికరాలు, ఉపకరణాలు దిగుమతి అయ్యాయి. వీటి విలువ 38 బిలియన్ డాలర్ల పైనే ఉంది. ఇందులో మొబైల్ ఫోన్ కాంపోనెంట్స్ (8.6 బిలియన్ డాలర్లు), ఇంటిగ్రేటెడ్ సర్క్యూట్స్ (6.2 బిలియన్ డాలర్లు), ల్యాప్‌టాప్‌లు (సోలార్ సెల్స్, లిథియం అయాన్ బ్యాటరీలు వంటివి ఉన్నా యి.ఇక, నవంబరులో చైనాకు 2.2 బిలియన్ డాలర్ల వస్తువులు మన దేశం నుంచి ఎగుమతి అయ్యాయి. ఏప్రిల్–నవంబరు మధ్య మొత్తం ఎగుమతుల విలువ 12.2 బిలియన్ డాలర్లుగా ఉంది. ప్లాస్టిక్ పరిశ్రమలో ఉపయోగించే నాఫ్తాను ఎక్కువగా ఎగుమతి చేయడంతో.. ఈ ఏడాది పొరుగు దేశానికి మన ఎగుమతుల విలువ స్వల్పంగా పెరిగిందని జీటీఆర్ఐ తెలిపింది

## పదవీవిరమణ సమయంలో అత్యధిక తీర్పులు సరికాదు

పూర్తి ధర్మాసనం ఆయనను అదే నెల 19న విధుల నుంచి సస్పెండ్ చేసింది. వివాదాస్పదమైన తీర్పులు ఇచ్చారని పేర్కొంటూ పదవీ విరమణకు 10 రోజుల ముందు ఈ నిర్ణయం తీసుకుంది. దీనిని జిల్లా జడ్జి...సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. మధ్యప్రదేశ్‌లో న్యాయాధికారుల పదవీ విరమణ వయస్సును 61 ఏళ్లకు పెంచాలని నవంబరు 20న రాష్ట్ర ప్రభుత్వాన్ని తాము ఆదేశించినందున పిటిషనర్ (జడ్జి) 2026 నవంబరు 30 వరకు పదవిలో కొనసాగే అవకాశం ఉందని సీజేఐ తెలిపారు. హైకోర్టును ఆశ్రయించాలని పిటిషనర్‌కు సూచించారు.

## 'సర్'పై అభ్యర్థనలను పరిశీలించండి

**–ఈసీకి సుప్రీం సూచన**


**న్యూఢిల్లీ(జనంసాక్షి):**ఉత్తర్‌ప్రదేశ్, కేరళలలో ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) గడువును పొడిగించాలంటూ వచ్చిన అభ్యర్థనలను పరిశీలించాల్సిందిగా ఎన్నికల సంఘానికి సుప్రీంకోర్టు గురువారం సూచించింది. ఉత్తర్‌ప్రదేశ్‌లో 25 లక్షల మంది పేర్లను ఓటరు జాబితాల నుంచి తొలగించారని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మల్యా బాగ్చి ధర్మాసనం దృష్టికి సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ తీసుకొచ్చారు. ఇప్పటికే గడువును పొడిగించినట్లు ఈసీ తరఫు సీనియర్ న్యాయవాది రాకేశ్ ద్వివేదీ తెలిపారు. ఉత్తర్‌ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు 2027లో జరుగుతాయని, ఇప్పుడు హడావిడిగా 'సర్'ను ముగించాల్సిన అవసరం ఏముందని మరో న్యాయవాది ప్రశ్నించారు. సానుకూల దృష్టితో ఈసీ నిర్ణయం తీసుకోవాలని ధర్మాసనం సూచించింది. వివిధ రాష్ట్రాల్లో సర్‌ను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై తుది విచారణను జనవరి 6న చేపడతామంటూ కేసును వాయిదా వేసింది.

**మీకు ఓ వీడియో చూపిస్తాం.. మానవత్వం ఏమిటో చెప్పండి!**

వీధి కుక్కల తొలగింపు చర్యల్లో భాగంగా దిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ (ఎంసీడీ) రూపొందించిన నిబంధనలు అమానవీయంగా ఉన్నాయంటూ దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. 'తదుపరి విచారణ సమయంలో మీకు ఓ వీడియో చూపిస్తాం. మానవత్వం అంటే ఏమిటో ప్రశ్నిస్తాం. అప్పుడు సమాధానం చెప్పండి' అంటూ జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతా ధర్మాసనం తీవ్రంగా స్పందించింది. ఎంసీడీ నిబంధనలపై తక్షణమే విచారణ జరపాలన్న పిటిషనర్ అభ్యర్థనను తోసిపుచ్చింది. జనవరి 7న వాదనలు వింటామని తెలిపింది. అయితే, తాము కూడా ఓ వీడియో ప్రదర్శిస్తామని, నిబంధనలకు విరుద్ధంగా ఏమి జరుగుతుందో వెల్లడిస్తామని పిటిషనర్ తరఫు న్యాయవాది కపిల్‌సిబల్ పేర్కొన్నారు.

## ఆ ఐదు గ్రామాలను తెలంగాణలో కలపండి

**భద్రాద్రి కొత్తగూడెం(జనంసాక్షి):**పరిపాలన సౌలభ్యం కోసం ఐదు గ్రామాలను భద్రాచలంలో కలపాలని ఏపీ సీఎం చంద్రబాబుకు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత విజ్ఞప్తి చేశారు. అలాగే అశ్వరావుపేట పెద్దవాగు ప్రాజెక్ట్ ఆధునీకరణ పనులు పూర్తి చేయాలని రెండు రాష్ట్ర ప్రభుత్వాలకు వినతి చేశారు. ప్రసాద్ స్కీంలో భద్రాచలం రామాలయానికి రెండు వందల కోట్లు నిధులు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివాసులు, గిరిజనుల సంక్షేమం కోసం చేసిన ఖర్చులపై సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క శ్వేతపత్రం విడుదల చేయాలని కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. జాగృతిబాటలో భాగంగా ఆమె జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా శుక్రవారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. రేవంత్ పాలనలో ఆదివాసులు, గిరిజనులకు ఏం చేశారో వెల్లడించాలన్నారు. సింగరేణి పుట్టినిల్లు ఇల్లందులో కొత్త బొగ్గు బావులు మొదలు పెట్టాలని అన్నారు. సింగరేణి కార్మికులు సంక్షేమం కోసం కాకుండా సీఎం రేవంత్



ఫుట్ బాల్ కోసం పది కోట్లు ఖర్చు చేశారని ఆరోపించారు. ముగ్గురు మంత్రులు ఉన్న జిల్లాలో కొత్తగూడెంకు ప్రాధాన్యం లేదని విమర్శించారు. ఒక మంత్రి కొత్తగూడెంను దత్తత తీసుకోవాలని.. కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో సౌకర్యాలు పెంచాలన్నారు. మణుగూరు ఓసీ 2 ప్రైవేటీకరణ అడ్డుకుంటామని స్పష్టం చేశారు. సీతారామ ప్రాజెక్టు నీళ్లు భద్రాద్రి జిల్లాలో పొలాలకు అందించాలని డిమాండ్ చేశారు. ఆంధ్రాలో విలీనమైన ఎటపాక పురుషోత్తమ పట్నం, గుండాల, పిచుకులపాడు, కన్నాయిగూడెం గ్రామాలను భద్రాచలంలో కలపాలన్నారు. ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీకి నిధులు ఎందుకు విడుదల చేయలేదని ప్రశ్నించారు. కొత్తగూడెంలో ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటులో గత ప్రభుత్వం, ఈ ప్రభుత్వం నిర్లక్ష్యం చేశాయని విమర్శించారు. కొత్తగూడెం బైపాస్ రోడ్డు త్వరగా పూర్తి చేయాలన్నారు. ఆదివాసులు, గిరిజనులకు రిజర్వేషన్లు ఉన్నాయని వారిని నిర్లక్ష్యం చేయొద్దన్నారు. సింగరేణి నిర్వాసిత గ్రామాల ప్రజలకు న్యాయం చేయాలని కవిత డిమాండ్ చేశారు.

# యూపీఎస్సీ నియామకాల్లో మరింత పారదర్శకత అవసరం



అభ్యర్థుల నిజాయతీ, సమగ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. జెండర్ సెన్సిటివిటీకి పబ్లిక్ సర్వీస్ కమిషన్లు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. మూడో అతిపెద్ద ఆర్థిక శక్తిగా ఎదగాలని భారత్ కృషి చేస్తోందని, అలాగే వికసిత భారత్–2047 సాధన కోసం కృషి చేస్తోందన్నారు. ప్రస్తుత సమయంలో భారత్?కు అత్యుత్తమ పబ్లిక్? సర్వెంట్లు అవసరం ఉందని చెప్పారు. అలాంటి వారిని నియమించటంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్లు ఈ సదస్సు ద్వారా మరింత మెరుగైన విధానాలను అందిపుచ్చుకుంటాయని భావిస్తున్నానని అన్నారు. రాజ్యాంగం, పరిపాలన విభాగంలో ఈ సదస్సు కీలక పాత్ర పోషిస్తుందని యూపీఎస్సీ ఛైర్మన్ డా.అజయ్ కుమార్ విశ్వాసం వ్యక్తం చేశారు. రాష్ట్రాల పబ్లిక్ సర్వీస్ కమిషన్లను మరింత బలోపేతం చేయటం ప్రధాన లక్ష్యంగా ఈ సదస్సు నిర్వహిస్తున్నామని చెప్పారు. పబ్లిక సర్వీస్ కమిషన్లపై నమ్మకాన్ని పెంపొందించటం మనందరి బాధ్యత అని సూచించారు. యూపీఎస్సీ ద్వారా ఒక సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను ఏర్పాటు చేయాలనుకుంటున్నట్లు వెల్లడించారు. సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ద్వారా రాష్ట్రాల పబ్లిక సర్వీస్ కమిషన్ల సామర్థ్యం పెంపు, నమ్మకాన్ని పెంపొందించాలని సూచించారు. లీగల్‌గా సమస్యలు లేకుండా ఉద్యోగాలు భర్తీ చేపట్టేందుకు ఇది ఉపయోగపడుతుందని తెలిపారు.

26వ నేషనల్ కాన్ఫరెన్స్‌ను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నిర్వహించటం గర్వంగా ఉందని తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ తెలిపారు. గతేడాది అన్ని రకాల పరీక్షలను తెలంగాణ పబ్లిక్? సర్వీస్? కమిషన్? దిగ్విజయంగా నిర్వహించిందని కొనియాడారు. సేవా దృక్పథం కలవారిని ప్రతిభ ఆధారంగా, క్యాలెండర్ అనుగుణంగా నియామకాలు చేపట్టాలని సూచించారు. సమయానికి నోటిఫికేషన్లు ఇవ్వటం, పరీక్షల నిర్వహణ, ఫలితాలు ఇవ్వటం ద్వారా పీఎస్సీల పట్ల ఉన్న నమ్మకాన్ని కాపాడుకోవాలని పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో పాటు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, మంత్రి సీతక్క, టీజీపీఎస్సీ ఛైర్మన్ బుర్రా వెంకటేశం, యూపీఎస్సీ ఛైర్మన్ అజయ్ కుమార్ హాజరయ్యారు. ముందుగా రాష్ట్రపతి ముర్ముకు యూపీఎస్సీ ఛైర్మన్ సిల్వర్ ఫిలిగ్రీని అందజేశారు. ఈ సిల్వర్ ఫిలిగ్రీని హైదరాబాద్‌కు చెందిన కళాకారులు రూపొందించారు. అనంతరం పబ్లిక్ సర్వీస్ కమిషన్లు ఎదుర్కొంటున్న వివిధ రకాల సవాళ్లపై చర్చించారు. వివిధ రాష్ట్రాలు అవలంభిస్తున్న విధానాలు, పరస్పర సహకారంపై చర్చ సాగింది.

**నో ఫ్లై, నో డ్రోన్ జోన్ :**

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు ఈ సదస్సు జరగనుంది. రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి పర్యటన దృష్ట్యా ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టారు. నో ఫ్లై, నో డ్రోన్ జోన్‌గా రాచకొండ సీపీ సుధీర్‌బాబు ప్రకటించారు. అంతకుముందు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము రామోజీ ఫిల్మ్‌సిటీకి చేరుకున్నారు. దేశంలోని పబ్లిక్ సర్వీస్ కమిషన్(పీఎస్సీ) ఛైర్‌పర్సన్ల జాతీయ సదస్సుకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. శీతాకాల విడిది కోసం హైదరాబాద్ వచ్చిన ద్రౌపదీ ముర్ము.. బొల్లారంలోని రాష్ట్రపతి నిలయం నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో రామోజీ ఫిల్మ్‌సిటీకి చేరుకున్నారు. రాష్ట్రపతి వెంట గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, మంత్రి సీతక్క ఉన్నారు.యూపీఎస్సీ ఛైర్మన్ డాక్టర్ అజయ్‌కుమార్, టీజీపీఎస్సీ ఛైర్మన్ బుర్రా వెంకటేశం తదితరులు సదస్సులో పాల్గొన్నారు. దేశంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్లు ఎదుర్కొంటున్న సవాళ్లపై చర్చించనున్నారు. సదస్సు అనంతరం సాయంత్రం రామోజీ ఫిల్మ్‌సిటీలో వివిధ ప్రదేశాలను ద్రౌపదీ ముర్ము సందర్శించనున్నారు.

## గ్రీన్ కార్డు లాటరీ నిలిపివేత

ఉందని నిపుణులు చెబుతున్నారు. కాగా, ట్రంప్ చాలా కాలంగా ఈ లాటరీకి వ్యతిరేకంగా ఉన్నారు. తాజాగా బ్రౌన్ యూనివర్సిటీ కాల్పుల ఘటనతో గ్రీన్‌కార్డ్ లాటరీ వ్యవస్థను తాత్కాలికంగా నిలిపివేశారు. ట్రంప్ నిర్ణయం హోంల్యాండ్ సెక్యూరిటీ సెక్రటరీ క్రిస్టి నోమ్ ప్రకటించారు.ఇదిలా ఉండగా..ట్రంప్ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం అమెరికా వలస విధానాలపై చర్చకు దారితీశాయి. భద్రతా కారణాల వల్ల తీసుకున్న ఈ చర్య.. అమెరికాలో స్థిరపడాలనుకున్న విదేశీయులపై ప్రతికూల ప్రభావం పడనుంది.

## నకిలీ నోట్లతో పంట రుణం చెల్లించేందుకు యత్నం

జలాల్పూర్ గ్రామానికి చెందిన రైతు నరెడ్ల చిన్నసాయిలు పంట రుణం చెల్లించేందుకు గురువారం సాయంత్రం వర్ని మండల కేంద్రంలోని కెనరా బ్యాంకుకు రూ. 2,08,500 (అన్నీ రూ.500 నోట్లు) తీసుకొచ్చాడు. ఈ క్రమంలో నగదును చెల్లించేందుకు క్యాష్ కౌంటర్‌లో ఇచ్చాడు. క్యాష్ కౌంటింగ్ యంత్రంలో నోట్లను లెక్కిస్తుండగా నకిలీ నోట్లు వచ్చాయి. అప్రమత్తమైన బ్యాంకు అధికారులు, సిబ్బంది డబ్బు ఎక్కడి నుంచి తెచ్చావని రైతును ప్రశ్నించడంతో అక్కడి నుంచి పరారయ్యాడు.రైతు తీసుకొచ్చిన రూ. 500 నోట్లను బ్యాంకు సిబ్బంది క్షుణ్ణంగా పరిశీలించగా.. అవన్నీ నకిలీ నోట్లేనని గుర్తించారు. నాలుగు రూ.500 నోట్ల కట్టలపై ఒక్కొక్క కట్టపై ఒకేరకమైన క్రమసంఖ్య (సీరియల్ నంబర్) ఉండటాన్ని గుర్తించారు. దీంతో నకిలీనోట్లని నిర్ధరించి గురువారం రాత్రి వర్ని పోలీసులకు ఫిర్యాదు చేశారు. బ్యాంకు అధికారి పంకజ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. నకిలీ నోట్ల వ్యవహారం వర్ని మండలంలో కలకలం సృష్టించింది. పరారీలో ఉన్న రైతు కోసం పోలీసులు గాలిస్తున్నారు.

# డీజీపీ ముందు 41 మంది మావోయిస్టులు లొంగుబాటు

లొంగిపోయారని డీజీపీ శివధర్ రెడ్డి వెల్లడించారు. లొంగిపోయిన వారిలో ఇద్దరు తెలంగాణకు చెందిన వారు కామారెడ్డి జిల్లా వాసి ఎర్రగొల్ల రవి అలియాస్ సంతోష్, మంచిర్యాలకు చెందిన కనికా రపు ప్రభంజన్ కాగా మిగతా వాళ్లు ఛత్తీస్‌గఢ్‌కు చెందినవారని తెలిపారు. కుమురం భీమ్ డివిజన్ కమిటీ కార్యదర్శి, ఇద్దరు సెంట్రల్ విజన్ కమాండర్లు లొంగిపోయినట్లు పేర్కొన్నారు. ఈ ఏడాదిలో ఇప్పటి వరకు 509 మంది మావోయిస్టులు లొంగిపోయినట్లు తెలిపారు. మావోయిస్టులు లొంగిపోవడానికి ప్రధాన కారణం 2026 మార్చి 31 వరకు కొత్త ప్రాంతాలకు వెళ్లాలని మావోయిస్టు పార్టీ నుంచి ఆదేశాలు వచ్చాయని డీజీపీ తెలిపారు. తెలియని ప్రాంతాలకు వెళ్లడం, నిత్యావసర వస్తువులు సరైన సమయంలో అందకపోవడం, కీలక నాయకులే లొంగిపోతున్న నేపథ్యంలో కిందిస్థాయి మావోయిస్టులు లొంగిపోయేందుకు ముందుకు వచ్చారన్నారు. ప్రభుత్వం లొంగిపోయిన వారికి క్యాడర్ ప్రకారం నగదు పరిహారం అందిస్తుందని, ఆయుధాలతో లొంగిపోయే వారికి కేంద్ర ప్రభుత్వం కూడా సహాయం చేస్తుందని డీజీపీ తెలిపారు. లొంగిపోయిన 41 మంది మావోయిస్టులపై రూ. 1.46 కోట్లు కోట్ల రివార్డు ఉందన్న ఆయన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వారికి రావాల్సిన పరిహారాన్ని అందిస్తామన్నారు. తక్షణ సాయం కింద ఒక్కొక్కరికి రూ.25వేలను అందించినట్లు తెలిపారు. ఏ రాష్ట్రాలకు చెందిన వారిని ఆ రాష్ట్ర ప్రభుత్వాలకి అప్పగిస్తామని అన్నారు.ప్రస్తుతం మావోయిస్టుల్లో మొత్తం 54 మంది మాత్రమే తెలంగాణ వాళ్లు ఉన్నారని, వీరిలో ఆరుగురు మాత్రమే తెలంగాణలో పనిచేస్తు న్నారని శివధర్ రెడ్డి అన్నారు. లొంగిపోయిన మావోయిస్టులు అప్పగించిన ఆయుధాలు దాదాపు అన్ని పోలీసుల నుంచి కొల్లగొట్టినవేనన్నారు, ఆర్మీ, పోలీసులు వద్ద ఉండే ఆయుధాలే వారి వద్ద ఉన్నాయని, దేశంలోని అన్ని రాష్ట్రాల పోలీసులకు ఆయుధాల సీరియల్ నెంబర్‌లపై సమాచారం ఇస్తామన్నారు. వారికి గతంలో మిస్సైన ఆయుధాలను అప్పగించనున్నట్లు తెలిపారు.

## ఆస్ట్రేలియాలో ఉగ్రదాడికి.. హైదరాబాద్‌కు సంబంధం లేదు: డీజీపీ

**హైదరాబాద్(జనంసాక్షి):** ఇటీవల ఆస్ట్రేలియాలోని బోండీ బీచ్‌లో జరిగిన కాల్పుల ఘటనపై తెలంగాణ డీజీపీ శివధర్‌రెడ్డి స్పందించారు. కాల్పులకు పాల్పడిన సాజిద్ అక్రమ్ హైదరాబాద్‌కు చెందినవాడే అయినప్పటికే ఉగ్రఘటనతో హైదరాబాద్‌కు సంబంధం లేదని స్పష్టం చేశారు. 1998లో ఉపాధి కోసం ఆస్ట్రేలియా వెళ్లిన సాజిద్ అక్రమ్ ఆరు సార్లు భారతదేశానికి వచ్చాడన్నారు. ఆస్ట్రేలియాలోనే యురోపియన్ యువతిని పెళ్లి చేసుకున్న తర్వాత 1998లో భార్యతో పాటు ఒకసారి హైదరాబాద్‌కు వచ్చినట్లు తెలిపారు. 2004లో, 2009 ఫిబ్రవరిలో మరోసారి వచ్చాడన్నారు. 2011 జూన్‌లో, 2016లో ప్రాపర్టీ సెటిల్‌మెంట్ కోసం వచ్చాడని చెప్పారు. 2022లో చివరి సారిగా తల్లి, సోదరిని చూడటం కోసం వచ్చాడని డీజీపీ శివధర్‌రెడ్డి తెలిపారు. బోండీ బీచ్‌లో జరిగిన ఉగ్రదాడిలో 16 మంది మృతి చెందిన విషయం తెలిసిందే.

## మైనర్‌బాలికతో పెళ్లి.. భర్త, తండ్రికి జీవిత ఖైదు

**హైదరాబాద్(జనంసాక్షి):** బాలికతో పెళ్లి, అత్యాచారం కేసులో రంగారెడ్డి జిల్లా పోక్సో కోర్టు కీలక తీర్పు ఇచ్చింది. బాలిక భర్త, తండ్రికి జీవితఖైదు విధించింది. 2018లో హైదరాబాద్ సరూర్‌నగర్ పరిధిలో 17 ఏళ్ల బాలికకు బలవంతపు పెళ్లి చేశారు. ఈ కేసులో బాలిక భర్త, తండ్రికి జీవిత ఖైదుతో పాటు, రూ.75 వేల చొప్పున కోర్టు జరిమానా విధించింది. బాధితురాలికి రూ.15 లక్షల పరిహారం అందించాలని న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేశారు.

## ఢిల్లీలో డేంజర్ బెల్స్

ఉపగ్రహ చిత్రాల ద్వారా ఈ విషయం వెల్లడైందని వాతావరణ శాఖ అధికారులు పేర్కొన్నారు. ఉదయం 5.30 గంటల సమయంలో ఉత్తర్‌ప్రదేశ్‌లోని ఆగ్రా, బరేలీ, షహరాన్‌పుర్, గోరఖ్‌పుర్, పంజాబ్‌లోని అంబాలా, అమృత్‌సర్, లూథియానా, ఆదంపుర్, దిల్లీలోని సఫ్దర్‌జంగ్, హరియాణా, మధ్యప్రదేశ్, బిహార్‌లోని పలు ప్రాంతాల్లో ఎదురుగా వస్తోన్న వాహనాలు ఏమాత్రం కనిపించని పరిస్థితి నెలకొంది కాగా.. వాయు కాలుష్యాన్ని నియంత్రించేందుకు దిల్లీ ప్రభుత్వం తీసుకొచ్చిన కఠినమైన చర్యలు అమల్లోకి వచ్చాయి. కాలుష్య నియంత్రణ ధ్రువపత్రం (పీయూసీ) లేని వాహనాలకు దిల్లీ పెట్రోలు స్టేషన్లలో ఇంధనం అందించడం ఆపేశారు. ఈ నిబంధనలను కఠినంగా అమలుచేసేందుకు దిల్లీ సరిహద్దుల వద్ద పోలీసు, రవాణాశాఖ బృందాలను మోహరించారు.

## హైదరాబాద్‌కు సీఈసీ



**హైదరాబాద్(జనంసాక్షి):** భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ మూడు రోజుల పర్యటనలో భాగంగా శుక్రవారం హైదరాబాద్‌కు చేరుకున్నారు. ఈ పర్యటనలో హైదరాబాద్‌తో పాటు ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీశైలం సందర్శన కూడా ఉంది.మధ్యాహ్నం 12.00 గంటలకు హైదరాబాద్ విమానాశ్రయానికి చేరుకున్న సీఈసీకి తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ) సి. సుదర్శన్ రెడ్డి సహా ఎన్నికల విభాగానికి చెందిన ఉన్నతాధికారులు ఘనంగా స్వాగతం పలికారు. సాయంత్రం ఆయన ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీశైలానికి బయలుదేరి, సాయంత్రం 6.30 గంటలకు భ్రమరాంభ అతిథి గృహానికి చేరుకోనున్నారు.హైదరాబాద్ పర్యటనలో భాగంగా శ్రీ జ్ఞానేశ్ కుమార్ తెలంగాణ రాష్ట్ర బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌వోలు)తో రవీంద్రభారతి ఆడిటోరియంలో సమావేశం నిర్వహించనున్నారు.

**బెట్టింగ్ యాప్ కేసు..**

## ప్రముఖులపై కొరడా

**యువరాజ్ సింగ్, సోనూసూద్ ఆస్తులు అటాచ్**

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**బెట్టింగ్ యాప్స్‌కు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో విచారణ ముమ్మరంగా సాగుతోంది (ఃవబిబితినిణ ఒజూజూ అజీబవ). ఈ కేసులో తాజాగా కీలక పరిణామం చోటుచేసుకుంది. మాజీ క్రికెటర్లు యువరాజ్ సింగ్, రాబిన్ ఉతప్ప, బాలీవుడ్ నటులు సోనూసూద్, నేహాశర్మ ఆస్తుల్ని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అటాచ్ చేసింది. ఆ జాబితాలో నటి ఊర్వశీ రౌతేలా తల్లితో పాటు టీఎంసీ మాజీ ఎంపీ మిమీ చక్రవర్తి, అంకుశ్ హజ్రా (బెంగాలీ నటుడు) కూడా ఉన్నారు. ఈ కేసుకు సంబంధించి దర్యాప్తు సంస్థ వీరిని ఇప్పటికే విచారించగా.. తాజాగా అటాచ్ చేసిన ఆస్తుల విలువ రూ.7.93 కోట్లని సంబంధిత వర్గాలు వెల్లడించాయి.గతంలో మాజీ క్రికెటర్లు సురేశ్ రైనా, శిఖర్ ధావన్‌కు చెందిన రూ.11.14 కోట్ల విలువైన ఆస్తులను ఈడీ అటాచ్ చేసిన సంగతి తెలిసిందే.

# దేశానికే ఆదర్శంగా మన 'ప్రజావాణి'

ఏ సంకల్పంతో ప్రజావాణిని ప్రారంభించామో ఆ లక్ష్యం నెరవేరుకున్నందుకు చాలా సంతోషంగా ఉందని ఈ కార్యక్రమం క్రమం తప్పకుండా కొనసాగిస్తామని డిప్యూటీ సీఎం అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ సహకారంతో ప్రజా సమస్యల పరిష్కారానికి రాష్ట్ర జిల్లా స్థాయిలో ప్రత్యేక సాఫ్ట్ వేర్ ఏర్పాటు చేసుకోవడం అభినందనీయం ఉన్నారు. 10 సంవత్సరాల పాటు రాష్ట్రాన్ని పాలించిన వారు ప్రజల కోసం కనీసం ప్రజాభవన్ గేట్లు తెరవని వారు కూడా ప్రజావాణి కార్యక్రమాన్ని మొక్కుబడిగా నిర్వహిస్తున్నారు అని మాట్లాడం దెయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్టు ఉందని డిప్యూటీ సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజావానిలో విజయ గాథలు వింటుంటే సిబ్బంది ఎంత చిత్తశుద్ధితో పనిచేశారో వివరించి అభినందించేందుకే తాను ఈ సమావేశానికి వచ్చానని డిప్యూటీ సీఎం తెలిపారు. మా ఆలోచన, పాలన, వ్యవహారం అంతా ప్రజలకే అంకితం అని అన్నారు. రాష్ట్రంలోని సంస్థలు వ్యవస్థలు ప్రజల కోసం ఉపయోగపడాలి అనేదే ప్రజా ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ఏమాత్రం భయం లేకుండా ప్రజలు వారి సమస్యలు చెప్పుకునేందుకు ఏర్పాటు చేసిన ఈ భవనాన్ని ఆశీర్వదించండి ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుకు వెళదామని డిప్యూటీ సీఎం తెలిపారు.

## 'పంచాయతీ'లు ముగిశాయి

పంచాయతీ ఎన్నికలతో పంచాయితీలు పక్కనపెట్టాలని సూచిం చారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు కోసం కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఫ్లలెప్లలెనా డంపింగ్ యార్డులు, ప్రగతి వనాలు ఏర్పాటు చేశామని కేటీఆర్ గుర్తుచేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక పల్లెలు నిర్వీర్యం అయ్యాయని విమర్శించారు.సిరిసిల్లలో ఉన్న 57 ఎంపీటీసీ స్థానాలు గెలిచేలా కార్యకర్తలు కృషి చేయాలని పిలుపు నిచ్చారు. అందరూ కలిసి కాంగ్రెస్‌పై కొట్లాడాలన్నారు. గులాబీ గెలుపును చూసి కాంగ్రెస్ పరేషన్ అయితోందని తెలిపారు. ఓడిపోయిన అభ్యర్థులు కూడా ధైర్యంగా ఉండాలని ధైర్యం చెప్పారు. రానున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో పోటీచేయాలన్నారు. పాత తరం నాయకులు, కొత్త తరాన్ని కలుపుకుంటూ ముందుకుపోవాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అప్పటికప్పుడు మాటలు మారుస్తున్నారని కేటీఆర్ అన్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న రేవంత్ రెడ్డి మొదట 66 శాతం సర్పంచ్ స్థానాలు గెలిచామని చెప్పారని తెలిపారు. వెంటనే మాటమార్చి స్థానిక ఎన్నికలతో పార్టీకి సంబంధం లేదంటున్నాడని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి లాగే ఫిరాయింపు ఎమ్మెల్యేలు కూడా మాటలు మారుస్తున్నారని అన్నారు. అభివృద్ధి కోసం కాంగ్రెస్‌లో చేరానని కడియం శ్రీహరి, పోచారం శ్రీనివాస్ రెడ్డి చెప్పారని గుర్తుచేశారు. ఇప్పుడు మాటమార్చి బీఆర్ఎస్‌లోనే ఉన్నామని చెబుతున్నారని తెలిపారు. ఏ పార్టీలో ఉన్నారో చెప్పుకోలేని పరిస్థితిలో కడియం, పోచారం ఉన్నారని విమర్శించారు. గడ్డిపోచలాంటి పదవి కోసం చూరుకు గబ్బిలాల్లా వేలాడుతున్నారని ఎద్దేవా చేశారు. గెలుపు కోసం కాంగ్రెస్ ఎన్ని అరాచకాలు చేసినా ప్రజలు మాత్రం బీఆర్ఎస్‌తోనే ఉన్నారని కేటీఆర్ స్పష్టం చేశారు. స్థానిక ఎన్నికల్లో గులాబీ ప్రభంజనమే అందుకు నిదర్శనమని చెప్పారు. సర్పంచ్ అయినా ఎమ్మెల్యే, ఎంపీలు అయినా ప్రజల కోసమే పనిచేయాలని అన్నారు. ప్రతిపైసా ప్రజల కోసమే ఖర్చు పెట్టాలని సూచించారు. ఐదు అంచెల్లో ప్రభుత్వాన్ని ఎలా నడపాలో అంబేద్కర్ రాజ్యాంగంలో చెప్పారని గుర్తుచేశారు. కేంద్రం పైసలు ఇయ్యకున్నా.. రాష్ట్ర నిధులు ఉంటాయని తెలిపారు. గ్రామ పంచాయతీ నిధులు ఫైనాన్స్ కమిషన్ నుంచి వస్తాయని పేర్కొన్నారు. దాన్ని ఆపే హక్కు ఎమ్మెల్యేలకు లేదు.. సీఎం రేవంత్ రెడ్డికి కూడా ఉండదని స్పష్టం చేశారు.

## పార్లమెంట్ నిరవధిక వాయిదా

కొద్దిసేపటికే ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ సభను నిరవధిక వాయిదా వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'నిన్న మంత్రి సమాధానం ఇచ్చే సమయంలో సభలో సభ్యుల ప్రవర్తనపై పునరాలోచించు కోవాలి. నిరసన వ్యక్తం చేయడం, కాగితాలను చింపివేయడం వంటివి సభకు తగనివి. సభ్యులు తమ ప్రవర్తనపై ఆలోచించుకోవాలి అని ఆయన అన్నారు. ఈ సెషన్ చాలా ఉత్పాదకంగా జరిగిందని, రాబోయే సెషన్లలో ఫలవంతమైన చర్చలు జరుగుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. జీరో అవర్, ప్రశ్నోత్తరాల సమయంలో నాణ్యతతో కూడిన చర్చలు చాలా విజయవంతంగా జరిగాయని ఆయన పేర్కొన్నారు. కాగా, ఈ పార్లీమెంటు సమావేశాల్లో ప్రధానంగా మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికున్న పేరును విబి–జి రామ్ జి బిల్లుగా తెచ్చిన సవరణ బిల్లును ప్రతిపక్ష ఎంపీల ఆందోళనల మధ్యే కేంద్రం ఆమోదింపజేసుకుంది.

**ఎంపిలకు స్పీకర్ ఓంబిర్లా తేనీటి విందు**

పార్లమెంటు శీతాకాల సమావేశాలు మూడువారాల పాటు వాడివేడి చర్చలు, వాకౌట్లు, నిరసనల మధ్య ముగిసాయి. ఉభయసభలు నిరవధికంగా వాయిదా పడటంతో సభలోని వాతావరణాన్ని తేలిక చేసేందుకు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా శుక్రవారం ఉదయం ఎంపీలందరికీ తన నివాసంలో తేనేటి విందు ఇచ్చారు. గత సమావేశాల మాదిరిగా కాకుండా ఈ టీపార్టీకి విపక్ష ఎంపీలు కూడా హాజరయ్యారు. స్నేహపూర్వక వాతావరణంలో సరదా ముచ్చట్లతో సభ్యులంతా సందడిగా గడిపారు. లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ జర్మనీ పర్యటనలో ఉండటంతో కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా స్పీకర్ ఇచ్చిన టీపార్టీలో పాల్గొన్నారు. విపక్షం తరఫున ప్రాతినిధ్యం వహించారు. 20 నిమిషాల పాటు జరిగిన ఈ సమావేశంలో ఓం బిర్లా, మోదీతో పాటు రాజ్‌నాథ్ సింగ్ కూర్చుని ఉండగా ఆయన పక్కన ప్రియాంక ఆసీనులయ్యారు. తన నియోజకవర్గం వయనాడ్ నుంచి తెచ్చుకున్న ఒక మూలికను ఎలర్జీ రాకుండా తీసుకుంటూ ఉంటానని ప్రియాంక వివరించారట. మోదీ ఇటీవల జరిపిన ఇథియోపియా, జోర్డాన్, ఒమన్ పర్యటన గురించి ప్రియాంక అడగగా, బాగా జరిగిందని ఆయన బదులిచ్చారు. సమాజ్‌వాదీ పార్టీ నేత ధర్మేంద్ర యాదవ్, ఎన్‌సీపీ (ఎస్‌పీ) నేత సుప్రియా సులే, సీపీఐ నేత డి.రాజా కూడా సమావేశం లో పాల్గొన్నారు. శీతాకాల సమావేశాలను మరికొద్ది రోజులు పొడిగించి ఉండాల్సిందని ధర్మేంద్ర యాదవ్ అభిప్రాయపడగా, ఆయనకు గొంతు నొప్పి రాకుండా ఇక్కడితో ముగించామని మోదీ సరదాగా బదులిచ్చారు. బాగా ప్రిపేర్ అయి సభకు వచ్చారంటూ ఎన్‌కే రామచంద్రన్ తదితర విపక్ష ఎంపీలను పీఎం అభినందించారు. పాత పార్లమెంటు భవనంలో మాదిరిగానే న్యూ పార్లమెంట్ బిల్డింగ్‌లో ఎంపీల కోసం ఒక సెంట్రల్ హాల్ చేర్చాలని పలువురు ఎంపీలు మోదీని కోరారు. సెంట్రల్ హాలులో ఎంపీలు, రిటైర్‌మెంట్ అయిన ఎంపీలు చర్చించుకునే వారు. దీనిపై మోదీ సరదాగా స్పందించారు. అది రిటైర్‌మెంట్ తర్వాత కదా...ఇంకా మీరు చాలా సేవ చేయాల్సి ఉంది.. అని అనడంతో సమావేశంలో నవ్వులు వెల్లివిరిసాయి. విపక్ష పార్టీ సభ్యులను సభలో మాట్లాడేందుకు అనుమతించడం లేదని ఆరోపిస్తూ గత పర్యాయం స్పీకర్ టీ పార్టీని రాహుల్, ఇతర విపక్ష నేతలు బాయ్‌కాట్ చేశారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసు

**ప్రభాకర్ రావు కస్టోడియల్ విచారణ పొడిగింపు**

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో కీలక నిందితుడు, ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు కస్టోడియల్ విచారణ గడువును మరోవారం రోజుల పాటు పొడిగించింది సుప్రీం కోర్టు. డిసెంబర్ 25 వరకు కస్టోడియల్ విచారణ చేసేందుకు సుప్రీంకోర్టు అనుమతి ఇచ్చింది. గురువారం ప్రభాకర్ రావు వారం రోజుల కస్టోడియల్ విచారణ పూర్తి అయిన విషయం తెలిసిందే. అయితే ట్యాపింగ్ కేసులో మరికొన్ని రోజులు విచారణ చేయాలని సుప్రీంకోర్టును సిట్ కోరింది. వారం రోజుల కస్టోడియల్ విచారణ వారం రోజుల కస్టోడియల్ విచారణ రిపోర్ట్‌ను ఉన్నత న్యాయస్థానానికి సిట్ అందజేసింది. దీంతో ప్రభాకర్ రావు కస్టోడియల్ విచారణను వారం రోజుల పాటు పొడిగింపుకు సుప్రీం కోర్టు అనుమతి ఇచ్చింది. డిసెంబర్ 26న పోలీస్ కస్టడీ నుంచి ప్రభాకర్ రావును విడుదల చేయాలని.. తదుపరి విచారణ వరకు ఎలాంటి వ్యతిరేక చర్యలు తీసుకోవద్దని స్పష్టం చేసింది. పోలీసుల దర్యాప్తుకు సహకరించాలని ప్రభాకర్ రావును సుప్రీంకోర్టు ఆదేశించింది. అంతేకాకుండా ఇంటి నుంచి ఆహారం తెచ్చుకునేందుకు, అవసరమైన మందులు తీసుకునేందుకు ప్రభాకర్ రావుకు సుప్రీం కోర్టు అనుమతి ఇచ్చింది. కాగా.. కొత్త సిట్ ఏర్పాటుతో ట్యాపింగ్ కేసు మరింత వేగవంతంగా విచారణ జరిగే అవకాశం ఉంది. హైదరాబాద్ సీపీ సజ్జనార్ నేతృత్వంలో సిట్ విచారణ కొనసాగనుంది. కొత్తగా ఏర్పాటు చేసిన సిట్‌లో 9 మంది అధికారులు ఉన్నారు. సీపీ సజ్జనార్‌తో పాటు రామగుండం సీపీ అంబరి కిషోర్ ఝా కూడా సిట్‌లో ఉన్నారు.

# ప్రతి ఇల్లూ ఓ గ్రంథాలయం కావాలి

## పుస్తక ప్రదర్శనలను జిల్లాలకు విస్తరిస్తాం: మంత్రి జూపల్లి

**నిర్వహణకు రూ. 3కోట్లు .. గ్రంథాలయాలకు పుస్తకాల కోసం కోటి మంజూరు**

**హైదరాబాద్ బుక్ ఫెయిర్ ప్రారంభం**







హైదరాబాద్ (జనంసాక్షి) : హైదరాబాద్ సమాజంలో మార్పు తీసుకురావడానికి పుస్తక పఠనం ఒక శక్తివంతమైన ఆయుధమని, ప్రతి గ్రామంలోని ప్రతి ఇల్లూ ఒక గ్రంథాలయంగా మారాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆకాంక్షించారు. శుక్రవారం ఎన్టీఆర్ స్టేడియంలో ప్రారంభమైన 38వ హైదరాబాద్ బుక్ ఫెయిర్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం... పునాస మ్యాగజైన్ ఆవిష్కరించారు. ప్రభాత భేరి కరపత్రం...మరియు కాలెండర్ ను కూడా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. టెక్నాలజీ, సోషల్ మీడియా ప్రభావం పెరుగుతున్న నేటి కాలంలోనూ ఏటా 15 లక్షల మంది పుస్తక ప్రదర్శనకు రావడం శుభపరిణామన్నారు.

### విలువలతో కూడిన విద్యే ముఖ్యం

ప్రస్తుత విద్యా వ్యవస్థ కేవలం మార్కులు, ర్యాంకుల చుట్టూనే తిరుగుతోందని, ఇది మనిషిని సంస్కరించలేకపోతోందని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. "నాటి తరం ఆలోచనా విధానం, విలువలు నేడు కల్తీ అయిపోయాయి. కేవలం ఉద్యోగం, సంపాదన ధోరణిలో పడి మానవ జన్మ సార్థకతను మర్చిపోతున్నాం. పాత కాలపు సంస్కారం మళ్లీ రావాలంటే గొప్ప వ్యక్తుల జీవిత చరిత్రలు, పుస్తకాలు చదవాల్సిన అవసరం ఉంది" అని ఆయన పేర్కొన్నారు. యువత తమ తల్లిదండ్రులకు కనీసం సంతకం చేయడం, చదవడం నేర్పించాలని, అది మనందరి బాధ్యత అని గుర్తుచేశారు.

### జిల్లాలకూ పుస్తక సంబరం

పుస్తక ప్రదర్శనలు కేవలం హైదరాబాద్‌కే పరిమితం కాకుండా, అన్ని జిల్లా కేంద్రాల్లోనూ నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నట్లు జూపల్లి వెల్లడించారు. ఇందుకోసం సాంస్కృతిక శాఖ ద్వారా రూ. 3 కోట్లు (జిల్లాకు రూ. 10 లక్షల చొప్పున) కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. అలాగే, గ్రామీణ, మండల స్థాయి గ్రంథాలయాలకు మంచి పుస్తకాలను చేరవేయడానికి తక్షణమే రూ. కోటి మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజల్లో సామాజిక చైతన్యం నింపేందుకు త్వరలోనే 'ప్రభాత భేరి' అనే వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు మంత్రి వెల్లడించారు.

### ఆర్థిక ఇబ్బందులున్నా సంక్షేమమే ధ్యేయం

రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ప్రస్తావిస్తూ.. గత పదేళ్లలో అప్పులు రూ. 64 వేల కోట్ల నుంచి రూ. 8 లక్షల కోట్లకు పెరిగాయని, ఏటా రూ. 75 వేల కోట్ల వడ్డీ చెల్లించాల్సి వస్తోందని మంత్రి వివరించారు. ఇన్ని ఇబ్బందులు ఉన్నప్పటికీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం ప్రజలపై కొత్త పన్నులు వేయకుండా సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని స్పష్టం చేశారు. హైదరాబాద్ బుక్ ఫెయిర్‌కు శాశ్వత స్థలం కేటాయించే విషయంపై ముఖ్యమంత్రితో చర్చించి పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. పుస్తకం అనే జ్ఞానదీపం సమాజంలోని అజ్ఞానాన్ని, రుగ్మతలను తొలగించి కొత్త వెలుగును ప్రసాదిస్తుందని మంత్రి తన ప్రసంగాన్ని ముగించారు.

### పది రోజుల్లో 40 పుస్తకాల ఆవిష్కరణ

ఈ పది రోజుల ప్రదర్శనలో నిత్యం మూడు నుంచి నాలుగు చొప్పున మొత్తం 40 పుస్తకాలు ఆవిష్కృతం కావడం విశేషమన్నారు. శక్తి, నవ తెలంగాణ వంటి ప్రచురణలతో పాటు బాల సాహిత్యానికి ఇక్కడ పెద్దపీట వేశారని తెలిపారు. జ్ఞానం అనేది ఒక అనంతమైన మహాసముద్రం వంటిదని, ఆ సముద్రపు లోతులను అన్వేషించడానికి పుస్తకాలు మనకు పడవల్లా (నావల్లా) సహాయపడతాయని రామచంద్రమూర్తి అభివర్ణించారు. పుస్తక ప్రియులందరూ ఎక్కువ సమయం ఇక్కడ గడిపి, ప్రచురణకర్తలకు వెన్నుదన్నుగా నిలవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

హైదరాబాద్ బుక్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ యాకూబ్ అధ్యక్షత వహించిన ఈ సభలో లో తెలంగాణ భాషా సంస్కృతి సంస్థ డైరెక్టర్ డాక్టర్ ఏనుగు నరసింహ రెడ్డి, రాష్ట్ర గ్రంథా లయ శాఖ చైర్మన్ డాక్టర్ రియాజ్, తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి డాక్టర్ బాలాచారి, హైదరా బాద్ బుక్ సొసైటీ ప్రధాన కార్యదర్శి ఆర్. వాసు, ఉపాధ్య క్షులు బాల్‌రెడ్డి, బి. శోభన్ బాబు, కార్యదర్శి ఆర్. శ్రీని వాస్, సంయుక్త కార్యదర్శులు కె. సూరిబాబు, పి.నారా యణ రెడ్డి, కోశాధికారి నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



### పుస్తకం.. ఎప్పటికీ ఎండిపోని జ్ఞాన గంగ: ప్రొఫెసర్ కోదండరాం



ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడు తూ... సోషల్ మీడియా ఇచ్చే సంతృప్తి తాత్కాలికమని, పుస్తకం ద్వారా లభించే జ్ఞానం మాత్రమే శాశ్వ తమని పేర్కొన్నారు. ఒక పుస్తకాన్ని చదవడం అంటే చరిత్రలోకి ప్రయాణించడమేనని, మనం నేరుగా కలవలేని ఎంతో మంది మహానుభావులతో సంభాషించే అద్భుత అవకాశం దీనివల్ల కలుగుతుందని వివరించారు. ఈ ప్రదర్శన ప్రాంగణానికి ప్రజాకవి అందశ్రీ పేరు పెట్టడం హర్షణీయమన్న ఆయన.. పశువులు కాసుకునే స్థాయి నుంచి కేవలం పుస్తక పఠనం ద్వారానే ఆయన గొప్ప సాహితీవేత్తగా ఎదిగారని గుర్తుచేశారు. భౌతిక పుస్తకాన్ని తాకుతూ, ఆ వాసనను ఆస్వాదిస్తూ చదివినప్పుడు కలిగే అనుభూతి డిజిటల్ మీడియాలో సాధ్యం కాదని, ఎన్ని సాంకేతిక మార్పులు వచ్చినా పుస్తక ప్రాధాన్యం తగ్గదని స్పష్టం చేశారు. సోషల్ మీడియాను దప్పిక తీర్చలేని నీటి బుడగతో పోల్చిన ఆయన.. పుస్తకం ఎప్పటికీ ఎండిపోని స్వచ్ఛమైన జ్ఞాన గంగ అని అభివర్ణించారు. ఆధ్యాత్మికత, టెక్నాలజీ, చరిత్ర, సాహిత్యం వంటి అన్ని రకాల పుస్తకాలు ఒకేచోట లభించే ఈ ప్రదర్శనను నగర వాసులు కుటుంబ సమేతంగా సందర్శించి విజయవంతం చేయాలని కోరారు.

### పుస్తకం.. విజ్ఞాన సముద్రాన్ని దాటించే నావ

ప్రముఖ పాత్రికేయులు రామచంద్రమూర్తి మాట్లాడుతూ... పుస్తక పఠనం అంటే కేవలం చదవడం మాత్రమే కాదని, అది ప్రపంచాన్ని లోతుగా అర్థం చేసుకోవడమని పేర్కొన్నారు. హైదరాబాద్ బుక్ ఫెయిర్‌లో ఆయన ప్రసంగిస్తూ.. ముఖ్యమంత్రులు లేదా మంత్రులు ఇలాంటి విజ్ఞాన ప్రదర్శనలను ప్రారంభించడం ఒక మంచి సంప్రదాయమన్నారు. తన జీవితమంతా వార్తాపత్రికల ప్రపంచంలోనే గడిచిందని, నేటికీ లేదా డిజిటల్ తెరల కంటే పుస్తకాన్ని భౌతికంగా స్పృశిస్తూ చదవడమే తనకు అమితమైన సంతృప్తినిస్తుందని వెల్లడించారు. ఈ ప్రదర్శన కేవలం హైదరాబాద్‌కే పరిమితం కాకుండా ఢిల్లీ, చెన్నై, బెంగళూరు వంటి నగరాల నుంచి వచ్చిన ప్రముఖ ప్రచురణకర్తల పుస్తకాలతో విజ్ఞాన గనిలా ఉందని కొనియాడారు. "తల్లిదండ్రులు తమ పిల్లలను వెంటబెట్టుకుని ఈ ప్రదర్శనకు రావాలి. వారికి చిన్నతనం నుంచే పుస్తకాలను పరిచయం చేయడం ద్వారా గొప్ప విజ్ఞానాన్ని అందించినవారవుతారు" అని సూచించారు.

**- ప్రముఖ పాత్రికేయులు రామచంద్రమూర్తి**

## సీఎం ప్రజావాణిలో 221 దరఖాస్తులు

- దరఖాస్తులు స్వీకరించిన చిన్నారెడ్డి, దివ్య




హైదరాబాద్ (జనంసాక్షి) : మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో శుక్రవారం నిర్వహించిన సీఎం ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 221 దరఖాస్తులు అందాయి. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 85, రెవెన్యూ శాఖకు సంబంధించి 20, ఇందిరమ్మ ఇండ్ల కోసం 75, దరఖాస్తులు వచ్చాయి. ఇతర శాఖలకు సంబంధించి 41 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. సీఎం ప్రజావాణి ఇంచార్జ్, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి, స్టేట్ నోడల్ అధికారి దివ్య దేవరాజన్ దరఖాస్తులు స్వీకరించి ప్రజల సమస్యలు విని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పలు సమస్యలను పరిష్కరించారు. కాగా 2,322 నర్సింగ్ ఆఫీసర్స్ నియామకం కోసం షెడ్యూల్ ను ప్రకటించాలని కోరుతూ అభ్యర్థులు పెద్ద ఎత్తున సీఎం ప్రజావాణికి తరలి వచ్చారు. శుక్రవారం జరిగిన సీఎం ప్రజావాణి ఇంచార్జ్ డాక్టర్ జీ. చిన్నారెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. సంబంధిత అధికారితో ఫోన్ లో చిన్నారెడ్డి మాట్లాడగా త్వరలోనే షెడ్యూల్ ప్రకటిస్తామని ఆ అధికారి జవాబు ఇచ్చారు.

## కొల్లాపూర్ సరిహద్దుల్లో పులి సంచారం

- పాదముద్రలు గుర్తించిన అటవీ అధికారులు
- అప్రమత్తంగా ఉండాలని గ్రామంలో చాటింపు



కొల్లాపూర్, డిసెంబర్ 19 (జనంసాక్షి) : కొల్లాపూర్ రేంజ్ సోమశిల సెక్షన్ సరిహద్దు గ్రామాలలోని ఎంగంపల్లి తండా గ్రామ పరిధిలో పెద్దపులి సంచారం కలకలం రేపుతుంది. సమాచారం అందిన వెంటనే జిల్లా అటవీ శాఖ ఉన్నతాధికారులు డీఎఫ్‌వో, ఎఫ్‌డీవో, ఎఫ్‌ఆర్‌వో ఆదేశాల మేరకు కొల్లాపూర్ అటవీ శాఖ అధికారులు రంగంలోకి దిగారు. ఎంగంపల్లి తండా గ్రామ పరిసర ప్రాంతాలు, వ్యవసాయ పొలాలు, అటవీ సరిహద్దు ప్రాంతాల్లో అధికారులు విస్తృతంగా పరిశీలనలు చేపట్టారు. ఈ పరిశీలన సమయంలో పొలాల్లో కనిపించిన పాదముద్రలు, ఇతర ఆనవాళ్లను సాంకేతికంగా పరిశీలించిన అనంతరం అవి పెద్దపులికి చెందిన జాడలేనని అటవీ శాఖ అధికారులు కాశన్న, ముజీబ్ ఘోరీ నిర్ధారించారు. ఎంగంపల్లి తండాతో పాటు అటవీ సరిహద్దు గ్రామ సర్పంచ్ గోపి నాయక్ ఆధ్వర్యంలో గ్రామాలలో ప్రజలకు అప్రమత్తంగా ఉండాలని చాటింపు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్యంగా రాత్రి సమయాల్లో పొలాల వద్ద ఒంటరిగా వెళ్లవద్దని, చిన్న పిల్లలను అటవీ ప్రాంతాల వైపు పంపవద్దని, గొర్లు, పశువులను కాపాడే సమయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పులి కనిపించినా లేదా అనుమానాస్పద కదలికలు గమనించినా వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించాలని కోరారు. ఎవరు కూడా పంట పొలాల్లో ఉచ్చుల్లు గాని, కరెంట్ గాని పెడితే అటవీ చట్టం 1972 ప్రకారం 10 సంవత్సరాల జైలు శిక్ష ఉంటుందని తెలిపారు. ప్రజల భద్రతకు ఎలాంటి లోటు లేకుండా చర్యలు తీసుకుంటామని అటవీ శాఖ కొల్లాపూర్ రేంజ్ అధికారి మక్దూం హుస్సేన్ స్పష్టం చేశారు.

## పండగ సీజన్‌తో ప్రత్యేక రైళ్లు

హైదరాబాద్, డిసెంబర్19 (జనంసాక్షి) : పండగ సీజన్ వచ్చేసింది. క్రిస్మస్, సంక్రాంతి పండగలకు స్కూళ్ల సెలవులు ఇప్పటికే ప్రకటించేశారు. ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకుని వివిధ రైల్వే జోన్లలో ప్రత్యేక రైళ్లను రైల్వే శాఖ నడుపుతోంది. అయినా ప్రతియేడు రైళ్లలో ప్రయాణించే వారి సంఖ్య పెరుగుతోంది. వీళ్లను దృష్టిలో పెట్టుకుని దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో 244 ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లు రైల్వే శాఖ తాజాగా ప్రకటించింది. రానున్న రోజుల్లో మరిన్ని రైళ్లను నడిపే అవకాశం ఉందంటూ రైల్వే మంత్రిత్వ శాఖ శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించింది. దేశవ్యాప్తంగా అత్యధిక డిమాండ్ ఉన్న ప్రధాన మార్గాల్లో ఈ ప్రత్యేక రైళ్లు నడుస్తాయని రైల్వే శాఖ తెలిపింది. ముంబై - నాగ్‌పూర్, పూణెళి - సంగానేర్ తదితర మార్గాల్లో అదనపు రైళ్లను నడుపుతోంది. ఢిల్లీ, హౌరా, లక్నో తదితర నగరాలను అనుసంధానించేలా ప్రత్యేక రైళ్లను నడపనుంది. అలాగే హైదరాబాద్, బెంగళూరు, మంగళూరు, ఇతర నగరాల మధ్య అదనపు రైళ్లు నడవనున్నాయి.తిరువనంతపురం, పూణెళి - సంగనేర్, నాగ్‌పూర్ తదితర మార్గాల మధ్య రైళ్లు నడుస్తాయి. తెలుగు రాష్ట్రాల్లో పదుల సంఖ్యలో ప్రత్యేక రైళ్లను నడుపుతున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే వీటిలో సీట్లు సైతం ఫుల్ అయిపోయాయి.

## జర్నలిస్టులు, ఉద్యోగులకు మెరుగైన వైద్యసేవలు

- వెల్‌నెస్ సెంటర్లలో వైద్య సేవల విస్తరణ
- నిమ్స్ పరిధిలోకి కూకట్‌పల్లి, ఖైరతాబాద్ సెంటర్లు
- మెడికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ నిర్వహణలోకి మరో 10 సెంటర్లు
- అందుబాటులోకి రానున్న స్పెషాలిటీ, సూపర్‌స్పెషాలిటీ డాక్టర్లు
- ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించిన మంత్రి దామోదర రాజనర్సింహ



హైదరాబాద్ (జనంసాక్షి) : ఉద్యోగులు, జర్నలిస్టులకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేలా ఈజేహెచ్ఎస్ (ఎంప్లాయిస్, జర్నలిస్ట్ హెల్త్ స్కీమ్) వెల్‌నెస్ సెంటర్లలో సేవలను విస్తరించాలని ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులను మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశించారు. వెల్‌నెస్ సెంటర్లలో కార్డియాలజీ, నెఫ్రాలజీ తదితర స్పెషాలిటీ, సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలను అందుబాటులోకి తీసుకొచ్చే అంశంపై మంత్రి శుక్రవారం అధికారులతో సమీక్ష చేశారు. హైదరాబాద్‌లోని ఆరోగ్యశ్రీ ట్రస్ట్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో హెల్త్ సెక్రటరీ క్రిస్టినా జడ్ చొంగ్తు, ఆరోగ్యశ్రీ సీఈవో ఉదయ్‌కుమార్, డీఎంఈ నరేంద్ర కుమార్, నిమ్స్ డైరెక్టర్ బీరప్ప, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈజేహెచ్ఎస్ పరిధిలోని జర్నలిస్టులు, ప్రభుత్వ ఉద్యోగులకు వైద్య సేవలు అందించేందుకు రాష్ట్రవ్యాప్తంగా ప్రస్తుతం 12 వెల్‌నెస్ సెంటర్లను ఆరోగ్యశ్రీ ట్రస్ట్ నిర్వహిస్తోంది. సేవల విస్తరణ ప్రణాళికలో భాగంగా.. ఖైరతాబాద్, కూకట్‌పల్లి వెల్‌నెస్ సెంటర్ల నిర్వహణ బాధ్యతలను నిమ్స్‌కు, మిగిలిన 10 వెల్‌నెస్ సెంటర్ల నిర్వహణ బాధ్యతలను మెడికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్‌కు అప్పగిస్తూ ప్రభుత్వం ఇటీవలే నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం మెడిసిన్, డెంటల్, ఫిజియోథెరపీ వంటి సేవలను వెల్‌నెస్ సెంటర్లు అందిస్తున్నాయి. కొన్నిచోట్ల గైనకాలజీ, జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్ సేవలు అందుతున్నాయి. ఇకపై జనరల్ సర్జరీ, కార్డియాలజీ, నెఫ్రాలజీ, పీడియాట్రిక్స్, న్యూరాలజీ, డెర్మటాలజీ వంటి స్పెషాలిటీ, సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలను కూడా వెల్‌నెస్ సెంటర్లలో దశలవారీగా అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఆయా స్పెషాలిటీలకు సంబంధించిన డాక్టర్లను, సిబ్బందిని వెల్‌నెస్ సెంటర్లలో నియమించడంతో పాటు, పేషెంట్లకు టెస్టులు చేసేందుకు అవసరమైన పరికరాలను కూడా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సెంటర్లలో పేషెంట్లకు అవసరమైన వెయిటింగ్ ఏరియా, ఇతర సౌకర్యాలను మెరుగుపర్చాలని సూచించారు. వెల్‌నెస్ సెంటర్లలో మెడిసిన్స్ అందుబాటులో లేవంటూ ఉద్యోగులు, జర్నలిస్టుల నుంచి ఫిర్యాదులు వచ్చే పరిస్థితి ఉండకూడదన్నారు. అవసరమైన అన్నిరకాల మెడిసిన్స్‌ను అన్ని వెల్‌నెస్ సెంటర్లలో సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. మెడిసిన్ ఇండెంట్ నుంచి కొనుగోలు వరకూ పూర్తి ప్రక్రియ డిజిటల్‌గానే జరగాలని మంత్రి ఆదేశించారు. కొనుగోలు, సప్లైలో జాప్యం ఉండకూడదన్నారు. ఆన్‌లైన్‌లో ఓపీ బుక్ చేసుకునేందుకు వీలుగా యాప్‌ను సిద్ధం చేయాలని అధికారులకు మంత్రి సూచించారు.

## కొత్త కొత్త ఎత్తులతో సైబర్ మోసాలు

- న్యూ ఇయర్ గిఫ్ట్, క్రిస్మస్ గిఫ్ట్ లింక్‌లను క్లిక్ చేయవద్దు
- అప్రమత్తంగా ఉండకుంటే అంతే సంగతులు
- హెచ్చరించిన సైబర్ పోలీసులు

హైదరాబాద్, డిసెంబర్19 (జనంసాక్షి) : క్రిస్మస్ గిఫ్ట్, న్యూఇయర్ గిఫ్ట్ అంటూ సైబర్ నేరగాళ్లు చేసే మోసాల బారిన పడవద్దని పోలీసులు హెచ్చరించారు. ఎప్పటికప్పుడు మారుతున్న సమాజంలోని పరిస్థితులకు అనుగుణంగా సైబర్ నేరగాళ్లు వారి నేర విధానాన్ని మార్చుకుంటూ ప్రజలను మోసం చేయడానికి కొత్త కొత్త మార్గాలను ఎంచుకుంటున్నారని ప్రజలను హెచ్చరించారు. పండుగ సీజన్ ప్రారంభమైన వెంటనే ఆన్‌లైన్ షాపింగ్ ప్లాట్ ఫారమ్‌లలో విపరీతమైన విక్రయాలు ప్రారంభమవుతాయని కొంత మందికి క్రిస్మస్ గిఫ్ట్ అంటూ, న్యూఇయర్ గిఫ్ట్ అంటూ వాట్సాప్ లేదా ఇమెయిల్‌లో సందేశాలతో లింక్ లు వస్తుంటాయని, ఆ లింక్ లను క్లిక్ చేసి మోసపోవద్దని, చిన్నగా 500 డాలర్ల గిఫ్ట్ కార్డ్‌ను గెలుచుకోండి అని మెసేజ్‌లు వస్తుంటాయని, ఆ లింక్ లపై క్లిక్ చేసిన తర్వాత దానితో ఓ లింక్ కూడా ఉంటుందని, దీనికి ఇచ్చే కాప్షన్ కూడా మిమ్ములను ఆ లింక్ క్లిక్ చేసే విధంగా పురిగొల్పుతుందన్నారు. కాబట్టి ఎలాంటి పరిస్థితిలలోను అపరిచితుల నుంచి వచ్చిన లింక్ లపై క్లిక్ చేయవద్దని, మీ వ్యక్తిగత సమాచారం పాన్‌కార్డు నంబర్, పాన్‌కార్డ్ ఫోటోలు అపరిచిత లింక్ లలో పంచుకోవద్దు అని సూచించారు. ఒకవేళ ఆ లింక్‌లో వివరాలు ఇస్తే మీ వ్యక్తిగత వివరాలు మీ ఫోన్ నంబర్ ఆధారంగా మీ బ్యాంక్ ఎకౌంట్ నుంచి డబ్బులు ఖాళీ అవుతాయని హెచ్చరించారు. ఆన్‌లైన్ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని, ఒకవేళ ఏదైనా సైబర్ నేరానికి గురైతే వెంటనే సంబంధిత మీ దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ కి వెళ్ళి ఫిర్యాదు చేయాలని, లేదా సైబర్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కు, మీ దగ్గర లోని పోలీసు స్టేషన్ నంబర్ కు గాని కాల్ చేయాలని, లేదా నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ లో ఫిర్యాదు చేయాలని తెలిపారు.

## రైతుకు మిల్లర్లు ఇచ్చింది నకిలీ నోట్లా?

నిజామాబాద్, డిసెంబర్19 (జనంసాక్షి) : నిజామాబాద్ జిల్లా వర్ని మండలంలో దొంగ నోట్ల కలకలం రేగడంతో పోలీసులు రంగంలోకి దిగారు. పంట అమ్మగా వచ్చిన నగదును రైతు తీసుకున్నాడని తెలుస్తోంది. అయితే ఈ డబ్బు మిల్లర్ల నుంచి రైతుకు అందిందని అంటున్నారు. స్థానిక కెనరా బ్యాంక్‌లో పంట రుణం చెల్లించేందుకు రైతు తీసుకువచ్చిన నగదును దొంగ నోట్లుగా అధికారులు గుర్తించారు. రైతు తీసుకు వెళ్లిన రూ. 2,08,500 నగదు మొత్తం బ్యాంక్ అధికారులు నకిలీవిగా తేల్చారు. మొత్తం రూ. 500 నోట్లుగా గుర్తించారు. జలాల్‌పూర్ గ్రామానికి చెందిన నరెడ్ల చిన్న సాయిలు గతంలో కెనరా బ్యాంకులో రుణం తీసుకున్నాడు. ఈ నగదు చెల్లించేందుకు గురువారం మధ్యాహ్నం కెనరా బ్యాంకులు వెళ్లాడు. కౌంటర్‌లో ఆ నగదును చెల్లించాడు. అనంతరం ఈ నగదును బ్యాంకు సిబ్బంది లెక్కిస్తుండగా.. అవి నకిలీ నోట్లుగా గుర్తించారు. ఈ విషయాన్ని బ్యాంక్ ఉన్నతాధికారులకు తెలియజేశారు. ఈ నగదు ఎక్కడి నుంచి తీసుకు వచ్చావంటూ రైతు నరెడ్ల చిన్న సాయిలును బ్యాంకు అధికారులు, సిబ్బంది నిలదీశారు. దాంతో రైతు అక్కడి నుంచి పరారయ్యాడు. దీనిపై పోలీసులకు బ్యాంకు సిబ్బంది ఫిర్యాదు చేశారు. రైతు కోసం పోలీసులు గాలిస్తున్నారు. అయితే ఇటీవల వర్ని మండలంలోఈ రైతు తన ధాన్యాన్ని మిల్లర్లకు బ్రోకర్ ద్వారా విక్రయించాడు. అతడికి వారు నగదు చెల్లించినట్లు సమాచారం అందుతుంది. చిన్న సాయిలు.. తన సోదరి ఇచ్చిన నగదు మొత్తం బ్యాంకులో జమ చేసేందుకు వెళ్లగా ఈ విషయం వెలుగులోకి వచ్చింది. ఈ నగదు ఒక్కడే ఇచ్చాడా? లేకుంటే వేర్వేరు ప్రాంతాల నుంచి తెచ్చాడా? అనేది తేలాల్సి ఉంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.


## నకిలీ కుల ధృవీకరణతో ఎన్నిక

**సర్పంచ్‌పై చర్యకు కలెక్టర్‌కు ఫిర్యాదు**

కామారెడ్డి, డిసెంబర్19 (జనంసాక్షి) : తెలంగాణలో గ్రామ పంచాయతీ ఎన్నికలు పూర్తయి.. ఆ వెంటనే ఫలితాలు సైతం వెలువడ్డాయి. ఈ ఎన్నికల్లో నకిలీ కుల ధృవీకరణ పత్రంతో సర్పంచ్ పదవికి ఎన్నికైనట్లు గ్రామస్తులు తాజాగా గుర్తించారు. దాంతో జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్దకు వారంతా చేరుకుని ఆందోళన బాట పట్టారు. అతడిని సర్పంచ్ పదవి నుంచి వెంటనే తొలగించి.. మళ్లీ గ్రామ పంచాయతీ ఎన్నిక నిర్వహించాలంటూ కలెక్టరేట్ ఎదుట గ్రామస్తులు ఆందోళన చేపట్టారు. ఈ ఘటన కామారెడ్డి జిల్లాలో చోటు చేసుకుంది. జిల్లాలోని రాజంపేట మండలం అన్నారం గ్రామం ఎస్టీ రిజర్వుడ్‌గా నిర్ణయించారు. ఈ గ్రామం నుంచి సర్పంచ్ అభ్యర్థిగా రవీందర్ బరిలో నిలిచారు. ఈ ఎన్నికల్లో అతడు సర్పంచ్‌గా విజయం సాధించాడు. అయితే అతడు ఎస్టీ కాదని.. నకిలీ కుల ధృవీకరణ పత్రం ద్వారా ఈ ఎన్నికల బరిలో నిలిచినట్లు ఆ తర్వాత గ్రామస్తులు గుర్తించారు. దాంతో శుక్రవారం ఉదయం కామారెడ్డి జిల్లా కలెకర్ట్ కార్యాలయానికి గ్రామస్తులంతా చేరుకుని.. ఆందోళన చేపట్టారు. తప్పుడు కుల ధృవీకరణ పత్రం ద్వారా రవీందర్ ఈ ఎన్నికల బరిలో నిలిచి గెలిచారంటూ విమర్శించారు. అతడిని సర్పంచ్ పదవి నుంచి డిస్మిస్ చేసి.. గ్రామ పంచాయతీకి మళ్లీ ఎన్నిక నిర్వహించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ అందుబాటులో లేకపోవడంతో కార్యాలయంలోని ఏవోకు అన్నారం గ్రామస్తులు వినతి పత్రం సమర్పించారు.

# అన్నవరం 'అట్లనే' రాస్తారు

"Writing poetry in your own tongue is like letting the land itself speak through you — every word carries the rhythm of your peoples heart and the scent of their soil."ఈ స్ఫూర్తివంతమైన మాటలు "అట్లనే" అక్షర వెన్నెల తలపుల జీవాన్ని స్పృశించాయి. తెలంగాణ ప్రజల బతుకు భాష ను ప్రపంచ భాషలతో కలిసి ప్రవహించేలా చేశాయి. ప్రముఖ కవి, రచయిత అన్నవరం దేవేందర్ 13 వ కవితా పుస్తకం "అట్లనే" అంటూ సామాజిక సమస్యలపై యుద్ధం ప్రకటించేసింది. తెలంగాణ(న)మై గట్టిగానే వినిపించింది. అందుకే ప్రసేన్ బ్లర్బ్ లో ఇలా రాశారు.




"ఔను ఒక్క దేవేందరే.. వెయ్యిన్నొక్క దేవేంద్రులై
గొంతు చించుకున్న కవి సమ్మేళనం ఇది.
క్రోనీ కవుల జాతరలో జ్ఞానీకవి ప్రత్యేక స్వరం ఇది.
దేవేందర్ అట్లనే అంటే ధిక్కారమనీ అట్లనే అంటే సవాల్ అనీ తెలుసొచ్చింది...!"

నిరంతరం సామాజిక అధ్యయనం చేస్తేనే మనసులోని భావాలు కవిత్వ వర్షాన్ని కురిపిస్తాయని...నలుగురితో కలిసి లోకానికి గొంతు నివ్వడమే కవిత్వ పరమార్థమని చైతన్య దీపాల పువ్వుల్ని పూయించారు. కవితో వేకువ నడక కావ్య రహస్యాలు వింటూ మైదానంలో విహరించినట్లు ఉంటుందనీ...సూర్యోదయ సమయాలన్నీ సాహిత్య స్నాతకోత్తర పాఠాలంటూ.. వర్డ్స్ వర్త్,వేల్స్, జాషువా, షేక్స్పియర్, సినారె, శ్రీ శ్రీ, కృష్ణశాస్త్రి తదితర మహానుభావులను గుర్తుకు చేస్తూ...కవిత్వం కల్పించిన సోపతికి గురు ప్రణామములు చెప్పారు.

ఈ మధ్యన నేనూ కడుతున్న.. బడికి పోయే మా ఆవిడకు సద్ది గిన్నె.. నెయ్యీ పెరుగూ ప్రేమా పోసి పంపిస్తున్న అంటూ ఒకానొక పచ్చని పాత జ్ఞాపక దృశ్యాన్ని తెల్లటి కాగితంపై ఆవిష్కరించారు. బువ్వ గురించి అద్భుతంగా చిత్రీకరించారు. అన్నలకు సద్ది కట్టడం ఎంత సాహసమో తుపాకీ నీడన అన్నం తినే వెన్నెల రాత్రులు ఎలా ఉంటాయో... బతుకు భారచిత్రాన్ని అందంగా మనసు లోతుల్లో ముద్రించేలా కడుపు నింపే సౌందర్యంలా మలిచారు. భారతీయ ఆత్మగౌరవ గీతానికి జ్ఞాన పావురమై కదిలారు. రాజ్యాంగాన్ని మానవ సమానత్వ కొలమానికగా తీర్చిదిద్దారు. రాజ్యాంగం అంటే ప్రజల కొరకు ప్రజలే రాసుకున్న గ్రంథం అంటూ.. సామాన్యుడికి అర్థమయ్యే సహజ భాషలో వివరించారు. బహు సంస్కృతుల దక్కన్ పీఠభూమిని దక్కన్ పతాకంగా కవిత్వీకరించారు. భాషలు వేరైనా భావాల సమైక్యత ఒక్కటే అంటూ సంస్కృతులు వేరైనా జన జీవితం ఒక్కటని నినదించారు.

కాళోజీతో కలిసి నడిచిన అడుగులు
జయశంకర్‌తో జై కొట్టిన నినాదాలు
సావిత్రిబాయి మెడలో పూలదండలై
రుద్రమ్మ ఊపిరి సమ్మక్క సారక్కల శౌర్యం
సాహిత్య ఆకాశంలో నక్షత్రాలైన జ్ఞాపకాలు...వంటి మెమోరీస్ ను స్ఫూర్తివంతమైన కవితగా రాస్తూ, ఆమె చేతిలో కలం చరచరా ఉద్యమాల సిరా కదలిక అంటూ.. కాకతీయ ద్వారమంతా రజిత కాంతిమయం. ఓరుగల్లు బిడ్డా ! నిన్ను మరువది ఈ గడ్డ అనీ.. రచయిత తనలోని బలమైన భావోద్వేగ విన్యాసాలను అక్షరీకరించారు.

మానవ జీవితాలను మలుపు తిప్పే బడి గురించి అద్భుతంగా రాశారు. బడి జ్ఞాపకాల సింగిడి అనే శీర్షికలో అనంతానంతర అక్షర నేత్రం విద్యాబుద్ధులు
నేర్పిన విశ్వజీవన సారం
మట్టి నుంచి ఆకాశం దాకా అధ్యయనం
నన్ను పొదన చేసిన తరగతి గదీ నీకు వందనం అంటూ చిరునవ్వుతో గాంధీ తాత ఎదురుచూపులు, పై అంటే ఇరవై రెండు భిన్నం ఏడు ఎట్లా వచ్చిందో పూస గుచ్చినట్టు నేర్పిన నరసయ్య సారు బోధనలను, హుస్నాబాద్ అంటే ఎల్లమ్మ తీర్థం హుస్నాబాద్ అంటే సర్వాయి పాపన్న కొండ అని చెబుతూ పాఠకులకు తన బాల్యాన్ని పరిచయం చేశారు రచయిత.

**పహెల్గాం పూలవనంలో అమానుష కాల్పులు**
**క్రూరమైన దౌర్భాల్యానికి విశ్వమంతా దుఃఖం**

సింధూ నదిలో నెత్తురు గడ్డ కట్టి నిలిచిందంటూ రచయిత తన గుండెలోని దేశభక్తిని అక్షరాలుగా ప్రదర్శిస్తూ నెత్తురోడిన తులిప్ పూలవనంలో... సౌందర్య కాశ్మీర లోయల్లో శాంతి కావాలి బ్యారెల్ మీద శాంతి పావురాలు ఆడుకోవాలంటూ గాఢమైన పదాలతో తన ఆకాంక్షను వెలిబుచ్చారు. ఊరు జాతీయ రహదారిగా మారిందంటూ ప్రకృతి ఒకానొక వికృత ఆకృతంటూ ప్రమాదాల్లో ఎంత నెత్తురు పారనుందోనని..తన ఆవేదనను పల్లె బాధ తాలూకు తత్వగీతమై వినిపించారు. పిల్లలు ఊరెళ్ళితే చెట్ల మీంచి చిలకలన్నీ ఎగిరిపోయినట్లు మనసంతా ఆకురాలిన శిశిరమంటూ అద్భుతమైన సాహిత్యాన్ని పండించారు ఈ పుస్తకం నిండా..! తెలంగాణ పదమే నాదస్వర శబ్దం.. తెలంగాణ వాక్యమొక సంగీత వాద్యం... తెలంగాణమంటే అగ్గిమీద గుగ్గిలమన్నారు. మంగలితనం అంటే మాంగల్య దీపం.. అదొక సేవా జీవన కళాత్మక వృత్తి ధర్మం అంటూ కీర్తించారు. సూర్యోదయం అలుముకున్న కాంతి వలయంలో జీవన గుడిస ను నిర్మించారు. చూసి చూడనట్టు మౌనంగా ఉండటం నేరమంటూ.. నిశ్శబ్దాన్ని చేదించేట్టు శబ్దం చేయడమే మన కర్తవ్యం కావాలనీ.. శాంతి కోసం 'కోపం రాగాలు' సృష్టించారు. ఇలా పుస్తకం నిండా కొత్త కొత్త భావాలతో, శిల్పాలతో ఊహించని వస్తు దృక్పథాలను ఆధునిక రీతిలో తెలంగాణ యాసతో కవిత్వీకరించారు రచయిత. ఇంకిపోయిన కాలం, జీవగడియారం, జిందగీ, మోదుగుపోలు, వాకింగ్ గ్రౌండ్, కొంటపోక, నిమ్మలం, సమరం, జయహో, వైవిధ్యం, కన్నీళ్ల బాష్పోత్సేకం వంటి శీర్షికలతో.. తన అనుభవ సాహితీ విజ్ఞానంతో మంచి మంచి కవితలకు ప్రాణం పోశారు. భవిష్యత్ తరాలకు తనదైన వారసత్వపు ప్రభావవంతమైన రచనను అందించారు. "నన్ను మరిచిన ఆమె, నేను తీర్చిదిద్దిన తను కథా కవిత్వ సౌందర్యంగా సాగుతున్న సంసారం"ఇలాంటి తీవ్ర భావుకత ఉన్న వాక్యాలు మనల్ని మరో కవితా ప్రపంచంలోకి తీసుకెళ్తాయి. అన్నవరం దేవేందర్ అక్షర విశ్వంలో ఇంకా ఎన్నో "అట్లనే" వంటి గెలాక్సీలు ఇట్లనే పుట్టుకు రావాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను.



**ఫిజిక్స్ అరుణ్ కుమార్**
**9394749536**

# సామాజిక సమానత్వం - ఆర్థిక బలోపేతం విజన్ 2047

**విజన్ 2047ను మార్గదర్శకంగా తీసుకుని తెలంగాణ రాష్ట్రం ఒక కొత్త అభివృద్ధి దశలోకి అడుగుపెడుతోంది. తాత్కాలిక రాజకీయ లాభాలకే పరిమితమయ్యే పాలనకు భిన్నంగా దీర్ఘకాల భవిష్యత్ నిర్మాణాన్ని లక్ష్యంగా పెట్టుకుని రూపొందించిన ఈ దిశానిర్దేశం రాష్ట్ర పాలనకు స్పష్టమైన ఆత్మవిశ్వాసాన్ని అందిస్తోంది. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా వ్యవసాయం నుంచి పరిశ్రమల వరకు సమగ్ర మార్పులకు శ్రీకారం చుట్టబడుతోంది. ఆర్థిక క్రమశిక్షణ, సామాజిక సమానత్వం, మానవ వనరుల అభివృద్ధి అనే మూలసూత్రాలపై తెలంగాణ ప్రగతి పునాదులు వేయబడుతున్నాయి. విజన్ 2047 లక్ష్యంగా సాగుతున్న ఈ ప్రయాణం తెలంగాణను రేపటి భారత అభివృద్ధికి దిశానిర్దేశం చేసే రాష్ట్రంగా నిలబెట్టే ప్రయత్నంగా కనిపిస్తోంది.**



విజన్ 2047ను దిశాసూచిగా తీసుకుని సర్వతోముఖాభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్న రాష్ట్ర రాజకీయ ప్రయాణంలో రేవంత్ రెడ్డి పరిపాలన ఒక కీలక మలుపుగా నిలుస్తోంది. తక్షణ అవసరాలకే పరిమితమయ్యే రాజకీయ నిర్ణయాలకు భిన్నంగా దీర్ఘకాల దృష్టితో రూపొందించిన విజన్ 2047 డాక్యుమెంట్ పాలనకు స్పష్టమైన రోడ్‌మ్యాప్‌ను అందిస్తోంది. ఆర్థిక బలపాటు, సామాజిక సమానత్వం, మానవ వనరుల అభివృద్ధి, స్థిరమైన పర్యావరణ విధానాలు అనే నాలుగు ప్రధాన ఆధారస్తంభాలపై తెలంగాణను 2047 నాటికి దేశానికి ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ఈ దిశలో తీసుకుంటున్న నిర్ణయాలు ప్రకటనలకే పరిమితం కాకుండా అమలులోకి వస్తుండటం ఈ పాలన ప్రత్యేకతగా భావించవచ్చు.

2024 డిసెంబర్ 7వ తేదీన అధికార బాధ్యతలు చేపట్టిన తరువాత గడిచిన కాలంలో ప్రభుత్వం ఒక స్పష్టమైన ప్రణాళికబద్ధమైన దిశతో ముందుకు సాగుతూ పాలనకు కొత్త అర్థాన్ని ఇచ్చింది. గత దశాబ్దంలో పేరుకుపోయిన ఆర్థిక అసమతుల్యతలు, పరిపాలనా స్తబ్ధత, పెరుగుతున్న అప్పుల భారంతో కుంగిపోయిన వ్యవస్థను తిరిగి పునాదుల మీద నిలబెట్టే ప్రయత్నం ఈ కాలంలో స్పష్టంగా కనిపిస్తోంది. విజన్ 2047లో ప్రస్తావించిన ఆర్థిక క్రమశిక్షణ, ఉత్పాదక పెట్టుబడులు, ప్రజల భాగస్వామ్యం అనే సూత్రాల ఆధారంగా తీసుకున్న నిర్ణయాలు ప్రజలలో కొత్త నమ్మకాన్ని కలిగించాయి. ఆ నమ్మకం గణాంకాలలో, శాతాలలో స్పష్టంగా ప్రతిఫలించటం గమనార్హం.

వ్యవసాయ రంగాన్ని పరిశీలిస్తే 2023తో పోలిస్తే 2025 నాటికి సాగునీటి కవరేజ్ 68% నుంచి 75%కు చేరినట్టు ప్రభుత్వ గణాంకాలు సూచిస్తున్నాయి. వరి దిగుబడి హెక్టారుకు 3.1 టన్నుల నుంచి 3.6 టన్నులకు పెరగటం ఉత్పాదకతలో వచ్చిన మార్పుకు సూచిక. రైతు ఆదాయం సగటుగా 2022లో ఉన్న వార్షిక 1.35 లక్షల రూపాయల స్థాయి నుంచి 2025 నాటికి 1.85 లక్షల రూపాయలకు చేరింది. వ్యవసాయాన్ని కేవలం జీవనాధార రంగంగా కాకుండా ఆర్థిక వృద్ధికి మూలస్తంభంగా మార్చాలనే విజన్ 2047 ఆలోచనకు అనుగుణంగా ఈ పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. రుణభారం తగ్గింపు చర్యల ఫలితంగా వ్యవసాయ రుణాల ఎన్‌పీఏ శాతం 12% నుంచి 7.8%కు తగ్గటం రైతులకు ఊరటనిచ్చే పరిణామం.

పారిశ్రామిక రంగంలో గత పాలకుల కాలంలో పెట్టుబడుల వృద్ధిరేటు సగటుగా 5% వద్దనే పరిమితమైతే 2024%-%2026 కాలంలో అది 9.5%కు చేరింది. 2024లో రాష్ట్రానికి వచ్చిన ప్రత్యక్ష విదేశీ పెట్టుబడులు 2.8 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. ఇది 2022లోని 1.9 బిలియన్ డాలర్లతో పోలిస్తే దాదాపు 47% పెరుగుదల. ఉపాధి ఆధారిత వృద్ధి లక్ష్యాన్ని ముందుంచుకుని పారిశ్రామిక కారిడార్ల అభివృద్ధి, ఎంఎస్ఎంఈలకు ఇచ్చిన ప్రోత్సాహక ప్యాకేజీలు అమలులోకి వచ్చాయి. ఫలితంగా 2025 చివరికి ప్రత్యక్షంగా సృష్టించిన ఉద్యోగాలు 3.2 లక్షలు కాగా పరోక్ష ఉపాధి అవకాశాలు 5 లక్షల వరకు చేరాయి.

విద్యారంగంలో మానవ వనరుల అభివృద్ధికి ఇచ్చిన ప్రాధాన్యం స్పష్టమైన ఫలితాలను ఇస్తోంది. 2023లో 62%గా ఉన్న ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల హాజరు శాతం 2025 నాటికి 71%కు పెరిగింది. పదో తరగతి ఉత్తీర్ణత శాతం 2022లో ఉన్న 66% నుంచి 2025లో 78%కు చేరింది. ఉన్నత విద్యలో గ్రాస్ ఎన్‌రోల్మెంట్ రేషియో 34% నుంచి 38%కు పెరగటం నైపుణ్య ఆధారిత సమాజ నిర్మాణానికి సంకేతంగా నిలుస్తోంది. స్కాలర్‌షిప్ చెల్లింపుల ఆలస్యం 9 నెలల నుంచి 3 నెలలకు తగ్గటం విద్యార్థులలో విశ్వాసాన్ని మరింత బలపరిచింది.

వైద్యరంగంలో ప్రజారోగ్యంపై పెట్టిన దృష్టి ఆరోగ్య తెలంగాణ లక్ష్యాన్ని ప్రతిబింబిస్తోంది. 2022లో 1:1700గా ఉన్న డాక్టర్%-%రోగి నిష్పత్తి 2025 నాటికి 1:1350కు మెరుగుపడింది. ప్రభుత్వ ఆసుపత్రులలో పడకల సంఖ్య 10000కు పైగా పెరిగింది. మాతృ మరణాల రేటు ప్రతి 1 లక్ష ప్రసవాలకు 43 నుంచి 32కు తగ్గింది. శిశు మరణాల రేటు 1000 జననాలకు 21 నుంచి 16కు పడిపోయింది. ఈ గణాంకాలు ప్రాథమిక వైద్య సదుపాయాల విస్తరణకు స్పష్టమైన సూచికలుగా నిలుస్తున్నాయి.

రాజకీయంగా ఈ పాలనకు ప్రజల మన్నన ఎన్నికల ఫలితాలలోనూ ప్రతిఫలించింది. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో సాధించిన విజయం మానసిక ఆధిక్యతను ఇచ్చింది. అదే ఊపుతో 2024 డిసెంబర్ 11, 14, 17 తేదీలలో నిర్వహించిన గ్రామపంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ సాధించిన విజయం చరిత్రలో నిలిచిపోయే స్థాయిలో ఉంది. మొత్తం గ్రామపంచాయతీలలో సుమారు 64% స్థానాలలో గెలుపు నమోదు కావటం గ్రామీణ స్థాయిలో ప్రభుత్వానికి ఉన్న ఆదరణను స్పష్టంగా చూపిస్తుంది. ఇది 2019లో నమోదైన 28% విజయాలతో పోలిస్తే వచ్చిన గణనీయమైన మార్పు.

2014 నుంచి 2023 వరకూ పరిపాలించిన గత ప్రభుత్వాల కాలంలో రాష్ట్ర అప్పులు 3.2 లక్షల కోట్ల నుంచి 6.9 లక్షల కోట్ల రూపాయలకు పెరిగాయి. అప్పుల వృద్ధిరేటు సగటుగా 14%గా నమోదైంది. అదే సమయంలో మూలధన వ్యయం శాతం 18% నుంచి 11%కు పడిపోవటం అభివృద్ధిపై ఉన్న నిర్లక్ష్యాన్ని వెల్లడిస్తుంది. కుటుంబ వ్యవస్థ ఆధారిత పాలన వల్ల దీర్ఘకాల దృష్టి లేని నిర్ణయాలు రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిన నేపథ్యం స్పష్టంగా కనిపిస్తుంది. ఈ పరిస్థితుల్లో 2024 తరువాత వచ్చిన పాలన మార్పు ఒక నిర్మాణాత్మక మలుపుగా భావించవచ్చు. ఆర్థిక క్రమశిక్షణకు తీసుకున్న చర్యల ఫలితంగా రెవెన్యూ లోటు శాతం 4.5% నుంచి 3.1%కు తగ్గింది. మూలధన వ్యయం మళ్లీ 17% స్థాయికి చేరటం భవిష్యత్ అభివృద్ధికి బాటలు వేస్తోంది.

మొత్తంగా పరిశీలిస్తే గత రెండు సంవత్సరాలలో వ్యవసాయం, పరిశ్రమలు, విద్య, వైద్యం, రాజకీయ స్థిరత్వం అనే ఐదు కీలక రంగాలలో కనిపించిన మార్పులు యాదృచ్ఛికం కావు. ఇవన్నీ విజన్ 2047లో నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా రూపొందించిన సమగ్ర వ్యూహానికి ఫలితాలు. సంఖ్యలు, శాతాలు, ఎన్నికల తీర్పులు కలిపి చెప్పే సారాంశం ఒక్కటే. తెలంగాణ రాష్ట్రం ఒక కొత్త రాజకీయ%-%ఆర్థిక దిశలో ముందుకు సాగుతోంది. ఈ ప్రయాణం ఇలానే కొనసాగితే రాబోయే సంవత్సరాలలో తెలంగాణ జాతీయ స్థాయిలో మోడల్ పాలనగా నిలిచే అవకాశాలు బలంగా కనిపిస్తున్నాయి. విజన్ 2047ను దిశానిర్దేశంగా తీసుకుని సాగుతున్న ఈ పాలన కాలం తెలంగాణ భవిష్యత్ రూపకల్పనలో ఒక నిర్ణాయక అధ్యాయంగా చరిత్రలో నిలిచే సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.



**డాక్టర్. రక్కిరెడ్డి ఆదిరెడ్డి**
**కాకతీయ విశ్వవిద్యాలయం**

## ఊర్లను ముంచే పాలనొల్లమని..!!

గ్రామ స్వరాజ్యం
గంప గుత్తగా
గంగల గలుపెడి
సర్కార్ వొద్దని

బతుకులు చెడిన
బడుగు జీవులు
బేజారయ్యి..
బజారు కెక్కిరి..

ఓట్ల పండుగల
సంబరాల్జేస్తనే
ప్రజాస్వామ్యం
బతుకుతదంటు

ఒకటే గొంతై
పార్టీలు అన్నీ
ఓటెయ్యంటూ
పడగల్ లేపిరి

వీధులు అన్నీ
కలదిరుక్కుంట
గడప గడపకూ
దండాలు బెట్టినా

ఊర్లను ముంచే
పాలనొల్లమనిజ
జల దోపిడిల
నకరాల్ వొద్దని

ఎత్తిన పిడికిలి
దించం అంటూ
గుప్పున ఎగిసెను
జన పోరిక్కడ...

అధికారం రాజ్యం
కాంట్రాక్టర్లొక్కటయ్యి
ఊర్లెల్లా వొల్లకాడ్జేసి
ముల్లెల్గట్ట మర్గిరనీ

ఇది కాదని పాలన
బంధిపోట్ల దోపిడనీ
పానాలకు పర్వలేక
పోరాటం గట్టినారు

ఎర్రవల్లి బీదా బిక్కి
తండా తల్లులేకమైరి
సావుకైనా సయ్యనిరి
లడాయిదే గెలుపనిరి

**డా. ఇక్బాల్ పాషా**
**9440775732**

## మోదీ దశాబ్దకాల పాలనలో మహిళల స్థితిగతులు

# సమస్యలు, సవాళ్ళు, భవిష్యత్తు

మహిళల హక్కుల పోరాట చరిత్ర అనేది శతాబ్దాల సామాజిక, రాజకీయ, ఆర్థిక మార్పుల సంక్లిష్ట చిత్రం. తొలితరం స్త్రీవాదులు లైంగిక సమానత్వం, ఓటు హక్కు, విద్యా ప్రవేశం వంటి ప్రాథమిక హక్కుల కోసం పోరాడారు. భారతదేశంలో, స్వాతంత్ర్యానికి ముందు మరియు తరువాత, మహిళా ఉద్యమం మూలభూతంగా సంక్లిష్టమైనది, ఇది కులం, మతం, వర్గం ఛాయలతో కూడుకున్నది. ఈ ఉద్యమం ద్వారా, బాల్య వివాహాల నిషేధం, విడాకుల హక్కులు, ఆస్తిలో భాగస్వామ్యం, పనిచేసే స్త్రీల రక్షణ, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు వంటి ప్రధానమైన చట్టబద్ధమైన రాజకీయ విజయాలు సాధించబడ్డాయి. ఈ చట్టాలు భారతీయ మహిళల జీవితాలను రూపాంతరం చేయడానికి చట్టాలు చేశారు, వారికి చట్టపరమైన చేతులు రాజకీయ గొంతుకలను ఇచ్చాయి.

అయితే, చట్టబద్ధమైన పురోగతికి మధ్య, ఆచరణలో వాస్తవాల అమలు సామాజిక అంగీకారాల మధ్య విస్తారమైన అంతరం కనిపిస్తోంది. మహిళలు పాల్గొనటానికి సంబంధించిన గణాంకాలు విషాదకరమైన వివరణను అందిస్తున్నాయి. కార్మిక శక్తిలో మహిళల భాగస్వామ్యం తీవ్రంగా క్షీణించింది. 2022లో 24 శాతానికి కి పడిపోయింది. ఇది ప్రపంచంలో అత్యల్ప రేట్లలో ఒకటి. అసంఘటిత రంగంలో పనిచేసే 90 శాతం మంది మహిళలు కనీస వేతనం, సామాజిక రక్షణ, ఉద్యోగ భద్రత లేకుండా బ్రతుకుతున్నారు. పారదర్శకత అంతర్జాతీయ మహిళా, సమానత్వం, అధికారిక 2023 నివేదిక భారతదేశాన్ని 180 దేశాలలో 127వ స్థానంలో ఉంచింది. దీనిలో ఆర్థిక భాగస్వామ్యం,అవకాశాలలో కీలకమైన ఆందోళనలుగా ఉన్నాయి.

గృహహింస అనేది ఇంకా విస్తృత సమస్య. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో డేటా ప్రకారం. భారతదేశంలో ప్రతి నాలుగు నిమిషాలకు ఒక మహిళపై క్రూరత్వం కేసు నమోదవుతుంది. అయితే ఈ సంఖ్యలు గణనీయంగా తక్కువగా నివేదించబడతాయి. ఎకనామిక్ సర్వేలో పాల్గొన్న అభ్యర్థనలు స్త్రీ-పురుషుల మధ్య అసమాన వేతనాలు గురించి మాట్లాడుతున్నాయి, స్త్రీలు సరాసరి పురుషుల కంటే 20-30 శాతం తక్కువ సంపాదిస్తున్నారు.

విద్యలో, ఎన్రోల్మెంట్ రేషియో మెరుగుపడినప్పటికీ, హయ్యర్ సెకండరీ స్థాయిలో బాలికలు విద్యను మధ్యలోనే వదిలివేయడం (డ్రాపౌట్) ఇంకా అధికంగా ఉంది. ఇది తరచుగా ప్రారంభ వివాహాలు, గృహ పనుల బాధ్యతలు లేదా భద్రతా ఆందోళనలకు కారణమవుతుంది. ఇంకా, శాస్త్రీయ, సాంకేతిక, ఇంజనీరింగ్ అలాగే గణిత శాస్త్రాల్లో మహిళల ప్రాతినిధ్యం మరింత తక్కువగా ఉంది. ఇది వారి ఉద్యోగ అవకాశాలను పరిమితం చేస్తుంది.

ఆర్థిక విధానాలు స్పష్టంగా లింగ-ఆధారంగా ఉన్నాయి. దీని వల్ల మహిళలపై తీవ్ర ప్రభావం ఉంటుంది. వ్యవసాయ రంగంలో ఇప్పటికీ దేశంలో మహిళలు అతిపెద్ద శ్రమజీవుల గుంపులోకి వస్తారు. అయినప్పటికీ, వారికి భూమిపై యాజమాన్య హక్కులు, రుణం, ఆధునిక సాంకేతికత, విస్తరణ సేవలకు పరిమితమైన లభ్యతా సమస్యలను ఎదుర్కొంటున్నారు.

**ఆర్థిక, సామాజిక, రాజకీయాలను మహిళల దృక్పథంతో పునరాలోచన చేయడం అలాగే లింగ సమానత్వం మన సమాజ అంతర్గత నైతిక ఫైబర్ అని నిర్ధారించడం. ఈ లక్ష్యం సాధించడానికి మహిళలందరి, వారితో కలిసి పనిచేసే పురుషుల, కలిసి పనిచేసే అనిర్వచనీయమైన ఐక్యత, నిబద్ధత, చర్య అవసరం. ఇవి మాటలను ఆచరణగా మార్చినప్పుడు మాత్రమే, భవిష్యత్తు తన హక్కులను వినియోగించుకునే మహిళలు తమ సంపూర్ణ సామర్థ్యాన్ని చేరుకోవడానికి అనుమతిస్తుంది, దీని వల్ల సమాజం మొత్తానికి మేలు జరుగుతుంది.**



కోవిడ్-19 మహమ్మారి ఈ పరిస్థితిని మరింత దారుణంగా దిగజార్చింది. అనేక మంది మహిళలు తమ ఉద్యోగాలను కోల్పోయారు లేదా వారి చేయి పని భారాన్ని పెంచుకున్నారు. ఇది ఆర్థికంగా ఎదిగే స్వాతంత్ర్యానికి అంతరాయం కలిగించింది. ఖర్చు-తగ్గింపు చర్యలు తరచుగా మహిళల ఆరోగ్యం, పోషణపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతాయి, ఇది ఆహార భద్రత, శిశు ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది.

రాజకీయ ప్రాతినిధ్యం ఒక ఇతర ముఖ్యమైన సమస్య. మహిళల రిజర్వేషన్ బిల్లు చట్టం అయినప్పటికీ, దాని అమలు అనేది జనాభా లెక్కలు మరియు నియోజకవర్గాల పునర్-విభజనపై ఆధారపడి ఉంటుంది. ఇది గణనీయమైన జాప్యానికి దారితీస్తుంది. రాష్ట్ర శాసనసభల్లో, పార్లమెంటులో మహిళల ప్రాతినిధ్యం ఇప్పటికీ 15 శాతానికి కంటే తక్కువగా ఉంది. ఇది విధానల రూపకల్పన చేయడంలో వారి అవసరాలు అలాగే వారి దృక్పథాలను పరిగణనలోకి తీసుకోకుండా వదిలివేస్తుంది.

తాజా సంవత్సరాల్లో, దేశవ్యాప్తంగా మతపరమైన ధ్రువీకరణ పెరుగుదల మైనారిటీ మహిళల స్థితిని ఇంకా సంక్లిష్టంగా మార్చివేసింది. మణిపూర్ వంటి సంఘర్షణలు మహిళలు, ముఖ్యంగా వెనుకబడిన సమూహాలకు చెందిన ఆదివాసీ మహిళలు హింస ద్వంద్వ బాధ్యతను ఎలా భరిస్తారో వివరిస్తాయి. వారిని లక్ష్యంగా మారవచ్చు. వారి స్వంత సమాజం లోపల నుండి వివక్షతను ఎదుర్కోవచ్చు.

భవిష్యత్ మార్గం: కేవలం చట్టపరమైన సంస్కరణల కు అతీతంగా మించిపోయి, సామాజిక మార్పును లక్ష్యంగా చేసుకోవాలి. అవసరమైన ప్రాథమిక అంశాలు:

1. ఆర్థిక స్వాతంత్ర్యాన్ని బలోపేతం చేయడం: మహిళల యాజమాన్యం, స్వీయ-సహాయక సమూహాలకు రుణాల ప్రాప్యతను నిర్ధారించడం, అసంఘటిత రంగపు కార్మికుల కోసం సామాజిక రక్షణను బలోపేతం చేయడం,ప్రతి రంగంలో సమాన పనికి సమాన వేతనం చట్టాలను సక్రమంగా అమలు చేయడం.
2. విద్య,ఆరోగ్య రంగాల్లో పెట్టుబడి పెట్టడం: బాలికల విద్యను కొనసాగించడానికి ప్రోత్సాహించడం, ఉన్నత విద్య, వృత్తిపరమైన శిక్షణకు ప్రాప్యతను పెంచడం అలాగే జనాభా కు సరిపోయే మాతృ, శిశు ఆరోగ్య సేవలను నిర్ధారించడం.
3. హింసకు వ్యతిరేకంగా మౌలిక చట్టాలు: న్యాయ వ్యవస్థలో మరింత వేగవంతమైన మరియు సున్నితమైన ప్రక్రియలు, నేరస్తుల శిక్షలను నిర్ధారించడం, మరియు మానసిక ఆరోగ్య మద్దతు వ్యవస్థలను సులభతరం చేయడం అవసరం.
4. రాజకీయ శక్తీకరణ: మహిళలకు రిజర్వేషన్ చట్టం వెంటనే అమలు చేయడం అత్యంత వేగంగా తీసుకోవాల్సిన చర్య. రాజకీయ పార్టీల్లో అంతర్గత మహిళా కోటాలను బలోపేతం చేయడం అలాగే స్థానిక సంస్థలలో ఇప్పటికే ఉన్న రిజర్వేషన్ల ప్రభావాన్ని పెంచడం.
5. సామాజిక మార్పు: ఎంచుకున్న వివాహాలు, ఆస్తి హక్కులు మరియు స్త్రీ విద్యకు సంబంధించి సంప్రదాయ వైఖరులను సవాలు చేయడానికి ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియా విద్యా విధానాలు మరియు సామాజిక ప్రచారాలు వ్యవస్థాపితంగా పనిచేయాలి.

చివరిగా... మహిళల హక్కుల పోరాటం ప్రత్యేకించి మహిళలపై దృష్టి సారించిన చట్టాలు లేదా విధానాలు సృష్టించే మార్పుకు మాత్రమే సంబంధించినది కాదు. ఇది అన్ని విధానాలను, ఆర్థిక, సామాజిక, రాజకీయాలను మహిళల దృక్పథంతో పునరాలోచన చేయడం అలాగే లింగ సమానత్వం మన సమాజ యొక్క అంతర్గత నైతిక ఫైబర్ అని నిర్ధారించడం. ఈ లక్ష్యం సాధించడానికి మహిళలందరి, వారితో కలిసి పనిచేసే పురుషుల, కలిసి పనిచేసే అనిర్వచనీయమైన ఐక్యత, నిబద్ధత మరియు చర్య అవసరం. ఇవి మాటలను ఆచరణ గా మార్చినప్పుడు మాత్రమే, భవిష్యత్తు తన హక్కులను వినియోగించుకునే మహిళలు తమ సంపూర్ణ సామర్థ్యాన్ని చేరుకోవడానికి అనుమతిస్తుంది, దీని వల్ల సమాజం మొత్తానికి మేలు జరుగుతుంది.



**డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్**
**9849328496**

## అసమానతల అంతానికి ఆయుధం మానవ సంఘీభావమే..




ప్రపంచ మానవాళి పలు సమస్యల సంక్షోభాల్లో కూరుకు పోతున్నది. పేదరికం కోరలు చాస్తున్నది. అసమానతలు రాజ్యమేలుతున్నాయి. వివక్షలు ఒళ్లు విరుస్తున్నాయి. అనారోగ్యాలు ఆగం చేస్తున్నాయి. ఆకలి కేకలు ప్రాణాలు తీస్తున్నాయి. యుద్ధాలు మారణహోమాలా సృష్టిస్తున్నాయి. కన్నీటి వరదలు పారుతున్నాయి. అంతర్గత సంక్షోభాలు అంతుచూస్తున్నాయి. సామాజిక న్యాయం సత్తుబడుతున్నది. ఆహార అభద్రత నరకం చూపిస్తున్నది. సమస్యలు ప్రపంచ మానవాళిని తరుముతున్నాయి. కుల మత విభేదాల కాళ్లు కంపుకొడుతున్నది. మానవత్వం మంటగలుస్తున్నది.

**అంతర్జాతీయ మానవ సంఘీభావ దినోత్సవం:**

ప్రపంచవ్యాప్త 8.2 బిలియన్ల ప్రజలు పలు సమస్యలతో సతమతం అవుతున్న వేళ మానవీయ కోణాన్ని తట్టి లేపుతూ, అభాగ్యుల శ్రేయస్సుకు సంఘీభావం తెలుపవలసిన సందర్భం వచ్చిందని గుర్తు చేయడానికి ప్రతి ఏట 20 డిసెంబర్ రోజుల ప్రపంచ దేశాలు "అంతర్జాతీయ మానవ సంఘీభావ దినం (ఇంటర్నేషనల్ హూమన్ సాలిడారిటీ డే)" పాటించుట 2005 నుంచి ఆనవాయితీగా మారింది. 2025 అంతర్జాతీయ మానవ సంఘీభావ దినోత్సవం ఇతివృత్తంగా "సుస్థిరాభివృద్ధికి సంఘీభావం: మానవాళి ఉజ్వల భవిష్యత్తుకు పౌర సమాజ ఏకీకరణ" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహించడం జరుగుతోంది. ప్రపంచమే ఓ అద్భుత వైవిధ్యత నెలవు. సంస్కృతి వారసత్వాలకు అదో ఆదరువు. ప్రపంచ దేశాలు, ప్రాంతాలు విలక్షణ జీవన విధానాలతో కొనసాగుతున్నాయి. మానవ సమాజం మానవీయతను ప్రదర్శిస్తూ పేదల పాలిట దైవాలుగా నిలిచి, ఆకలిని అంతం చేయడానికి తమ సహాయ సంఘీభావాలను తెలియజేయాల్సిన సమయం ఆసన్నమైనదని ఐరాస భావిస్తున్నది.

**భిన్నత్వంలో ఏకత్వ సాధన :**

అంతర్జాతీయమానవ సంఘీభావ దినం వేదికగా భిన్నత్వ ప్రపంచాన్ని ఏకత్వ భావనతో చూడడం, ప్రభుత్వాలు మానవ సమస్యల పరిష్కారాలకు తగు చర్యలు తీసుకోవడం, మానవ ఏకీకరణ ప్రాధాన్యాలను అవగాహన పర్చడం, ఐరాస సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనకు సంఘీభావ ప్రదర్శనలు చేయడం, పేదరిక నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయడం, సామాజిక న్యాయాలను కల్పించడం లాంటి అంశాలను చర్చించడం జరుగుతుంది. పరమత సహనం, పరహిత సద్గుణాలు నేటి తక్షణ అవసరం అని ప్రచారం చేయాల్సిన శుభ సందర్భం. దయ, కరుణ భావాలను పెంచి పోషించడం, విశ్వ మానవ ఐక్యతకు సంఘీభావాన్ని ప్రకటించడం కొనసాగాలి.

విభేదాలు తాత్కాలికమైనవని, చర్చలతో సమస్యలకు పరిష్కారాలు దొరుకుతాయని, ప్రపంచ శాంతి శాశ్వతమని, ప్రజా శ్రేయస్సే మన నినాదం కావాలని కోరుకుంటేనే రేపటి తరం సుఖశాంతులతో మనగలుగుతుందని తెలుసుకొని మానవత్వ పంట పండించడానికి సహాయ, సలహా, సంఘీభావాలను తెలియజేద్దాం. ప్రపంచ మానవ ఏకీకరణకు సంఘీభావ విత్తులు నాటుదాం.

**ఆచార్య బుర్ర మధుసూదన్ రెడ్డి**
**9949700037**

## చలి తొడుగులు

చలి తీవ్రత
వజవజ వణుకు
చలిమంటలు
మందుపొందులు
గోనె సంచులు
ఉన్నీ కంబళ్ళు

చలి తొడుగులు...
ముసలి ముతక
చితికి చేరువ
చలినాగుల కాటుకు
బలి అవ్వకు...

ఏ కాలమైన
ఉంటాయి

మంచి చెడులు
ఋతువులతో
నడవాలి
కాలాలను
జయించాలి

**రేడియమ్**
**9291527757**

# విపత్తు సమయంలో మాక్ ఎక్సర్‌సైజ్ నిర్వహణకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలి



**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబర్ 19 (జనం సాక్షి) :** జాతీయ విపత్తు నిర్వహణ ప్రాధికార సంస్థ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో వరదలు, పరిశ్రమల ప్రమాదాల నివారణపై ఈనెల 22న నిర్వహించు మాక్ ఎక్సర్సైజ్ గురించి శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఎన్‌డిఎంఏ (నేషనల్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటీ) డైరెక్టర్ సుధీర్ బాల్, తెలంగాణ ఫైర్ సర్వీస్ డైరెక్టర్ నారాయణరావు, సంబంధిత శాఖల అధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల జిల్లా అధికారులతో వీడియో కానారేన్స్ ద్వారా సమీక్షించారు. మహబూబ్ నగర్ జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ నుంచి ఈ వీడియో కానారేన్స్‌లో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణావు మాట్లాడుతూ వరదలు, పరిశ్రమలు, రహదారుల ప్రమాదాలే కాక వివిధ రకాలుగా జరిగే విపత్తుల సమయంలో తీసుకోవాల్సిన చర్యలు, ముందు జాగ్రత్తలపై సంబంధిత శాఖల యంత్రాంగానికి పూర్తి అవగాహన ఉండాలన్నారు. వరదల సమయంలో ప్రజలను అప్రమత్తం చేయడం, వరద నీటిలో చిక్కుకున్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించి రిలీఫ్ క్యాంపులలో అవసరమైన మౌలిక వసతులను కల్పించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాల్సి ఉంటుందన్నారు. వివిధ ప్రమాదాల్లో గాయపడ్డ క్షతగాత్రులకు అత్యవసర వైద్య సేవలు అందించేందుకు వైద్య బ ృందాలు అప్రమత్తంగా ఉండాలన్నారు. విపత్తు సమయంలో నీటిపారుదల, విద్యుత్, రహదారుల, పోలీస్, వైద్య, పౌరసరఫరాల, తదితర శాఖల అధికారులు సమన్వయంతో పని చేసేందుకు ఏటా మాక్ ఎక్సర్సైజ్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ.... జాతీయ విపత్తుల నిర్వహణ అథారిటీ సూచనలు, గత అనుభవాలను ద ృష్టిలో ఉంచుకొని వరదలు, పరిశ్రమ భారీ ప్రమాదాల సమయంలో అధికార యంత్రాంగం స్పందించాల్సిన తీరుపై మాక్ ఎక్సర్సైజ్ నిర్వహించేలా కార్యాచరణ తయారు చేయాలని లైన్ డిపార్ట్మెంట్ అధికారులకు సూచించారు. ముఖ్యంగా కృష్ణా నదీ పరివాహక ప్రాంతాల పై అధికారులు ప్రత్యేక ద ృష్టి సారించాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మణికొండ జీహెచ్ఎంసీలో డివిజన్ల సంఖ్య పెంచాలని వినతి



**రాజేంద్రనగర్, డిసెంబర్ 19 (జనంసాక్షి) :** జిహెచ్ఎంసిలో విలీనం చేసిన మణికొండలో డివిజన్లో సంఖ్యను పెంచాలని కోరుతూ మేనేజర్ శ్రీధర్ ద్వారా కమిషనర్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభ గళ్ళ ధనరాజ్ వినతి పత్రం అందజేశారు. మున్సిపాలిటీలో సుమారు 90 వేల ఓటర్లు, రెండు లక్షలకు పైగా జనాభా ఉన్నప్పటికీ కేవలం మణికొండ, నేక్నంపూర్ అనే రెండు డివిజన్లు మాత్రమే ఉండటం అన్యాయమని స్థానిక నాయకులు అభిప్రాయపడ్డారు. కనీసం పుప్పాలగూడ, చిత్రపురి పేర్లతో కలిపి మొత్తం నాలుగు డివిజన్లు ఏర్పాటు చేయాలని ధన్రాజ్ పేర్కొన్నారు. ఇది సాధ్యం కాకపోతే కనీసం పుప్పాలగూడ పేరుతో ఒక అదనపు డివిజన్ ఏర్పాటు చేయాలని కోరుతూ వినతి పత్రంలో తెలిపారు.అలకాపూర్ టౌన్‌షిప్ సహా పలు కాలనీలు నేక్నంపూర్ పరిధిలో ఉన్నందున నేక్నంపూర్ పేరు మార్చవద్దని కూడా వారు వినతిలో స్పష్టం చేశారు.

## విద్యార్థులు చదువుతోపాటు క్రీడలను ఎంచుకోవాలి



**రాజేంద్రనగర్, డిసెంబర్ 19 (జనంసాక్షి) :** క్రీడలు శరీర ధారుఢ్యంతో పాటు మానసిక ఒత్తిడిని దూరం చేస్తుందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు. జిల్లా స్థాయి క్రీడా పోటీలను రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రారంభించారు. శుక్రవారం శంషాబాద్ మండలం రాల్లగూడలోని మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న ఈ క్రీడా పోటీలను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందఠరేగా ఆయన విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు కూడా ఎంతో అవసరమని, ఆటలు శారీరక ద ృఢత్వంతో పాటు క్రమశిక్షణను, గెలుపోటములను సమానంగా స్వీకరించే క్రీడా సూార్తిని పెంపొందిస్తాయని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం మైనారిటీ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం రెసిడెన్షియల్ పాఠశాలల ద్వారా నాణ్యమైన విద్యతో పాటు క్రీడలకు ప్రోత్సాహం అందిస్తోందని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని విద్యార్థులను ఆయన ప్రోత్సహించారు. ఈ పోటీల్లో విద్యార్థులు గెలుపుకే కాకుండా తమ ప్రతిభను చాటాలని ఆకాంక్షించారు. ఈ స్పోర్ట్స్ మీట్‌లో పాల్గొంటున్న క్రీడాకారులందరికీ ఆయన హ ృదయపూర్వక శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ తహసిల్దార్ రవీందర్ దత్త్, మాజీ చైర్ పర్సన్ సుష్మ మహేందర్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్, పాలమకుల సర్పంచ్ కోటేశ్వర్ గౌడ్, మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## అధైర్య పడొద్దు అండగా ఉంటాం

- **టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పైతర సాయికుమార్**



**మునిపల్లి, డిసెంబర్ 19 (జనం సాక్షి) :** రాష్ట్రవ్యాప్తంగా జరిగిన పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసి ఓడిన అభ్యర్థులు అధైర్య పడద్దని బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు పైతర సాయికుమార్ భరోసా ఇచ్చారు. శు క్రవారం మునిపల్లి మండలంలోని ఇబ్రహీంపూర్ బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన మున్నూరు నాగన్న స్వల్ప ఓట్లతో ఓటమి చెందడంతో వారిని కలిసి ధైర్యం చెప్పారు. ఈ సందఠరేగా సాయికుమార్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ బలపరిచిన కొంతమంది అభ్యర్థులు ఓడిపోయారని వారు అధైర్య పడద్దని బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. ఓటమి చెందిన వారు చాలామంది అభ్యర్థులు స్వల్ప మెజార్టీతో ఓడిపోయారని ఆయన అన్నారు. రాష్ట్రంలో రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని ఆయన జోష్యం చెప్పారు. అనంతరం ఇబ్రహీంపూర్ పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసిన వారిని శాలువాతో సత్కరించారు. అలాగే మునిపల్లి మండలం హైదలాపూర్ సర్పంచ్ తలారి రమేష్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తుడుము దుర్గయ్య, గులామొద్దీన్, శేఖర్ బోయిని పార్వతమ్మ, కరుణమ్మ, సుధాకర్ గౌడ్, హైదలాపురం బక్కన్న, బుర్ర సురేష్ తలారి శివయ్య, కరీం పాల్గొన్నారు.

## హర్య నాయక్ తండాను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా..



**తలకొండపల్లి, డిసెంబర్ 19 (జనంసాక్షి) :** సర్పంచ్ ఎన్నికల్లో ప్రజలు ఆశీర్వదించి తనని గెలిపిస్తే గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని,గ్రామ ప్రజలకు మాట ఇచ్చానని దాన్ని నెరవేర్చేందుకు గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని హర్య నాయక్ తండా సర్పంచ్ శిరిష కృష్ణ నాయక్ అన్నారు. ఈ సందఠరేగా ఆమె మాట్లాడుతూ..ఎన్నికల ప్రచారంలో ప్రజలకు వాగ్దానం చేసిన మేరకు గ్రామాభివృద్ధిపై దృష్టి పెట్టానని అందుకు అనుగుణంగా కార్యాచరణ చేపట్టినట్లు తెలిపారు.శుక్రవారం తండాలో ఉప్పల చారిటేబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆలయ నిర్మాణ పనులను ప్రారంభించినట్లు పేర్కొన్నారు. మాటల్లో కాదు పనుల్లోనూ మా నిబద్ధత కనిపిస్తుందని ప్రజల విశ్వాసాన్ని గౌరవిస్తూ,అభివ ృద్ధి దిశగా ప్రతి అడుగు వేస్తూనే ప్రజలకు మంచి చేస్తామని,ఇచ్చిన ప్రతి హామీని తప్పకుండా అమలు చేసి గ్రామాన్ని అభివ ృద్ధిలో ముందంజలో ఉంచుతామని చెప్పారు.

## గ్రామ అభివృద్ధే ధ్యేయంగా నూతన సర్పంచ్‌లు పని చేయాలి

- **ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి**



**యాచారం, డిసెంబర్ 19 (జనం సాక్షి) :** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో నూతనంగా గెలుపొందిన సర్పంచులు అభివ ృద్ధికి సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూనే గ్రామాలను అభివ ృద్ధి పథంలో మరింత పురోగమింపజేయాలని ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి చెప్పారు. నూతనంగా గెలుపొందిన మేడిపల్లి నక్కర్త సర్పంచ్ ముచ్చర్ల సుగుణ సంపత్ ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డిని శుక్రవారం తొర్రూరు క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. నేరుగా ప్రజల వద్దకు వెళ్లి ప్రజా సమస్యల్ని గుర్తించాలన్నారు. పింఛన్లు ఇందిరమ్మ ఇండ్లు ఇతర ప్రభుత్వ పథకాల్లో లబ్ధి పొందని అర్హులైన వారందరూ సంక్షేమ పథకాల లబ్ధి చేకూర్చేలా క ృషి చేయాలన్నారు. గుర్తించిన అభివ ృద్ధి పనులకు ఎప్పటికప్పుడు తన ద ృష్టికి తీసుకురావాలని తద్వారా నిధులు కేటాయించి గ్రామాభివ ృద్ధికి పెద్దపీట వేస్తామన్నారు. గ్రామం అభివ ృద్ధి చెందాలన్న లక్ష్యంతో ప్రజలతో భాగస్వాములై నిరంతరం పనిచేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలంతా ఆదరిస్తున్నారని ప్రజలంతా కాంగ్రెస్ అభ్యర్థులకు పట్టం కట్టబెట్టారని అన్నారు.గెలుపొందిన పలువురు వార్డు సభ్యులు, మాజీ సర్పంచులు లిక్కి నిర్మల బాలరాజు గౌడ్, మాజీ ఎంపీటీసీ మోటె శ్రీశైలం, పార్టీ అధ్యక్షులు కందుకూరి బాలరాజు ఇతర నాయకులు ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఉన్నారు.

## మణికొండలో ఇంధన సంరక్షణపై అవగాహన కార్యక్రమం




**రాజేంద్రనగర్, డిసెంబర్ 19 (జనంసాక్షి) :** జి. నారాయణమ్మ ఇంజనీరింగ్ కాలేజ్ ఆధ్వర్యంలో జాతీయ ఇంధన సంరక్షణ వారోత్సవాల సందఠరేగా డిసెంబర్ 14-19 వరకు పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మణికొండ జిల్లా పరిషత్ హై స్కూల్‌లో 9వ, 10వ తరగతి విద్యార్థులకు ఇంధన సంరక్షణపై ఒకరోజు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు నిరంజన్, మాజీ వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, మాజీ ఫ్లోర్ లీడర్ రామక ృషా?రెడ్డి హాజరయ్యారు.ఈ సందఠరేగా వారు, ఇంధన సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, చిన్న వయసు నుంచే ఈ అవగాహన అవసరమని, ఇంధనాన్ని సమర్థవంతంగా వినియోగించడం, విద్యుత్ ఆదా ప్రాముఖ్యత, భవిష్యత్తు తరాల కోసం ఇంధన వనరుల సంరక్షణ అవసరం వంటి అంశాలను వివరించారు. కోఆర్డినేటర్లు రమణారెడ్డి, గౌతమి విద్యార్థులకు అవగాహన కల్పించారు.

## గ్రామాల్లో బెల్ట్ షాపుల తొలగింపే లక్ష్యం

- **ఎన్నారం యాదయ్య చేవెళ్లకు చేరుకున్న సైకిల్ యాత్ర**



**చేవెళ్ల, డిసెంబర్ 19 (జనంసాక్షి) :** గ్రామాల్లో యువతను, పేద కుటుంబాలను నాశనం చేస్తున్న బెల్ట్ షాపులు పూర్తిగా తొలగించే వరకు తన పోరాటం కొనసాగుతుందని నాగసాన్‌పల్లి పంచాయతీ 1వ వార్డు సభ్యుడు ఎన్నారం యాదయ్య స్పష్టం చేశారు. గ్రామాల్లో బెల్ట్ షాపుల తొలగింపు డిమాండ్‌తో వికారాబాద్ జిల్లా కోటిపల్లి మండలం నాగసాన్‌పల్లి నుంచి అసెంబ్లీ వరకు చేపట్టిన సైకిల్ యాత్ర శుక్రవారం చేవెళ్లకు చేరుకుంది. బుధవారం స్వగ్రామం నుంచి యాత్రను ప్రారంభించిన ఆయన చేవెళ్ల పట్టణంలో అంబేద్కర్, జ్యోతిరావు పూలే, బాబు జగ్జీవన్ రామ్, చాకలి ఐలమ్మ, సర్దార్ సర్వాయి పాపన్న, పండుగల సాయన్న, దొడ్డి కొమురయ్య, ఆచార్య జయశంకర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాజీ ఉప సర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, అబ్దుల్ ఘని, నర్సింలు యాదయ్య సైకిల్ యాత్రకు స్వాగతం పలికారు. అనంతరం మాట్లాడిన ఎన్నారం యాదయ్య గ్రామాల్లో అనధికార మద్యం అమ్మకాల వల్ల సామాజిక సమస్యలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తూ, ప్రజల మద్దతుతో అసెంబ్లీ వరకు తన సైకిల్ యాత్రను కొనసాగిస్తానని తెలిపారు.

## కడవేరుగు కాంగ్రెస్ నుంచి పలువురి బహిష్కరణ

**చేర్యాల, డిసెంబర్ 19 (జనంసాక్షి) :** కడవేర్గు గ్రామంలో కాంగ్రెస్ పార్టీలో ఉంటూ ఈ మధ్య జరిగిన పంచాయితీ ఎన్నికలో ఇతర పార్టీ నాయకులకు వత్తాసు పలుకుతూ కాంగ్రెస్ పార్టీ విధివిధానాలకు, పార్టీ నియమాలకు వ్యతిరేకంగా ప్రవర్తించినందుకు కడవేర్గు గ్రామ యూత్ వైస్ ప్రెసిడెంట్ జల్లి శివ, మాజీ మండల కోఆప్షన్ నెంబర్ ఎండి.నాజర్ లను బహిష్కరించినట్లు గ్రామ కాంగ్రెస్ నాయకులు తెలిపారు. చేర్యాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంజే మల్లేశం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొమ్ము రవి ల ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కడవేర్గు కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు బాగోతం బాలచందర్, గ్రామ శాఖ యూత్ అధ్యక్షులు నీరటి విజయ్, గ్రామ శాఖ కాంగ్రెస్ నాయకులతో కలిసి జరిపిన సమావేశంలో పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడిన ఈ ఇద్దరు వ్యక్తులను పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్టు తెలిపారు. ఈరోజు నుండి వారిద్దరికీ పార్టీతో ఎలాంటి సంబంధం లేదని తెలిపారు.

## యూరియా పంపిణీలో పారదర్శకత

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 19 (జనం సాక్షి) :** యూరియా పంపిణీలో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పూర్తిగా తొలగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన ఫర్టిలైజర్ మొబైల్ యాప్ ద్వారా రైతులు ఇంటి వద్ద నుంచే యూరియాను బుక్ చేసుకునే అవకాశం కల్పిస్తున్నట్లు జిల్లా వ్యవసాయ అధికారి చంద్రకళ తెలిపారు. ఈ మొబైల్ యాప్‌ను ఈ నెల 22వ తేదీ నుంచి మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లాలో అమల్లోకి తీసుకువస్తున్నట్లు వెల్లడించారు. ఈ యాప్‌ను ప్లే స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకుని రైతులు తమ మొబైల్ నంబర్ ద్వారా సులభంగా లాగిన్ అయి యూరియా బుకింగ్ చేసుకోవచ్చు. జిల్లాలోని రిటైలర్ల వద్ద అందుబాటులో ఉన్న యూరియా బ్యాగుల ప్రస్తుత స్టాక్‌ను ముందుగానే పరిశీలించే సౌలభ్యం కూడా ఈ యాప్‌లో ఉంటుంది. రైతుల గుర్తింపును నిర్ధారించేందుకు పట్టా పాస్‌బుక్‌కు అనుసంధానమైన మొబైల్ నంబర్‌కు వన్‌టైమ్ పాస్‌వర్డ్ పంపించి బుకింగ్‌ను సురక్షితంగా పూర్తిచేస్తారు. రిటైలర్లు నివేదించే రియల్‌టైమ్ స్టాక్ ఆధారంగా యూరియా బ్యాగుల బుకింగ్‌కు అవకాశం ఉంటుంది. ఒక ఎకరం వరకు సాగు చేసే రైతులకు ఒక విడతగా, ఒకటి నుంచి ఐదు ఎకరాల రైతులకు రెండు విడతలుగా, ఐదు నుంచి ఇరవై ఎకరాల రైతులకు మూడు విడతలుగా, ఇరవై ఎకరాలకుపైగా సాగు చేసే రైతులకు నాలుగు విడతలుగా యూరియా అందించనున్నారు. ప్రతి విడత మధ్య 15 రోజుల వ్యవధి ఉంటుంది. జిల్లాలోని ఏ అధీకృత రిటైలర్ లేదా ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ద్వారా అయినా రైతులు బుక్ చేసుకున్న యూరియాను కొనుగోలు చేయవచ్చని తెలిపారు. అవసరమైతే ఒక రైతు తనకు కేటాయించిన మొత్తం యూరియాను వేర్వేరు రిటైలర్ల వద్ద నుంచి కూడా పొందవచ్చని పేర్కొన్నారు. ఒకసారి సాగు విస్తీర్ణం నమోదు చేసిన తర్వాత దానిలో మార్పులు చేయడానికి అవకాశం ఉండదని, బుకింగ్ 24 గంటలపాటు మాత్రమే చెల్లుబాటు అవుతుందని అధికారులు స్పష్టం చేశారు. నిర్ణీత సమయంలో కొనుగోలు చేయకపోతే యూరియా స్టాక్ స్వయంచాలకంగా తిరిగి సిస్టమ్‌లోకి విడుదల అవుతుందని జిల్లా వ్యవసాయ అధికారి చంద్రకళ తెలిపారు.

## బీఆర్ఎస్ సర్పంచ్‌లకు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి సన్మానం



**చేర్యాల, డిసెంబర్ 19 (జనంసాక్షి) :** చేర్యాల, కొమురవెల్లి, మద్దూర్, దులిమిట్ట, మండలాల్లో వివిధ గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీ బలపరచిన నూతనంగా ఎన్నికైన సర్పంచ్, వార్డు సభ్యులతో చేర్యాల పట్టణం రేణుక గార్డెన్స్‌లో ఆత్మీయ అభినందన సభలో ముఖ్య అతిధిగా పాల్గొన్న జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బిఆర్ఎస్ పార్టీ తరుపున గెలిచిన అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ కాంగ్రెస్ కంచుకోటలో అసెంబ్లీ ఎన్నికలలో కెసిఆర్ ఆశీర్వాదంతో ఈ ప్రాంత ప్రజల అభిమానంతో పార్టీ యొక్క నాయకుల సపోర్టుతో ఎమ్మెల్యేగా గెలిచాను, నాకోసం కష్టపడ్డ ప్రతి నాయకులను, వారికి అండగా ఉండి గెలిపించుకునే బాధ్యత తనదని ఆ సమయంలోనే మాట ఇచ్చాను ఇచ్చిన మాట ప్రకారం మిమ్మల్ని మీ గ్రామ ప్రజల సహకారంతో గెలిపించుకోగలిగాను, రానున్న రోజుల్లో కూడా పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తలకు, నాయకులకు అండగా ఉండి పార్టీ అభివ ృద్ధికి క ృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, వార్డు మెంబర్లు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పిటిసిలు, ఎంపీపీలు, ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో ఏబీవీపీ స్వచ్ఛ భారత్ కార్యక్రమం



**చేవేళ్ళ, డిసెంబర్ 19 (జనంసాక్షి) :** పరిశుభ్రమైన పరిసరాలే ఆరోగ్యకరమైన సమాజానికి పునాదని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుర్వ మహిపాల్ అన్నారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ చేవెళ్ళ నగర శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించిన స్వఛ్ భారత్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆసుపత్రి ప్రాంగణంలో పేరుకుపోయిన పిచ్చి మొక్కలు, చెత్తను తొలగించి శుభ్రత కార్యక్రమాలు చేపట్టారు. ఆసుపత్రి ఆవరణతో పాటు చుట్టుపక్కల ప్రాంతాలను శుభ్రపరిచి పరిశుభ్ర వాతావరణాన్ని కల్పించారు. రోగులు, వారి సహాయకులు ఇబ్బందులు పడకుండా నడిచే దారులను క్లియర్ చేసి, డ్రైనేజీ ప్రాంతాల్లో పేరుకుపోయిన మట్టిని తొలగించారు. ఈ సందఠరేగా మహిపాల్ మాట్లాడుతూ మన ఆరోగ్యం కాపాడుకోవాలంటే ఇంటితో పాటు చుట్టుపక్కల ప్రాంతాలు కూడా శుభ్రంగా ఉండాలని తెలిపారు. శుభ్రమైన ఇల్లు, పరిశుభ్రమైన పరిసరాలు అనే ఆలోచన ప్రతి విద్యార్థి, యువకుడిలో నాటుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను అలవాటుగా మార్చుకున్నప్పుడే భారతదేశం ప్రపంచంలోనే పరిశుభ్రమైన దేశంగా నిలుస్తుందని, ఇది మన అందరి సామూహిక బాధ్యత అని పేర్కొన్నారు. ఆసుపత్రుల పరిశుభ్రతతోనే రోగుల ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి హారిక, అనిల్, ప్రశాంత్, వివేకానంద, రంజిత్, అఖిల్, భరత్, అక్షిత, అక్షయ, అనుశ్రీ తదితర ఏబీవీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# హెల్త్ కార్డులు జనవరి ఫస్ట్ వరకు జారీ చేయాలి

● ఎస్టియు జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రాథోడ్ డిమాండ్

**నాగలిగిద్ద, డిసెంబర్ 19 (జనం సాక్షి) :** హెల్త్ కార్డులు జనవరి ఫస్ట్ వరకు జారీ చేయాలని ఎస్టియు జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రాథోడ్ డిమాండ్ చేశారు. స్టేట్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు శ్రీనివాస రాథోడ్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులను జనవరి ఒకటి వరకు జారీచేయాలని జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస రాథోడ్ డిమాండ్ చేశారు. అలాగే మేనిఫెస్టోలో పెట్టిన మాదిరిగా పెండింగ్ డీఏలను వెంటనే విడుదల చేయడంతో పాటు పీఆర్సీ అమలు చేయాలని, మరి ముఖ్యంగా సిపిఎస్ విధానాన్ని రద్దుపరిచి పాత పెన్షన్ విధానాన్ని తీసుకొని వచ్చి ఉద్యోగులలో భద్రత భావాన్ని కల్పించి వారితో విలువైన సేవలను పొందాలని అన్నారు.




కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి శ్రీ సయ్యద్ సాబేర్ అలీ మాట్లాడుతూ.... సంగారెడ్డి జిల్లా నుండి హైదరాబాద్ జిహెచ్ఎంసి లో కలిసినటువంటి గ్రామాలలో పనిచేసే ఉద్యోగ ఉపాధ్యాయులకు 24 శాతం హెచ్ఆర్ఎన్ అమలు పరచాలని కోరారు. విద్యావ్యవస్థలో పాఠశాలల పర్యవేక్షణకు డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసర్స్ ,మండల విద్యాధికారులు, డైట్ లెక్చరర్స్ ,జూనియర్ కాలేజీ లెక్చరర్స్ మొదలగు పోస్టులను భర్తీ చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జీవన్ రాథోడ్ మాట్లాడుతూ... ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని నిర్వహించిన గ్రామపంచాయతీ ఎన్నికలలో రాష్ట్రవ్యాప్తంగా ఒకచోట కూడా రీపోలింగ్ జరగకుండా ఎన్నికలు నిర్వహించి ప్రభుత్వానికి కీర్తి ప్రతిష్టలు ఇచ్చిన ఉపాధ్యాయులకు ఎస్టియు జిల్లా సంఘం పక్షాన కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా ఆర్థిక కార్యదర్శి రమణ కుమార్ సంగారెడ్డి మండల అధ్యక్షులు అంజద్ అలీ, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శులు ఎన్కేశాలి , శివశంకర రాథోడ్, జిల్లా ఉపాధ్యక్షుడు రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం



**మానవపాడు, డిసెంబర్ 19 (జనం సాక్షి) :** జోగులాంబ గద్వాల జిల్లా, మానవపాడు మండలం.. పెద్దపోతులపాడు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మద్దతుతో సర్పంచ్ గా గెలిచిన అభ్యర్థి పి రజాక్, వీరి గెలుపుకు పూర్తిగా సహాయ సహకారాలు అందించిన వైపీ రవి రెడ్డి.మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శేఖర్ రెడ్డి, డిసిసి జిల్లా జనరల్ సెక్రటరీ సిరాజ్, దేవేంద్ర, శుక్రవారం శాంతినగర్ కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ నందు అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా వారికి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియపరిచారు. గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని ఆయన తెలిపారు.

## హుస్నాబాద్‌లో ఐదో వార్డు సమస్యలను పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్

**హుస్నాబాద్, డిసెంబర్ 19 (జనం సాక్షి) :** హుస్నాబాద్ గౌరవ శాసనసభ్యులు, తెలంగాణ రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారికి స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. హుస్నాబాద్ చరిత్రలో ఇప్పటివరకు గెలిచిన ఏ ఎమ్మెల్యే కూడా గల్లీ గల్లీ తిరుగుతూ ప్రజా సమస్యలు, అభివృద్ధి పనులను స్వయంగా పర్యవేక్షించిన దాఖలాలు లేవని, ఈ విధంగా ప్రజల మధ్య ఉండి సమస్యలను తెలుసుకున్న ఘనత మంత్రి పొన్నం ప్రభాకర్‌కే దక్కుతుందని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పర్యటనలో గౌరవ మున్సిపల్ కమిషనర్ ఐదో వార్డుకు సంబంధించిన సమస్యలను కూడా విన్నవించారని స్థానికులు తెలిపారు. ఐదో వార్డులో సెట్‌బ్యాక్ లేకుండా అనధికారికంగా ఇళ్ల నిర్మాణాలు జరగడం వల్ల నూతనంగా నిర్మించిన సైడ్ డ్రైనేజీ కాలువలు రోడ్డుపైకి రావడం జరిగిందని వివరించారు. దీని కారణంగా స్కూల్ బస్సులు, అత్యవసర అంబులెన్సులు, పాదాచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అలాగే వారాంతపు సంత, ప్రతి శనివారం హనుమాన్ దేవాలయానికి వచ్చే భక్తులు, హనుమాన్ దీక్షలు, అయ్యప్ప స్వామి దీక్షల సమయంలో అయ్యప్ప భక్తులు, బతుకమ్మ, దసరా పండగల సందర్భాల్లో ప్రజలు మరింత ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సెట్‌బ్యాక్ లేకుండా నిర్మాణాలకు అనుమతిచ్చిన మున్సిపల్ అధికారులపై చర్యలు తీసుకోవాలని, డ్రైనేజీ నిర్మాణాల విషయంలో పర్యవేక్షణ లేకుండా కాంట్రాక్టర్ చేసిన లోపాలను సరిచేయాలని మంత్రిగారి దృష్టికి తీసుకువచ్చారు. ఐదో వార్డులో సెట్‌బ్యాక్ లేకుండా జరిగిన నిర్మాణాలు, అనియంత్రితంగా చేపట్టిన డ్రైనేజీ పనులను మంత్రి పొన్నం ప్రభాకర్ గారు స్వయంగా పరిశీలించినందుకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి పర్యటనతో ఐదో వార్డు సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# గొడవలు, దాడులు ఎవరు చేసిన సహించను

● ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి

**జడ్చర్ల, డిసెంబర్ 19 (జనంసాక్షి) :** నియోజకవర్గ పరిధిలో గొడవలు, దాడులు ఎవరు చేసిన సహించనని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి హెచ్చరించారు. మూడవ విడత పంచాయతీ ఎన్నికలు ముగిసిన తర్వాత గురువారం జడ్చర్ల మండలంలోని నస్రుల్లాబాద్ తండాలో బిఆర్ఎస్, కాంగ్రెస్ వర్గీయుల మధ్య, గొల్లపల్లి గ్రామంలో కాంగ్రెస్, బిజెపి వర్గీల మధ్య దాడులు, గొడవలు జరిగిన నేపథ్యంలో శుక్రవారం ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి నస్రుల్లాబాద్ తండాలో జరిగిన గొడవల్లో గాయపడి ఎస్వీఎస్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పెంట్యా నాయక్ ను పరామర్శించిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై ఇతర పార్టీల వారు దాడులకు పాల్పడితే తాను చూస్తూ ఊరుకోనని, అలాగే కాంగ్రెస్ కార్యకర్తలు కూడా ఎలాంటి ప్రతీకార దాడులకు పాల్పడకూడదని, అలా చేస్తే వారిపై కూడా చర్యలు తీసుకోవాల్సి



వస్తుందని, సమాజంలో శాంతిభద్రతలు ప్రధానమని అన్నారు. నస్రుల్లాబాద్ తండాలో కాంగ్రెస్ పార్టీకి చెందిన అభ్యర్థి గెలుపొందితే బీఆర్ఎస్ పార్టీ చెందినవారు గొడ్డలితో దాడి చేయడం తగదని, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై ఇతర పార్టీల వారు దాడులకు పాల్పడితే తాను చూస్తూ ఊరుకోనని, గొల్లపల్లిలో బిజెపి, కాంగ్రెస్ వర్గాల మధ్య గొడవ జరిగిందనే విషయం నా దృష్టికి వచ్చిన తర్వాత తాను గొల్లపల్లిలో గెలిచిన బిజెపి సర్పంచ్ అభ్యర్థితో మాట్లాడి వారికి ఏ ఇబ్బంది జరగనివ్వకుండా చూస్తానని హామీ ఇచ్చానని వెల్లడించారు. అలాగే ఆ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులతోనూ మాట్లాడానని ఎవరిపైన కూడా దాడులకు దిగవద్దని అలా చేస్తే మీపై కూడా చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించానని తెలిపారు. ప్రజాస్వామ్యంపై నమ్మకం ఉంచి గెలిచిన వారిని గౌరవించాలని, ఓడిన బాధలో ఉన్నవారికి సపోర్టుగా ఉండాలని అన్ని రాజకీయ పక్షాలకు విజ్ఞప్తి చేశారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత రెండేళ్లుగా ఎలాంటి గొడవలు జరగకుండా నియోజకవర్గంలో ప్రశాంత వాతావరణాన్ని కాపాడుకుంటూ వస్తున్నామని గొడవలకు ఎవరు దిగిన సహించేది లేదని, తమ కార్యకర్తలను టచ్ చేస్తే తాను కూడా కన్నెర్ర చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రంగుల అన్వేషణలో ప్రతిభా ప్రదర్శన



**పటాన్‌చెరు, డిసెంబర్ 19 (జనంసాక్షి) :** జీఎస్ హెచ్ఎస్ లోని లలిత కళల విభాగం ఆధ్వర్యంలో రంగు అధ్యయన కోర్సు ఫలితాలను ప్రదర్శించే ప్రదర్శనను శుక్రవారం విజయవంతంగా నిర్వహించారు. ఇందులో రంగు సిద్ధాంతం, దాని వ్యక్తీకరణ వినియోగాల యొక్క లోతైన విశ్లేషణను ప్రతిబింబించేలా విద్యార్థులు కళాకృతులను ప్రదర్శించారు. రంగుల ప్రాథమిక అంశాలు, రంగు ప్రణాళిక, దృశ్య సంభాషణలో వాటి పాత్ర యొక్క సమగ్ర అధ్యయనం ద్వారా అభివృద్ధి చేసిన వాటిని ప్రదర్శించారు. పాఠ్యాంశాలలో భాగంగా, విద్యార్థులు లియోనార్డో డా విన్సీ, పాబ్లో పికాసో, విన్సెంట్ వాన్ గోహ్, సాల్వడార్ డాలీ, రాజా రవివర్మ, జామిని రాయ్ వంటి ప్రముఖ కళాకారులచే ప్రేరణ పొందిన మాస్టర్ కలర్ స్కీములను విశ్లేషించి సాధన చేశారు. ఈ కోర్సు చరిత్ర పూర్వం నుంచి వర్తమాన కాలం వరకు కళాత్మక సంప్రదాయాలను ప్రతిబింబించడమే గాక, భారతీయ, పాశ్చాత్య కళా ధోరణులను కలిగి ఉంది. ఇవన్నీ రంగుల వినియోగంపై విస్తృత చారిత్రక, సమకాలీన దృక్పథాన్ని విద్యార్థులకు అందించాయి. లలిత కళల విభాగం ఆచార్యుడు డాక్టర్ ఆదిశేషయ్య సాదే మార్గదర్శనంలో ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శనను గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు ప్రారంభించారు. జీఎస్ హెచ్ఎస్ డైరెక్టర్ ప్రొఫెసర్ శామ్యూల్ థరూర్, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ వీ.ఆర్. శాస్త్రి, కోర్సు సమన్వయకర్త డాక్టర్ లలిత సింధూరి తదితరులు విద్యార్థుల సృజనాత్మకత, కళాకృతులలో ప్రదర్శించిన విద్యాపరమైన నైపుణ్యాలను అభినందించారు. రంగును శక్తివంతమైన దృశ్య భాషగా విద్యార్థులు అర్థం చేసుకున్నందుకు, నిర్మాణాత్మక కళా విద్య యొక్క ప్రభావానికి ఈ ప్రదర్శన నిదర్శనంగా నిలిచింది.

# ప్రమాదాల నివారణకు భారీ గేట్ల ఏర్పాటు

**చేర్యాల, డిసెంబర్ 19 (జనంసాక్షి) :** ప్రమాదాలు జరగకుండా ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడకుండా ఉండేందుకు రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు భారీ గేట్లు ఏర్పాటు చేసినట్లు చేర్యాల సిఐ ఎల్ శ్రీను,ఎస్ఐ నవీన్ తెలిపారు. భద్రతా ప్రమాణాలు కచ్చితంగా పాటించేందుకు, రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని పోలీస్ అధికారులు తెలిపారు. శుక్రవారం స్థానిక లక్ష్మి నర్సింహా ఆటో మొబైల్ యజమాని బద్దిపడిగ నర్సింహా రెడ్డి సౌజన్యంతో నూతనంగా అందజేసిన 2 భారీగేట్ల ను చేర్యాల పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయం మార్గాల్లో జాతీయ రహదారిపై సీఐ,ఎస్ఐ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ శ్రీను మాట్లాడుతూ. పట్టణంలో వివిధ బ్లాక్‌స్పాట్ల వద్ద ప్రజలు రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా, వాహనాల వేగాన్ని నియంత్రించడానికి భారిగేట్ల ప్రమాదాల గుర్తింపు సూచికల బోర్డులు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ప్రజలు రోడ్డుప్రమాదాల బారిన పడకుండా పాఠశాలలు, కళాశాలలు, ముఖ్యమైన కూడళ్లు, రద్దీ ప్రాంతాలు, గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తూ విస్తృత అవగాహన కల్పిస్తున్నట్లు




పోలీస్ అధికారులు. భారీగేట్ల ఏర్పాటుకు సహకరించిన నర్సింహా రెడ్డిని పోలీసు అధికారులు అభినందించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు కొమురవెల్లి దేవస్థానం డైరెక్టర్ ఎలుగల మల్లేశం, తౌట రామాంజనేయులు, ఉప్పల నాగరాజు గుప్త, అంబాల శ్రీనివాస్ గౌడ్,బూరుగు సురేష్ గౌడ్,బండి గోవర్ధన్ గౌడ్, గందె వేణు,గణేష్ తివారి, కర్క కరా?కర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## లింగ నిర్ధారణ చట్టరీత్య నేరం

● జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వైద్యాధికారిణి సంధ్య కిరణ్మయి




**గద్వాల నడిగడ్డ, డిసెంబర్ 19 (జనం సాక్షి) :** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వైద్యాధికారిణి డాక్టర్. జె. సంధ్య కిరణ్మయి గర్భస్థ పిండ నిర్ధారణ నిరోధక చట్టం -1994 అమలుపై జిల్లా సలహా కమిటీ మెంబర్స్ తో శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లింగ నిర్ధారణ చట్టరీత్య నేరమని తెలిపారు. జిల్లాల్లో 22 స్కానింగ్ సెంటర్లు ఉన్నాయని, వీటిని రెగ్యులర్గా పర్యవేక్షణ చేస్తున్నామని తెలిపారు, స్కానింగ్ సెంటర్ నిర్వహించే క్వాలిఫైడ్ డాక్టర్స్ ప్రతినెల 5వ తారీఖు లోపు గర్భిణీ స్త్రీల కు చేసిన స్కానింగ్ ఫారములు, పిసిపి ఎన్‌డిటి పోర్టల్‌లో ఆన్లైన్ చేసి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ప్రతినెల 5 వ తేదీలోపు ఇవ్వాలని ఆదేశించారు. స్కానింగ్ సెంటర్ నిర్వహించే నిర్వాహకులు ఎవరైనా, గర్భస్థ శిశువుగా ఉన్నప్పుడే లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించి, పుట్టబోయేది ఆడబిడ్డ లేదా మగ బిడ్డ అని తెలిపినచో, లింగ నిర్ధారణ పరీక్షలు చేసిన వారికి, ప్రోత్సహించిన వారికి, చేయించుకున్న వారికి, చట్ట ప్రకారము మూడు సంవత్సరముల జైలు శిక్ష, 50 వేల రూపాయలు జరిమానా విధిస్తారని తెలిపారు. ప్రతి రెండు నెలలకు ఒకసారి సలహా కమిటీ మీటింగ్ నిర్వహిస్తామని, గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిరోధక చట్టం గురించి, కమిటీ మెంబర్స్ అందరూ ఫీల్డ్ లెవల్లో లో ప్రజలకు అవగాహన కలిగించాలని, అదేవిధంగా, కిశోర బాలికలకు సమతుల ఆహారము గురించి, వ్యక్తిగత పరిశుభ్రత గురించి, రక్తహీనత గురించి, చేతుల పరిశుభ్రత గురించి అవగాహన కలిగించాలని కమిటీ మెంబర్స్‌కి తెలిపారు. ఈ సమీక్ష సమావేశానికి, గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ నుండి ప్రొఫెసర్ హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ గైనకాలజీ డాక్టర్ దమయంతి ,డాక్టర్ శిరీష ప్రొఫెసర్ హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ పీడియాట్రిక్స్ డాక్టర్ శిరీష,మాత శిశు సంరక్షణ అధికారి డాక్టర్. ప్రసూన రాణి,ఇన్చార్జి డిప్యూటీ డెమో కోట్ల మధుసూదన్ రెడ్డి,డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి బి. నర్సింలు, నాగరాజు, జి. నరసయ్య, సఖి సెంటర్ నిర్వాహకులు జి. అరుణ, ఎం.స్వాతి,ఎన్జీవో నిర్వాహకులు పరశురాముడు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ ధ్యాన దినోత్సవం పోస్టర్ విడుదల

**మల్దకల్, డిసెంబర్ 19 (జనంసాక్షి) :** ప్రపంచ శాంతి, సహకారం,ఐక్యత కొరకు సంకల్పంతో ఈనెల 21న ప్రపంచ ధ్యాన దినోత్సవం సందర్భంగా రాత్రి 8 గంటలకు ఎవరి ఇళ్లలో వారు ధ్యానం చేయడానికి హార్ట్ ఫుల్ నెస్ రామచంద్ర మిషన్ ఆధ్వర్యంలో ధ్యాన దినోత్సవం నిర్వహిస్తున్నట్లు హార్టూ లేరామచంద్రమిషన్, నిర్వాహకులు దాజి ఆధ్వర్యంలో హైదరాబాద్ సమీపంలోని కన్హ శాంతివనం కేంద్రంగా 265 దేశాలలో ధ్యాన కేంద్రాలు నడుస్తున్నాయని తెలిపారు. ఉత్తర ప్రదేశ్ లో1945లో ప్రారంభమైన ధ్యాన కేంద్రాలు ప్రతి ఒక్కరు ధ్యానం చేయడానికి ఉచితంగా ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేయించుకొని ఒకేసారి ధ్యానం చేయడానికి వీలు కలుగుతుందని తెలిపారు. మానసిక ఆరోగ్యం, ఐక్యత,శాంతి కొరకు ప్రతి ఒక్కరు ధ్యానం చేయవచ్చని ఆయన తెలిపారు. శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం సన్నిధిలో శు



క్రవారం ఆలయ వ్యవస్థాపక వంశీయులు పట్వారి ప్రహ్లాదరావుచేతుల మీదుగా పోస్టర్ విడుదలచేశారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు తిరుమలరావు,బాలస్వామి, బాబురావు,మధుసూనాచారి, మనసాని నాగరాజు, బాదం శ్రీనివాస్, వెంకటేష్, వీరేష్ రామకృష్ణ, ఇల్లూరి నాగరాజుతదితరులు పాల్గొన్నారు.

# ఎలక్ట్రిక్ వాహనాల ప్రోత్సాహానికి మంత్రి పొన్నం సమావేశం

**హుస్నాబాద్, డిసెంబర్ 19 (జనం సాక్షి) :** హైదరాబాద్‌లోని హోటల్ దస్పల్లాలో ఎలక్ట్రిక్ వాహనాల తయారీదారుల కంపెనీలు మరియు డీలర్లతో తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, రవాణా శాఖ కమిషనర్ ఇలాంబర్తి, జెటీసీ రమేష్‌తో పాటు వివిధ ఎలక్ట్రిక్ వాహనాల కంపెనీల ప్రతినిధులు గోపాల కృష్ణ, సురేష్ రెడ్డి, గౌతం రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రవాణా శాఖలో అనేక సంస్కరణలు తీసుకొచ్చిందన్నారు. ఢిల్లీ లాంటి పరిస్థితులు హైదరాబాద్‌కు రాకుండా జీవో నెంబర్ 41 కింద ఈవీ పాలసీ తీసుకొచ్చామని తెలిపారు. ఇప్పటి వరకు 1,59,304 వాహనాలకు గాను 806.35 కోట్ల రూపాయల మేర ఈవీ వాహనాలపై రాయితీ ఇచ్చామని పేర్కొన్నారు. ప్రభుత్వం టాక్స్ రూపంలో 806 కోట్ల రూపాయల నష్టం భరించినప్పటికీ కాలుష్యాన్ని తగ్గించి పర్యావరణాన్ని రక్షించేందుకు ఇది దోహదపడిందన్నారు. విజన్ 2047 నాటికి జీరో ఉద్గారాల లక్ష్యాన్ని సాధించేందుకు తీసుకుంటున్న చర్యలు దేశానికి ఆదర్శంగా నిలుస్తాయని




చెప్పారు. హైదరాబాద్ ఓఆర్ఆర్ వెలుపల పెరుగుతున్న కొత్త కాలనీల దృష్ట్యా జీవో 263 తీసుకొచ్చామని, అందులో భాగంగా 20 వేల ఎలక్ట్రిక్ త్రీ వీలర్ ఆటోలు, 10 వేల సిఎన్‌జి ఆటోలు, 10 వేల ఎల్‌పీజీ ఆటోలు, 25 వేల రెట్రో ఫిటెడ్ ఎలక్ట్రిక్ ఆటోలకు అనుమతి ఇచ్చినట్లు వివరించారు. నగరంలో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగానికి అవసరమైన ఛార్జింగ్ స్టేషన్లు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు. ప్రభుత్వం తీసుకొచ్చిన ఈవీ పాలసీని కంపెనీలు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. జనవరిలో నిర్వహించే రోడ్ సేఫ్టీ కార్యక్రమాలపై అవగాహన కల్పించడంలో కంపెనీలు, డీలర్లు, ఏజెన్సీలు భాగస్వాములు కావాలని కోరారు. స్కూల్ పిల్లలకు రోడ్ సేఫ్టీపై అవగాహన కల్పిస్తున్నామని, దీనిపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించనున్నట్లు తెలిపారు. షోరూములు, పెట్రోల్ బంకులు తదితర ప్రాంతాల్లో ఛార్జింగ్ స్టేషన్ల సంఖ్యను పెంచాలని సూచించారు. నగరంలో మొత్తం 2,800 ఎలక్ట్రిక్ బస్సులు రానుండగా, ఇప్పటికే 700 బస్సులు నడుస్తున్నాయని, ఇటీవల 326 కొత్త రూట్లలో ఆర్టీసీ బస్సులు ప్రారంభించినట్లు వెల్లడించారు. స్క్రాప్ పాలసీ అమల్లోకి తీసుకొచ్చామని, ఆటోమేటిక్ టెస్టింగ్ స్టేషన్ ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. రవాణా శాఖ చెక్ పోస్టులను తొలగించి అనేక సంస్కరణలు చేపట్టామని, ప్రమాదాలను తగ్గించేందుకు ఎన్‌ఫోర్స్‌మెంట్‌ను బలోపేతం చేసినట్లు చెప్పారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఎలక్ట్రిక్ వాహనాలు కొనుగోలు చేసే వారికి కంపెనీలు ఒక మొక్కను అందించాలని సూచించారు. ప్రభుత్వ సంస్థలకు సంబంధించిన వాహనాల్లో 20 శాతం ఈవీ వాహనాలు ఉండేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈవీ కంపెనీలు ప్రభుత్వానికి సహకరించి ప్రజలు ఎలక్ట్రిక్ వాహనాలు వినియోగించేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని మంత్రి కోరారు.

## పంచాయతీ పాలక వర్గానికి ఘన సన్మానం



**సంగారెడ్డి, డిసెంబర్ 19 (జనం సాక్షి) :** మునిపల్లి మండలంలోని చిన్న చెల్మెడ గ్రామ నూతన పంచాయతీ పాలక వర్గానికి కాంగ్రెస్ సీనియర్ నాయకులు రుద్ర కృష్ణ ఘనంగా సన్మానించారు. రెండవ విడత పంచాయతీ ఎన్నికల్లో చిన్న చెల్మెడ గ్రామ సర్పంచ్ ఘన విజయం సాధించడంతో అభ్యర్థి గాయత్రితో పాటు వార్డు సభ్యులను శాలువా, పూల మాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా రుద్రా కృష్ణ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి రుద్ర గాయత్రిని భారీ మెజార్టీతో గెలిపించిన గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సహాయ సహకారాలతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ గాయత్రితో పాటు వార్డ్ మెంబర్లు పాల్గొన్నారు.

# మంత్రి సురేఖను కలిసిన వరంగల్ మండల రేషన్ డీలర్లు



వరంగల్ ఈస్ట్, డిసెంబర్ 19 (జనం సాక్షి) : వరంగల్ నగరంలోని పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలలో పాల్గొనేందుకు వచ్చిన రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను శుక్రవారం వరంగల్ మండల రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు గజ్జ గోవర్ధన్ ఆధ్వర్యంలో స్థానిక ఎన్టీఆర్ నగర్లో కలిశారు. ఈ సందర్భంగా వారు మంత్రిని పూల బోకే ఇచ్చే శాలువాతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలని మంత్రిని వరంగల్ మండల రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు గజ్జ గోవర్ధన్ కోరారు. దీనికి మంత్రి సానుకూలత వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ మండల రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి కుసుమ రాజేందర్, షబ్బీర్, కాసర్ల చంద్రమౌళి, గన్ను పూర్ణచందర్, మాడిశెట్టి చందు కొమురయ్య, అప్పరాజు రాజు తదితరులు పాల్గొన్నారు.

# దేవాదుల కాలువలో దూకి యువకుడు ఆత్మహత్య



జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి): ఇంట్లో గొడవ పడి యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన భూపాలపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని గొల్ల బుద్ధారంలో చోటుచేసుకుంది. భూపాలపల్లి సీఐ నరేష్ కుమార్ తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి. గొల్లబుద్ధారం గ్రామానికి చెందిన సలేంద్ర సృకేష్ (23) అనే యువకుడు నిత్యం మద్యం సేవిస్తూ తరచు ఇంట్లో ఘర్షణ పడుతూ ఉండేవాడు. ఈ క్రమంలో ఈ నెల 18న ఇంట్లో జరిగిన వాగ్వాదం అనంతరం ఇంకోసారి ఇంటికి రాను అంటూ ఇంటి నుంచి బయటకు వెళ్లిపోయిన సలేంద్ర స ృకేష్, అదే రోజు సాయంత్రం సుమారు 5.30 గంటల సమయంలో దేవాదుల కాలువలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని తల్లి సలేంద్ర శ్రీదేవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ నరేష్ కుమార్ తెలిపారు.

# దుస్సా జనార్దన్‌కు మహిళ న్యాయవాదుల మద్దతు



హనుమకొండ ప్రతినిధి డిసెంబర్ 19 (జనం సాక్షి) :రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న దుస్సా జనార్దన్ ప్రచారం లో భాగంగా వరంగల్, హనుమకొండ జిల్లా ల మహిళల న్యాయవాదుల తో శుక్రవారం సమావేశం నిర్వహించారు. మహిళ న్యాయవాదులు నిత్యం వ ృత్తి లో ఎదురయ్యే సదుపాయలు, వసతుల తదితర సమస్యల పరిష్కారం కోసం పలు హామీలు తెలిపారు. తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని మహిళ న్యాయవాదులను కోరారు. అనంతరం మహిళ న్యాయవాదులకు సముచిత ప్రాతినిధ్యం కల్పిస్తూ సర్వోన్నత న్యాయస్థానం సంచలన తీర్పు వెలువరించడం పట్ల వారు హర్షం వ్యక్తం చేసి వారికీ శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో మహిళ న్యాయవాదులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా ఎస్‌పిఎం కలప లారీలు

- పట్టించుకోని యాజమాన్యం, అధికారులు



కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో డిసెంబర్ 19 (జనం సాక్షి) : కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలోని సిర్పూర్ పేపర్ మిల్లుకు ముడి సరుకుతో వస్తున్న లారీలు ప్రమాదకరంగా వస్తున్నాయి. నిబంధనలు పాటించకుండా ఈ విధంగా ఓవర్ లోడ్ తో కలప లారీలు రావడంతో పట్టణ ప్రజలు భయాందోళన చెందుతున్నారు. ఒక్కోసారి కలప దుంగలు లారీల నుండి కింద పడిపోతున్నాయి. పట్టణంలోని రోడ్లు ఇరుకుగా ఉండడంతో సైడ్ల నుంచి వచ్చి వెళ్లి ద్విచక్ర వాహందారులు, పాదచారుల పై ఎక్కడ పడిపోయి, ప్రమాదం ముంచుకొస్తుందోనని పట్టణ ప్రజలు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. సిర్పూర్ నియోజకవర్గం నకు కాగజ్ నగర్ హెడ్ క్వార్టర్ కావడంతో ప్రతినిత్యం ఇటు ఆసిఫాబాద్, బెజ్జూరు, దేహగం , రెబ్బెన, మంచిర్యాల్, మహారాష్ట్ర ప్రాంతాల నుంచి ఎంతో మంది కాగజ్ నగర్ పట్టణానికి వివిధ అవసరంల ద ృష్ట్యా వచ్చి వెళుతుంటారు. శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రకాశం జిల్లా నుంచి కలప లోడుతో వస్తున్న లారీ పైనుంచి ఒక్క సైడుకు ఎడమ వైపుకు ఒరిగిపోయి ఎక్కడ ప్రజలపై పడిపోతాయోనని .. పలువురు ఆందోళన వ్యక్తం చేశారు. కానీ అద ృష్టవశత్తు ఎవరికి ఇలాంటి ప్రమాదం జరగలేదు. మరి ప్రమాదాలు నివారించేందుకు అటు పేపర్ మిల్లు యాజమాన్యం గాని, ఇటు మున్సిపల్, పోలీస్ అధికారులు కానీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల ప్రజలు అభ్యంతర వ్యక్తం చేస్తున్నారు. వెంటనే వివిధ జిల్లా ఉన్నత శాఖ ల అధికారులు ప్రమాదాలను నివారించేందుకు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# కాంగ్రెస్.. చెప్పింది చేసే ప్రభుత్వం

- సన్న బియ్యం కల సాకారం చేసిన సీఎం రేవంత్ రెడ్డి
- రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ
- ఎన్టీఆర్ నగర్‌లో తుఫాన్ బాధితులకు బియ్యం పంపిణీ





వరంగల్ ఈస్ట్, డిసెంబర్ 19 (జనంసాక్షి) : రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదలకు సన్న బియ్యం అందించే కలను సాకారం చేశారని, కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిందే చేస్తుందని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ అన్నారు. శుక్రవారం వరంగల్ నగరంలోని 28వ డివిజన్ ఎన్టీఆర్ నగర్లో మెంత తుఫాన్ బాధితులకు స న్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందరరేగా మంత్రి సురేఖ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఈ ప్రాంతాన్ని సందర్శించిన సమయంలో ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకున్నారన్నారు. తుఫాన్ బాధితులకు రూ. 15 వేల చొప్పున వారి వారి అకౌంట్లోకి వచ్చినట్లు చెప్పారు. ఇంకా రాని వాళ్ళు ఎవరైనా ఉంటే సంబంధిత ఆర్డిఓ, తహసిల్దార్లను సంప్రదించాలన్నారు. తుఫాన్ బాధిత కుటుంబానికి కుటుంబంలో ఉన్న సభ్యుల ప్రకారం ఒక్కొక్కరికి ఆరు కిలోల బియ్యాన్ని అందిస్తున్నారు చెప్పారు. ప్రతి హాస్టల్లో విద్యార్థులకు సన్నబియ్యాన్ని అందిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. అదేవిధంగా విద్యార్థులకు మెనూ ప్రకారం ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందిస్తూ వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకుంటున్నట్లు చెప్పారు. ఏ హాస్టల్లో అయినా సమస్యలుంటే అక్కడున్నటువంటి ఫిర్యాదుల బాక్సో సమస్యలు రాసి అందులో వేస్తే ఆ సమస్యపై సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకుంటారని మంత్రి సురేఖ చెప్పారు. జిల్లా కలెక్టర్ ఎప్పటికప్పుడు హాస్టలను తనిఖీ నిర్వహిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం సన్న బియ్యం ఇవ్వకపోగా డబుల్ పాలిష్ చేసిన బియ్యాన్ని అందించి మోసం చేసింద ని గుర్తు చేశారు. అంతేకాకుండా తుఫాన్ బాధితులకు గతంలో 10వేలు ఇస్తామని చెప్పి ఇవ్వకుండా మోసం చేసినట్లు వివరించారు. ప్రతి నియోజకవర్గానికి వేలాది ఇందిర మ్మ గ ృహాలు మంజూరయ్యాయని, ఏ స్థలం లేకుండా ఉన్నవాళ్లకు కూడా ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని అంశంపై చర్చ జరుగుతున్నట్లు మంత్రి సురేఖ చెప్పారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద, అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి , ఏఎస్పి శుభం ప్రకాష్, ఆర్డీవో సుమ, వరంగల్ మండల తాసిల్దార్ శ్రీకాంత్, వరంగల్ మండల రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు గజ్జ గోవర్ధన్, కార్యదర్శి కుసుమ రాజేందర్, 28వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కురిమిళ్ళ సంపత్, చిట్టి మల్ల రమేష్ బాబు, నవీన్, రానాసింగ్ కృష్ణ, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# హామీలను నెరవేర్చడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

- కరకట్ట నిర్మాణంతో వరద ముంపు నివారణ
- మంత్రి దనసరి అనసూయ సీతక్క



ఏటూరునాగారం, డిసెంబర్ 19(జనంసాక్షి) : ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడమే ప్రజా ప్రభుత్వ ముఖ్య లక్ష్యం అని, భూటారం గ్రామ సమీపంలోని జంపన్న వాగు కరకట్ట నిర్మాణంతో వరద ముంపు నుంచి నివారణ లభిస్తుందని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. శుక్రవారం ఏటూరునాగారం మండలం భూటారం గ్రామంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి లతో కలిసి నీటిపారుదల మరియు ఆయకట్టు అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో 500 మీటర్ల పొడవు తో 195.00 లక్షల రూపాయల నిధులతో నిర్మిస్తున్న జంపన్న వాగు కరకట్ట నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందరరేగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన మాటను హామీలను నెరవేర్చడమే ప్రజా ప్రభుత్వ ముఖ్య లక్ష్యం అని, భూటారం గ్రామానికి సమీప జంపన్న వాగు నుంచి తరచూ వరద ముంపు ఉండేదని గ్రామ ప్రజల ఇబ్బందులను ద ృష్టిలో ఉంచుకొని 1 కోటి 95 లక్షల రూపాయల నిధులతో 500 మీటర్ల పొడవుతో కరకట్ట నిర్మాణం చేయడం జరుగుతుందని అన్నారు. కరకట్ట నిర్మాణంతో గ్రామానికి వరద ముంపు నుంచి విముక్తి కలుగుతుందని, నాణ్యత ప్రమాణా లను అత్యంత పటిష్టంగా కరకట్ట నిర్మాణం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామాలను అభివృద్ధి చేయాలనే ముఖ్య లక్ష్యంతో ప్రభుత్వం అనేక పథకాలను అవలంబిస్తుందని స్థానికంగా ఏమైనా సమస్యలు తలెత్తితే వెంటనే యువకులు తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూటారం ప్రజల వరద ముంపు సమస్యను శాశ్వతంగా పరిష్కరించడం కోసం అనేక విధాలుగా ఆలోచించడం జరిగిందని ప్రజలకు మేలు జరిగే విధంగా గ్రామాన్ని వేరే ప్రాంతానికి తరలించాల్సి వస్తుందా లేక ప్రత్యామ్నా యంగా ఇతర ఆలోచనలు చేసినపుడు గ్రామ సమీప జంపన్న వాగు వరద ఉధ ృతికి తగ్గట్టుగా కరకట్ట నిర్మాణం చేయాలని దానికోసం గ్రామస్తుల సలహాలు సూచనలు మేరకు 500మీటర్ల పొడవుతో కరకట్ట నిర్మాణం చేయాలని నిర్ణయించారని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఇంజినీరింగ్ శాఖ ఎస్సీ ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మైనారిటీ గురుకుల విద్యార్థిని అసియాను మంత్రి సురేఖ అభినందన..



హనుమకొండ ప్రతినిధి డిసెంబర్ 19 (జనం సాక్షి) :తెలంగాణ ప్రభుత్వ మైనారిటీ విద్యా సంస్థలో చదువుతున్న విద్యార్థిని మహమ్మద్ అసియా ఇటీవల చెన్నైలో జరిగిన కరాటే పోటీలో గిన్నిస్ రికార్డు సొంతం చేసుకున్న విషయం తెలియడంతో రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ, తన పర్యటనలో భాగంగా శుక్రవారం సదరు హన్మకొండ మైనారిటీ విద్యా సంస్థకు వెళ్ళి అసియాను అభినందించారు. ఈ సందర్భంగా గిన్నిస్ రికార్డు పత్రాన్ని అసియా, మంత్రి సురేఖకు చూపించి వివరాలు తెలిపారు. తమిళనాడులోని చెన్నై అక్టోబర్ 5వ తారీఖున జరిగిన కరాటే పోటీ ప్రదర్శనలో సుమారు మూడు వేల మంది కరాటే ఛాంపియన్లతో 17 మంది సమన్వయకర్తల మధ్య కేవలం 863 మంది మాత్రమే క్వాలిఫై అయినట్టు తెలిపారు. అయితే, తెలంగాణకు సంబంధించిన అసియా మైనారిటీ గురుకుల విద్యా సంస్థలో చదువుతుండటం విశేషమని మంత్రి సురేఖ అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో మరింత శిఖరాలకు వెళ్లాలని ఆశీర్వదించారు. అందుకోసం ఏమైనా ఇబ్బందులు ఉంటే తమను సంప్రదించాలని మంత్రి సురేఖ ఆమెకు సూచించారు.



# విద్యుద్ఘాతంతో పత్తి దగ్ధం

- రూ.50 వేల నష్టం

చిట్యాల, డిసెంబర్ 19 (జనంసాక్షి): మండలంలోని ఏలేటి రామయ్యపల్లికి చెందిన రైతు పల్లెవేన రమేష్ ఇంటి వరండ ప్రాంగణంలో విద్యుద్ఘాతంతో పత్తి, వడ్లు, దగ్ధమై కాలిపోయాయి. దీంతో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది, గ్రామస్తుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. తన కూతురును గురువారం తల్లిదండ్రులు హాస్పిటల్కు తీసుకెళ్లగా, ఇంట్లో ఎవరు లేని సమయంలో శుక్రవారం తెల్లవారుజామున గృహ విద్యుత్తు వైరు ప్రమాదవశాత్తు మంటలు లేచి ఇంటి వరండాలో ఉన్న ఐదు క్వింటాల పత్తి, నాలుగు బస్తాల వడ్లు దద్ధమై, రూ 50వేల నష్టం జరిగినట్లు బాధిత రైతు రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు స్పందించి వెంటనే తమ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు.కాగా సంఘటన స్థలాన్ని స్థానిక సర్పంచ్ కొడారీ అశోక్ సందర్శించారు. రైతు కుటుంబాన్ని ప్రభుత్వం సహాయం అందించేలా కృషి చేస్తానని తెలిపారు.

# ధర్మ ప్రచార రథానికి ప్రత్యేక పూజలు



జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి): ధర్మ ప్రచారంలో భాగంగా రెండు తెలుగు రాష్ట్రాల్లో యాదగిరి గుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి కల్యాణ మహోత్సవం నిర్వహిస్తున్న సందరరేగా మొట్టమొదటిసారిగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు విచ్చేసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి ధర్మ ప్రచార రథానికి ఐడిఓసి కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ స్వాగతం పలికి శ్రీ యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. రథం ముందు కొబ్బరికాయ కొట్టి ధర్మ ప్రచారాన్ని ప్రారంభించారు. శనివారం జిల్లా కేంద్రంలోని సుభాష్ కాలనీ రామాలయంలో నిర్వహించే శ్రీ యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ధర్మ ప్రచారంలో భాగంగా శ్రీ యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి రథం మొట్ట మొదటిసారి భూపాలపల్లి జిల్లాకు రావడం చాలా సంతోషమైన విషయం అని ధర్మ ప్రచారం ద్వారా ప్రజల్లో ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందుతుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డీవో రవి, కార్యాలయ ఏవో మురలీధర్ రావు, సింగరేణి జిఎం రాజేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చెన్నూరు అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

- రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద
- 20 లక్షల నిధులతో అంబేద్కర్ భవనం ప్రారంభం



చెన్నూర్, డిసెంబర్ 19 (జనంసాక్షి) : చెన్నూరు నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖామంత్రి గడ్డం వివేకానంద అన్నారు. శుక్రవారం జిల్లాలోని చెన్నూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ కమ్యూనిటీ భవన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, అధికారులతో కలిసి హాజరై కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించారు. ఈ సందరరేగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ చెన్నూర్ నియోజకవర్గ అభివ ృద్ధి కోసం ప్రభుత్వం క ృషి చేస్తుందని, ఇందులో భాగంగా చెన్నూర్ మండల కేంద్రంలో 20 లక్షల రూపాయల డి ఎం ఎఫ్ టి నిధులతో కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపట్టడం జరిగిందని, భవనం మరింత విస్తరించేందుకు అదనంగా మరో 20 లక్షల రూపాయలను మంజూరు చేసి అభివ ృద్ధి చేసే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కమ్యూనిటీ భవనాన్ని దళిత సంఘాలు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, నిర్దేశిత నిబంధనలతో భవన నిర్వహణ కొరకు కమిటీ ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ఇదే తరహాలో భీమారం మండలంలో 25 లక్షల రూపాయలతో నేతకాని భవనం, జైపూర్ మండలంలో 25 లక్షల రూపాయల వ్యయంతో జగ్జీవన్ రామ్ భవనం, చెన్నూర్ మండలంలో 25 లక్షల రూపాయల వ్యయంతో ముదిరాజ్ భవనం ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవడంతో పాటు ఆయా భవనాలకు బాదనపునిధలు మంజూరు చేసేందుకు క ృషి చేస్తామని తెలిపారు. కమ్యూనిటీ భవన నిర్మాణం కొరకు భూమి కలిగి ఉన్నట్లయితే ప్రభుత్వం తరపున భవన నిర్మాణానికి చేయూత ఇస్తామని తెలిపారు. చెన్నూర్ నియోజకవర్గంలో 15 కోట్ల రూపాయలతో సిసి రోడ్లు, మురుగు కాలువల నిర్మాణాలు చేపట్టడం జరిగిందని, వచ్చే విడతలో 70/80 కోట్ల రూపాయలు మంజూరు చేసి అభివృద్ధి చేసేందుకు క ృషి చేస్తామని తెలిపారు. ప్రజలకు తాగునీటి కొరకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అమృత్ పథకం ద్వారా నీటి ట్యాంకులు, పైప్ లైన్లు ఏర్పాటు చేసి నిరంతరం త్రాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. చెన్నూరు ప్రాంతంలో 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణాన్ని చేపట్టడం జరుగుతుందని, మే నెల వరకు ఆసుపత్రి భవన నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు, ఆసుపత్రిలో తగినంత సిబ్బంది నియామకానికి చర్యలు చేపడుతున్నామని తెలిపారు. అనంతరం 9 కోట్ల 55 లక్షల రూపాయల టియుఎఫ్ఐడిసి నిధులతో చేపట్టిన సమీక ృత కూరగాయల మార్కెట్ ను ప్రారంభించారు. ప్రజలందరికీ ఒకే చోట కూరగాయలు, మాంసపు ఉత్పత్తులు అందుబాటులో ఉంచేందుకు సమీక ృత మార్కెట్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, మాంసకు ఉత్పత్తులకు సంబంధించి మార్కెట్లో నెలకొన్న సాంకేతిక సమస్యలను త్వరలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. చెన్నూరు మండల కేంద్రంలోని 50 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని మాత శిశు ఆసుపత్రిగా మార్చేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. చెన్నూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేసి కిడ్నీ బాధితులకు సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. అమ ృత్ పథకం క్రింద చెన్నూర్ మున్సిపాలిటీలో 30 కోట్ల రూపాయలు, క్యాతనపల్లి మున్సిపాలిటీలో 40 కోట్ల రూపాయలు, మందమర్రి మున్సిపాలిటీలో 30 కోట్ల రూపాయలతో ప్రజలకు తాగునీటిని అందించేందుకు క ృషి చేస్తున్నామని తెలిపారు. చెన్నూర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో పూర్తి స్థాయిలో అభివ ృద్ధి చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంబేద్కర్ భవనాన్ని ప్రజలు బహుళ ప్రయోజనాల కోసం వినియోగించుకోవచ్చని, ఈ భవనంలో గ్రంథాలయ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సమీక ృత కూరగాయల మార్కెట్ ఏర్పాటు ద్వారా వీధి వ్యాపారులకు ఒక ఫ్లాట్ ఫాం ఏర్పాటుచేసి ఒకే చోట ప్రజలందరికీ కూరగాయలు, మాంసపు ఉత్పత్తులు అందుబాటులో ఉంచడం జరుగుతుందని, సమీక ృత మార్కెట్ లో సామూహిక సౌచాలయాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అమ ృత్ పథకంలో భాగంగా పైప్ లైన్లు, 3 నీటి ట్యాంకుల నిర్మాణం చేపట్టడం జరిగిందని తెలిపారు. పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణంలో భాగంగా గ్రౌండ్ ఫ్లోర్ పూర్తి చేయడం జరిగిందని, ఫస్ట్ ఫ్లోర్ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటా మని తెలిపారు. ఈ ప్రాంతంలో విద్య, వైద్య రంగాల అభివ ృద్ధితో పాటు ప్రజల సౌకర్యార్థం అంతర్గత రహదారులు, మురుగు కాలువల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని ప్రభుత్వ ఆసుపత్రులలో అవసరమైన వైద్యాధికారులు, సిబ్బందిని నియమించి ప్రజలకు వైద్య సేవలు అందించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం చెన్నూర్ పట్టణం లోని మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించి మున్సిపాలిటీ పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులపై మున్సిపల్ కమిషనర్ మురలీకృష్ణతో సమీక్షించి పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, చెన్నూర్ తహసిల్దార్ మల్లికార్జున్, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
శనివారం
20 డిసెంబర్ 2025

# గిరిజనులు, ఆదివాసీలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోంది

- వారిని మభ్య పెట్టి సీతక్క, రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చారు
- నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం మోసాలే నేడు కాంగ్రెస్ కొనసాగింపు
- గిరిజన కార్పొరేషన్ లో 30 ఏళ్లుగా రిక్రూటమెంట్లు లేవు
- జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రెస్‌మీట్‌లో వెల్లడి



**భద్రాచలం, డిసెంబర్ 19 (జనం సాక్షి) :** గిరిజనులు, ఆదివాసీలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని జాగృతి జనం బాట కార్యక్రమంలో భాగంగా భద్రాచలం వచ్చిన జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తొలుత శ్రీ సీతారామచంద్రస్వామిని దర్శించుకున్న అనంతరం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో అన్నారు. గొత్తి కోయ గూడెంలో 72 ఆదివాసీ కుటుంబాలను రోడ్డున పడేశారని, వాళ్లకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వాలని, లేదంటే రాష్ట్రపతికి ఫిర్యాదు చేస్తామన్నారు. ఏపీలో కలిపిన ఐదు గ్రామాలను తిరిగి తెలంగాణలో విలీనం చేయాలని, అందుకోసం బీజేపీ నేతలు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహకరించాలన్నారు. ఓసీ-2 మైన్ ను ప్రైవేట్ పరం చేసే కుట్రను అడ్డుకుంతామన్నారు. సింగరేణి కార్మికుల సమస్యపై జాగృతి నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. భద్రాద్రి రామాలయానికి రేవంత్ ఇస్తానన్న నిధులు వెంటనే విడుదల చేయాలని, కొత్తగూడెంలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కోసం మంత్రులు కృషి చేయాలన్నారు. జాగృతి సంస్థ 19 ఏళ్లుగా ప్రజల కోసం పనిచేస్తున్న విషయం తెలిసిందేనని, తెలంగాణ వ్యాప్తంగా ప్రజల సమస్యలు తెలుసుకోటానికి జనం బాట కార్యక్రమం పెట్టుకున్నామన్నారు. అన్ని జిల్లాలో రెండు రోజుల పాటు పర్యటన చేస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటున్నామని, వచ్చి పోయామా అన్నట్లు కాకుండా ముందే మా టీమ్ సమస్యలను గుర్తిస్తోందన్నారు.బిదాని గురించి జనం బాట పర్యటనలో తెలుసుకొని సావధానంగా వాటి పరిష్కారానికి కూడా పోరాటం చేస్తున్నామన్నారు. ఇప్పటి వరకు 13 జిల్లాలు పర్యటించామని, 14 వ జిల్లాగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వచ్చామన్నారు. భద్రాద్రి కొత్తగూడెం అనగానే చాలా కంపెనీలు, సింగరేణి సంస్థతో ఎంతో అభివృద్ధి చెందిందని భావిస్తామని, వాళ్లకు హైదరాబాద్ వచ్చే అవసరమే ఉండదని మేము అనుకుంటున్నామన్నారు. ఈ విషయం కొత్తగూడెం ప్రజలు కూడా చాలా గర్వంగా చెప్పుకునే వాళ్లని గుర్తు చేశారు. కానీ అదంతా గతం, ఇప్పుడు పరిస్థితి మారిందని, ఈ ప్రాంతంలో ట్రైబల్స్ పాపులేషన్ చాలా ఎక్కువగా ఉంటుందన్నారు. గిరిజనులకే ఎంపీ, ఎమ్మెల్యే, మున్సిపల్, పంచాయితీ సీట్లు ఎక్కువగా ఉన్నాయని, మొన్నటి పంచాయితీ ఎన్నికల్లో బీసీలకు జీరో శాతం రిజర్వేషన్లు అంటే ఇక్కడ ఎంత ట్రైబల్ జనాభా ఉంటుందో అర్థం చేసుకోవచ్చన్నారు. కానీ గిరిజన కార్పొరేషన్ మాత్రం నిర్వీర్యం చేశారని, గత 30 ఏళ్లుగా ఒక్కరిని కూడా రిక్రూట్ చేసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఏ విధంగా మోసం చేసిందో దాన్ని కాంగ్రెస్ కొనసాగిస్తోందన్నారు. గిరిజనుల అభివృద్ధి కోసం కార్పొరేషన్ కు కనీసం ఒక్క పైసా కూడా ఇవ్వలేదని, ఈ భూమి మూలవాసులకు ఒక్క మంచి అయిన చేశామా అన్నది ప్రభుత్వాలు ఆలోచించుకోవాలన్నారు. ఆదివాసీలు, గిరిజనుల కోసం ప్రత్యేకంగా బీఈడీ కాలేజ్ ఉంది, కానీ వాళ్ల కోసం ఒక్క ట్రైబల్ డీఎస్సీ కూడా వేయలేదని, గిరిజనులంటే ఈ ప్రభుత్వాలకు ఎంత నిర్లక్ష్యమో గుత్తి కోయ తాండా వాసులను చూస్తే తెలుస్తుందన్నారు. సింగరేణి గనుల విస్తరణ కోసం గుత్తి కోయ తాండా మొత్తాన్ని తీసేశారని, దాదాపు 70 కుటుంబాలకు లక్ష రూపాయలు చేతిలో పెట్టి వాళ్లను పంపించేశారన్నారు. అసలు సింగరేణి ఎకరం భూసేకరణ చేసిన సరే పర్మినెంట్ ఉద్యోగం ఇవ్వాలి, కానీ వారు గిరిజనులు అడగలేరని వారికి కేవలం లక్ష రూపాయలు ఇచ్చి చేతులు దులుపుకున్నారున్నారు. గిరిజనులు, ఆదివాసీలను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వానికి శ్రద్ధ లేదన్నారు. మణుగూరు థర్మల్ పవర్ స్టేషన్ కారణంగా భూమి కోల్పోయిన వారికి ఎందుకు ఉద్యోగాలు ఇవ్వలేదని ప్రశ్నించారు. జల్, జమీన్, జంగల్ అని పోరాడిన గిరిజన, ఆదివాసీలను పట్టించుకోకపోవటం దారుణమని, వాళ్ల తరఫున జాగృతి ముందుండి పోరాటం చేస్తుందన్నారు. గిరిజనులకు, ఆదివాసీలకు రిజర్వేషన్లు ఉన్నాయని చాలా మంది అంటుంటారు, కానీ రిజర్వేషన్ల ఉద్యోగాలు సాధించే విద్యార్హత, స్కిల్స్ వాళ్లకు నేర్పించమా..? గుత్తికోయ తాండా ప్రజలకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వాల్సిందేనన్నారు. లేదంటే హైదరాబాద్ లోనే ఉన్న రాష్ట్రపతి ని కలిసి వారి సమస్యను వివరిస్తామన్నారు. కొత్తగూడెంలో ఉన్న ఐటీడీఏ కు నిధులు రావటం లేదు. ఆదివాసీలు, గిరిజనులను రేవంత్ రెడ్డి, సీతక్క మభ్య పెట్టి అధికారంలోకి వచ్చారు. ముఖ్యమంత్రి మాట్లాడితే శ్వేత పత్రం అంటారు, గిరిజనుల అభివృద్ధిపై శ్వేత పత్రం విడుదల చేయాలి. గిరిజనుల విద్య, వారిని ఎంపావర్ చేసేందుకు ఏం చర్యలు తీసుకున్నారో చెప్పాలని, ఒక్క గిరిజనుడినైనా బిజినెస్ మెన్ గా తీర్చిదిద్దారా అని అడుగుతున్నానని, గిరిజనుల విషయంలో సింగరేణి కూడా సానుకూలంగా స్పందించాలని కోరుతున్నమన్నారు. బొగ్గుగనులకు పుట్టినిల్లు ఇల్లందు అలాంటి ఇల్లందులో మైన్ లను మూసేస్తున్నారు. ఇల్లందు కళ లేకుండా చేస్తున్నారని అది ఏ ప్రభుత్వం చేసిన అన్యాయమేనన్నారు. నాగాల్ మీర్ దర్గా కు అందరూ నాయకులు వచ్చి ఆశీర్వాదాలు తీసుకున్నారు. కానీ అక్కడ కనీసం వాటర్ సౌకర్యం కూడా లేదని, వెంటనే నీళ్ల సౌకర్యం కల్పించాలన్నారు.

## చేనేత కార్మికుల నైపుణ్యాన్ని అభినందించిన రాష్ట్రపతి సెక్రటరీ



**భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 19 (జనం సాక్షి) :** రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సెక్రటరీ దీప్తి ఉమాశంకర్ ఐఏఎస్ శుక్రవారం భూదాన్ పోచంపల్లి ని సందర్శించారు. ఈ సందర్భంగా పోచంపల్లి టూరిజం పార్క్‌ను ఆమె పరిశీలించారు. ఇక్కత్ చేనేత చీరల తయారీ ప్రక్రియను సమగ్రంగా తిలకించారు. పట్టు చీరలు నెయ్యడం, రంగుల సమ్మేళనం, డిజైన్ల తయారీ వంటి అంశాలపై కార్మికులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. చేనేత కార్మికుల నైపుణ్యాన్ని ఆమె అభినందిస్తూ, పోచంపల్లి ఇక్కత్ చీరలకు ఉన్న అంతర్జాతీయ గుర్తింపు మరింత విస్తరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు, చేనేత సహకార సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలి

- కలెక్టర్ హనుమంతరావు



**రామన్నపేట, డిసెంబర్ 19 (జనంసాక్షి) :** ధాన్యం కొనుగోలు ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. శుక్రవారం రామన్నపేట మండలం తుమ్మల గూడెం గ్రామంలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కొనుగోలు కేంద్రంలో ఉన్న ధాన్యాన్ని పరిశీలించి కొనుగోలు ఎందుకు ఇంత ఆలస్యం అయిందని, ఇప్పటికే రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో పూర్తి చేసి ఉండాలి కదా అని... ఆలస్యం చేయకుండా వెంటనే కాంటా వేసి కొనుగోలు పూర్తి చేయాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలన్నారు. ఇప్పటి వరకు కొనుగోలు చేసినంత వరకు టాబ్ ఎంట్రీ పూర్తి చేశారా అని అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ ఉండకుండా ఎప్పటికపుడు ట్యాబ్ ఎంట్రీలు పూర్తి చేయాలన్నారు.ట్యాబ్ ఎంట్రీలు పూర్తయిన రైతుల అకౌంట్ లలో డబ్బులు జమ అయ్యాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం మెచ్చిన జిల్లా ఏజెన్సీ ఆసుపత్రి సేవలు



**భద్రాద్రి కొత్తగూడెం, డిసెంబర్ 19 (జనం సాక్షి) :** భద్రాద్రి జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల్లో టీవీవీపీ ఆసుపత్రులలో అద్భుతమైన సేవలు అందిస్తున్నారని, సిబ్బంది చాలా అంకిత భావం తో మెరుగైన పనితీరు కనబరిచి, ఇతర జిల్లాలకి స్ఫూర్తి దాయకంగా సేవలు అందిస్తున్నారని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజా నర్సింహా భద్రాద్రి జిల్లా టీవీవీపీ ఆసుపత్రుల పనితీరు పై ప్రశంసలు కురిపించారు. డీ సి హెచ్ ఎస్ డా రవి బాబు తో పాటు చర్ల, మణుగూర్, భద్రాచలం, ఎల్లందు , అశ్వారావుపేట ఆసుపత్రుల సిబ్బంది ని సచివాలయానికి ఆహ్వానించి హెల్త్ సెక్రటరీ క్రిస్టినా తో కలిసి జ్ఞాపికలు అందించి అభినందనలు తెలియజేశారు. చర్ల లాంటి మారుమూల ప్రాంతంలో లో సైతం అందుబాటులో ఉన్న వసతులతో మెరుగైన వైద్యం అందిస్తున్నారని, చర్ల స్ఫూర్తితో ఇతర జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల్లో సైతం ఇదే తరహా వైద్య సేవలు అందుబాటులోకి తీసుకోనిరావడానికి తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఇటీవల చర్ల ఆసుపత్రిలో లో వైద్య సదుపాయాల పై జాతీయ పత్రికలో ప్రధాన శీర్షికల్లో ప్రచురించిన వార్తల ఆధారంగా మంత్రి భద్రాద్రి ఏజెన్సీ లోని ఆసుపత్రుల సేవలపై స్పందించారు. ఆసుపత్రుల సూపరింటెండ్లు వారి సిబ్బంది చాలా కష్టపడి నిబద్ధతతో పనిచేస్తున్నారని, జిల్లాలోని నలుమూలల ఆసుపత్రుల బాగా అభివృద్ధి చెందాయని, నాణ్యమైన వైద్య సేవలు అందుతున్నాయని ఆయన తెలిపారు. ఏజెన్సీ ప్రాంతం అయినప్పటికీ ఎన్నో సవాళ్లని ఎదుర్కొని జిల్లా లోని అన్ని ఆసుపత్రులను ప్రైవేట్ ఆసుపత్రులకు దీటుగా సేవలు అందించే దిశగా కృషి చేసి ప్రభుత్వ ఆసుపత్రుల పై ప్రజలకి నమ్మకం కలిగేలా చేసిన జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ జి రవి బాబు ని ప్రత్యేకంగా అభినందించారు.

# మొబైల్ యాప్‌తో యూరియా బుకింగ్

- ఏఓ శ్రావణ కుమారి



**చింతపల్లి, డిసెంబర్ 19 (జనం సాక్షి) :** మొబైల్ యాప్ ద్వారా యూరియా బుకింగ్ చేసుకోవచ్చని మండల వ్యవసాయ అధికారిణి శ్రావణ కుమారి తెలిపారు. శుక్రవారం ఆమె ఒక ప్రకటనను విడుదల చేశారు.యూరియా కోసం రైతులు ఎరువుల దుకాణల వద్ద బారులు తీరాల్సిన అవసరం లేకుండా. రైతులు వారికి అవసరం అయిన యూరియాను నేటి నుండి నుంచి ఆన్లైన్ యాప్ ద్వారా బుక్ చేసుకొని తీసుకోవచ్చని తెలిపారు. రైతులు వారికి ఉన్న సాగుభూమి ప్రకారం యూరియా తీసుకునే వేసులు బాటు కలిపిస్తుందన్నారు..కౌలు రైతులు భూమి యజమాని వివరాలు నమోదు చేసి తద్వారా యూరియా పొందవచ్చున్నారు.రైతులు తమ ఇంటి నుంచే మొబైల్ లో యాప్ ద్వారా తమకు కావలసిన యూరియా ను బుక్ చేసుకోని రైతులు యాప్ లో తమకు నచ్చిన డీలర్ ని ఎంచుకుని బుక్ చేసుకునే అవకాశం ఇచ్చిందన్నారు.. బుక్ చేసుకున్న తర్వాత బుకింగ్ ఐడి వస్తుందని ఐడి తో పాటు, రైతు పాసుబుక్, ఆధార్ తీసుకుని బుక్ చేసుకున్న డీలర్ దగ్గరకు వెళ్లి యూరియా తీసుకోవచ్చని తెలిపారు. మొబైల్ లో ప్లే స్టోర్ నుంచి యూరియా యాప్ ని డౌన్లోడ్ చేసుకోవాలి. యాప్ లో రైతు పాసుబుక్ నంబర్ నమోదు చేస్తే ఆధార్ లింక్ ఉన్న మొబైల్ నంబర్ కి ఓటిపి వస్తుంది.దీనిని నమోదు చేసిన తర్వాత రైతుల భూమి విస్తీర్ణం, పంటల సాగు వివరాల ఆధారంగా ఎన్ని బస్తాల యూరియా బుక్ చేసుకోవచ్చు అనేది కనిపిస్తుందన్నారు. యూరియా బుకింగ్ లో ఏమైనా సమస్యలు ఉన్నా, సందేహాలు ఉన్నా స్థానిక వ్యవసాయ అధికారులను సంప్రదించవచ్చుని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ప్రకటనో కోరారు.

## 21న జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి



**దేవరకొండ, డిసెంబర్ 19 (జనంసాక్షి) :** దేవరకొండ కోర్టు ఆవరణలో ఈ నెల 21న జరగనున్న జాతీయ మెగా లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని దేవరకొండ సీనియర్ సివిల్ జడ్జి కమ్, మండల న్యాయ సేవ సంస్థ అధికారి సంస్థ చైర్మన్ కే అనిత అన్నారు. శుక్రవారం తన కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ జాతీయ మెగా లోక్ అదాలత్ ద్వారా త్వరితగతిన, ఇరువైపులా సమ్మతితో సమస్యలను పరిష్కరించుకునే అవకాశం అందుబాటులో ఉందన్నారు. రాజీ చేసుకునే అవకాశమున్న వివిధ రకాల క్రిమినల్, కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదాలు, ఆస్తి విభజన కేసులు, వైవాహిక జీవితం, కుటుంబ సమస్యలకు సంబంధించిన కేసులు, డ్రంకన్ డ్రైవ్, మోటారు వాహన చట్టం ఉల్లంఘనలు, చెక్ బౌన్స్ కేసులు, బ్యాంక్ రికవరీ, విద్యుత్ చౌర్యం తదితర కేసులు పరిష్కరించుకోవచ్చని వెల్లడించారు. కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బును వృథా చేసుకోవద్దని సూచించారు. న్యాయశాఖ అందిస్తున్న ఈ అవకాశాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని కోరారు. ఏ కార్యక్రమంలో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ పి. స్నేహ, ఏ పి పి లు, బార్ అధ్యక్షులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, కోర్టు పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా 3వ జోష్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం



**శామీర్‌పేట్, డిసెంబర్ 19 (జనంసాక్షి) :** తెలంగాణ మైనరిటీ బాలుర పాఠశాల ప్రిన్సిపల్ ఎం.కృష్ణ అధ్యక్షతన జగన్ గూడలో 3వ జోష్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా స్థాయి క్రీడల పోటీలు ఘనంగా ప్రారంభం అయ్యాయి.ఈ కార్యక్రమంలో భాగంగా మొదట ముఖ్య అతిథులు జ్యోతి ప్రజ్వలన, జాతీయ జెండావిష్కరణ, క్రీడాజ్యోతి వెలిగించారు. అన్ని పాఠశాలల విద్యార్థులు మార్చ్ ఫాస్ట్ ద్వారా అతిథులకు గౌరవ వందనం సమర్పించారు.పాఠశాల ప్రిన్సిపల్ ఎం. కృష్ణ అధ్యక్షతన జరిగిన ప్రారంభ వేడుకకు ముఖ్య అతిథులుగా జిల్లా మైనరిటీ సంక్షేమ అధికారి కాంతమ్మ, మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మల పల్లి నర్సింలు యాదవ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మూడు చింతలపల్లి మున్సి పల్ చైర్మన్ పవన్ కుమార్, టిమ్రీస్ స్పోర్ట్స్ ఆఫీసర్ సోమేశ్వర్ లు పాల్గొనగా అతిథులను సత్కరించారు. అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ఖుల్సియా హుస్సేన్, షీ టీం అస్మా, అంజూమ్,డి ఈ స్ఫూర్తి, 12 పాఠశాలల ప్రిన్సిపల్స్, పి ఈ టి లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ముస్లిం మహిళ లోకానికి బహిరంగ క్షమాపణ చెప్పాలి

- బీహార్ సిఎం నితీష్ కుమార్ పై కేసు నమోదు చేయాలి



**హుజూర్‌నగర్, డిసెంబర్ 19 (జనంసాక్షి) :** ముస్లిం మహిళ లోకానికి బీహార్ సిఎం నితీష్ కుమార్ బహిరంగ క్షమాపణ చెప్పాలని శుక్రవారం ముస్లిం సోదరులు హుజూర్ నగర్ పోలీస్ స్టేషన్ వద్ద ఆందోళన చేశారు. ఈ సందర్భంగా పలువురు ముస్లిం మైనార్టీ రాష్ట్ర నాయకులు ఎండి.అజీజ్ పాషా, ఎంఏ అబ్దుల్ మజీద్, ఎస్.కె మన్సూర్ అలీలు మాట్లాడుతూ రాజ్యాంగబద్ధమైన బీహార్ రాష్ట్ర ముఖ్యమంత్రి పదవిలో ఉన్న నితీష్ కుమార్ ఈనెల 15 తేదీన బీహార్ రాష్ట్రం పాట్నాలో ఆయుష్ డాక్టర్ నియామక పత్రాలు అందజేయు ప్రభుత్వ కార్యక్రమంలో ఒక యువ ముస్లిం మహిళ డాక్టర్ నకాబ్,హిజాబ్ ను ముఖ్యమంత్రి లాగే ప్రయత్నిస్తూ హిజాబ్ ను కిందికి లాగాడని, ఒక ముస్లిం మహిళను కించపరిచి హేళన చేసినాడని వారు ఆరోపించారు. భారత రాజ్యాంగంలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలోని ఆర్టికల్ 29 ని మైమరచి కావాలని దురుద్దేశంతో ఇట్టి చర్యలకు పాల్పడి ముస్లిం మహిళా సమాజాన్ని కించపరిచిన సీఎం నితీష్ కుమార్ పై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకొని కేసు నమోదు చేయాలని, అలాగే ముస్లిం మహిళా లోకానికి బహిరంగ క్షమాపణ చెప్పాలన్నారు. అనంతరం ముస్లిం సోదరులు స్టేషన్ హౌస్ ఆఫీసర్ సురేష్ కుమార్ కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు అబ్దుల్ ఖాదర్ సాబ్, రహీం భాయ్, జాకీర్ భాయ్, సిరాజ్, నాగుల్ మీరా, ఖయ్యూం ఇబ్రహీం, సోహెల్, ఖాదర్ భాయ్, రషీద్ భాయ్, రియాజ్, జానీ భాయ్, చోట షఫీ, జానీ మియా, ఇమ్రాన్, అలీ, లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటు వేయలేదన్న కోపంతో యువకుడిపై దాడి

- మండలంలో ఓటమిని జీర్ణించుకోలేక సీపీఐ నాయకుల దౌర్జన్యం
- సాటివారిగూడెం ఎస్సి కాలనీ లో కలకలం



**భద్రాద్రి కొత్తగూడెం, డిసెంబర్ 19 (జనం సాక్షి) :** గ్రామీణ ఎన్నికల అనంతరం ఓటమిని జీర్ణించుకోలేక సీపీఐ నాయకులు హింసాత్మక ప్రవర్తనకు పాల్పడ్డారన్న ఆరోపణలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, లక్ష్మీదేవిపల్లి మండలంలో ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే మండలంలో సాటివారిగూడెం గ్రామ పంచాయతీలో కలకలం జరిగింది. సాటివారిగూడెం గ్రామ పంచాయతీ 1వ వార్డులో సీపీఐ తరపున పోటీ చేసి ఓడిపోయిన అభ్యర్థి ఇసుక మాఫియా కింగ్‌గా పేరున్న పుట్టి రవి అనే వ్యక్తి జరిగిన గ్రామీణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపునకు కారణం అయినందుకు ఓ యువకుడిపై దాడికి పాల్పడినట్లుగా బాధితుడు ఆరోపించాడు. ఈ దాడిలో యువకుడి తలపై బలమైన గాయమై తీవ్ర రక్తస్రావం జరిగింది. స్థానికులు వెంటనే స్పందించి అడ్డుకోకపోతే ప్రాణనష్టం జరిగేదని బాధిత కుటుంబ సభ్యులు చెబుతున్నారు. అయితే ఈ ఘటనను రాజకీయ గొడవగా చిత్రీకరించేందుకు సీపీఐ నాయకులు ప్రయత్నాలు చేస్తున్నారని గ్రామంలో చర్చ సాగుతోంది. ఇదే ఘటనలో పృధ్వి రాజ్, ఇలాయ్ రాజ్ తదితరులు కూడా దాడిలో పాల్గొన్నట్లు బాధితుడు పేర్కొన్నాడు. అంతేకాకుండా బాధితుడి ఇంట్లో ఉన్న మహిళలపై అసభ్యకర వ్యాఖ్యలు చేసి బెదిరింపులకు పాల్పడ్డారని ఆరోపణలు ఉన్నాయి. ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకున్నందుకే దాడులు జరగడం ప్రజాస్వామ్య వ్యవస్థకు మచ్చగా మారిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితుడికి రక్షణ కల్పించాలని ప్రజలు పోలీసులను కోరుతున్నారు. ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు బాధితుడు తెలిపాడు. అధికారులు స్పందించి సమగ్ర విచారణ చేపట్టాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయమై లక్ష్మీదేవి పల్లి ఎస్ఐ రమణారెడ్డిని సంప్రదించగా విచారించి తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## నారాయణగిరి పటేల్ ఆగ్రో ప్రాడక్ట్స్ ఫ్యాక్టరీలో అగ్ని ప్రమాదం



**భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 19 (జనం సాక్షి) :** పట్టణ కేంద్రంలోని నారాయణగిరి పటేల్ ఆగ్రో ప్రొడక్ట్స్ ప్లైవుడ్ ఫ్యాక్టరీలో గురువారం అర్ధరాత్రి అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం అర్ధరాత్రి సమయంలో ఫ్యాక్టరీలో మంటలు చెలరేగినట్లు గమనించిన వలస కార్మికులు వెంటనే యజమానికి సమాచారం అందించారు. యజమాని అగ్నిమాపక సిబ్బందికి సమాచారమివ్వడంతో వారు సంఘటనా స్థలానికి చేరుకుని ఉదయం వరకు మంటలను అదుపులోకి తెచ్చారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని సమాచారం. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.






## తొలిరోజే 70వేల బుకింగ్స్

### 'సియారా'కు కారుకు ఫుల్ డిమాండ్!

**న్యూఢిల్లీ:**సరికొత్తగా ప్రవేశపెడుతున్న ప్రీమియం మిడ్ ఎస్‌యూవి 'సియెరా'కి గణనీయంగా ఆదరణ లభిస్తున్నట్లు టాటా ప్యాసింజర్ ఎలక్ట్రిక్ మొబిలిటీ చీఫ్ కమర్షియల్ ఆఫీసర్ వివేక్ శ్రీవత్స తెలిపారు.అధికారికంగా బుకింగ్స్ ప్రారంభించిన తొలి రోజునే 24 గంటల్లో ఏకంగా 70,000 పైగా ఆర్డర్లు వచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. అదనంగా 1.35 లక్షల మంది కస్టమర్లు బుకింగ్ ప్రక్రియలో భాగంగా తమకు నచ్చిన కాన్ఫిగరేషన్ వివరాలను అందించినట్లు వివరించారు. మరింత విశాలంగా, విలాసవంతంగా, సౌకర్యవంతంగా లేటెస్ట్ సియెరాను తీర్చిదిద్దినట్లు ఆయన తెలిపారు.మార్కెట్లో లాంచ్ అయిన టాటా సియెర్రా ప్రారంభ ధర రూ. 11.49 లక్షలు (ఎక్స్-షోరూమ్). ఇది నాలుగు వేరియంట్లు, మూడు పవర్ ట్రెయిన్ ఆప్షన్లు, ఆరు కలర్ స్కీంలలో లభిస్తుంది. వాహన కొనుగోలు కోసం డిసెంబర్ 16 నుంచి బుకింగ్స్ ప్రారంభమ్యాయి. కొత్త ఏడాది జనవరి 15 నుంచి డెలివ రీలు ప్రారంభమవుతాయి.సియెర్రా క్యాబిన్ కర్వ్ మాదిరిగానే ఉంటున్న ప్పటికీ టాటా డిజైన్ లాంగ్వేజ్‌కు ట్రిపుల్-స్క్రీన్ లేఅవుట్, సౌండ్ బార్‌తో 12-స్పీకర్ జేబీఎల్ సౌండ్ సిస్టమ్, హెచ్‌యూడీ, సెంటర్ కన్సోల్ వంటి వాటిలో కొత్తదనాన్ని జోడిస్తుంది. డ్యూయల్-జోన్ క్లైమేట్ కంట్రోల్, కనెక్టెడ్ కార్ టెక్నాలజీ, లెవల్ 2 ఒఅయా, 360-డిగ్రీల కెమెరా, పవర్డ్, వెంటిలేటెడ్ ఫ్రంట్ సీట్లు ఉన్నాయి. ఐకానిక్ ఆల్పైన్ పైకప్పును ఆధునిక కాలానికి అనుగుణంగా మార్పు చేశారు. సన్ రూఫ్ కాస్త విశాలంగా ఇచ్చారు.వాహనం అన్ని వెర్షన్లలో ఆరు ఎయిర్ బ్యాగులు, ఏబీఎస్ విత్ ఈబీడీ, స్టెబిలిటీ ప్రోగ్రామ్, ఐసోఫిక్స్ చైల్డ్ సీట్ మౌంటింగ్ పాయింట్లు ఉన్నాయి. ఇది 4.6 మీటర్ల వీల్ బేస్ తో 2.7 మీటర్ల వీల్ బేస్ ను కలిగి ఉంటుంది. టాటా సియెర్రా ఆరు ఎక్స్‌టీరియర్, మూడు ఇంటీరియర్ కలర్ స్కీమ్‌లలో వస్తోంది.

# ఏఐ నియంత్రణపై భారత్ అడుగులు ఎటువైపు?

**ఆధునిక ప్రపంచంలో కృత్రిమ మేధ (ఏఐ) ఒక విప్లవంలా దూసుకుపోతోంది. పనులను సులభతరం చేస్తూనే, మరోవైపు డేటా గోప్యత, డీప్‌ఫేక్స్ వంటి రూపాల్లో సరికొత్త సవాళ్లను విసురుతోంది.సాంకేతికత అందించే ఫలాలను అందుకుంటూనే, దానివల్ల కలిగే అనర్థాలను అడ్డుకోవడానికి భారత ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఈ క్రమంలో భారత్‌లో ఏఐని నియంత్రించడానికి ఉన్న చట్టపరమైన చట్రం, తాజా పరిణామాలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి.**

**జనంసాక్షి:**భారతదేశంలో ప్రస్తుతం ఏఐ కోసం ప్రత్యేకమైన ఏకీకృత చట్టం లేదు. అయినప్పటికీ, ప్రభుత్వం వివిధ ప్రస్తుత చట్టాలు, కొత్త మార్గదర్శకాల ద్వారా ఏఐ వినియోగాన్ని నియంత్రిస్తోంది. ఏఐ వ్యవస్థలు శిక్షణ పొందడానికి, పనిచేయడానికి భారీ మొత్తంలో డేటా అవసరం. ఈ డేటాను ఎలా సేకరించాలి, ఎలా వాడాలి అనే అంశాలను డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ చట్టం 2023 నియంత్రి స్తుంది. ఏఐ మోడల్స్ వ్యక్తిగత డేటాను ఉపయోగించే ముందు సదరు వ్యక్తి అనుమతి తీసుకోవడం తప్పనిసరి. ఈ చట్టం ప్రకారం డేటా ఉల్లంఘనలు జరిగితే ఏఐ సంస్థలపై భారీ జరిమానాలు (రూ. 2 50 కోట్ల వరకు) విధించే అవకాశం ఉంది.ప్రస్తుతా నికి ఐటీ చట్టమే డిజిటల్ రంగంలో ప్రాథమిక చట్టంగా ఉంది. 2025లో ప్రతిపాదించిన సవరణల ప్రకారం.. తప్పుదోవ పట్టించే ఏఐ కంటెంట్ లేదా డీప్‌ఫేక్స్‌ను నిరోధించే బాధ్యత సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లదే. ఏఐ ద్వారా సృష్టించిన కంటెంట్‌ను స్పష్టంగా గుర్తించేలా లేబులింగ్ చేయడం తప్పనిసరి. నవంబర్ 2025లో కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ మంత్రిత్వ శాఖ కొత్త మార్గదర్శకాలను విడుదల చేసింది. వీటి ప్రకారం.. ఏఐ వ్యవస్థలు పారద ర్శకంగా, బాధ్యతాయుతంగా ఉండాలి. అధిక రిస్క్ ఉన్న ఏఐ అప్లికేషన్లపై కఠినమైన నిఘా అవసరం. స్టార్టప్‌లు ఏఐ సాంకేతికతను సురక్షితమైన వాతావరణంలో పరీక్షించుకునేలా ప్రోత్సహించాలి. బ్యాంకింగ్ రంగంలో ఏఐ వాడకంపై ఆర్‌బీఐ కఠినమైన నిబంధనలను అమలు చేస్తోంది. ముఖ్యం



గా లోన్ అప్రూవల్స్ వంటి వాటిలో ఏఐ వివక్ష చూప కూడదని స్పష్టం చేసింది.ప్రస్తుత చట్టాలు ఏఐకి పూర్తి స్థాయిలో సరిపోవని నిపుణుల అభిప్రాయం. అందుకే ప్రభుత్వం డిజిటల్ ఇండియా బిల్లును ప్రతిపాది స్తోంది. ఇది రాబోయే రోజుల్లో ఏఐ నియంత్రణలో కీలక పాత్ర పోషించనుంది. భారత ప్రభుత్వం ఏఐ అభివృద్ధిని అడ్డుకోకుండానే ప్రజా భద్రత, గోప్యతను కాపాడటం అనే సమతుల్య విధానాన్ని అనుసరిస్తోంది. భవిష్యత్తులో ఏఐ కోసం మరింత సమగ్రమైన చట్టం వచ్చే అవకాశం ఉంది.

### చిన్న సంస్థలకు ఏఐ దన్ను

కృత్రిమ మేధ (ఏఐ) వినియోగంతో సూక్ష్మ, చిన్న, మధ్య స్థాయి సంస్థలు (ఎంఎస్‌ఎంఈ) గణనీయంగా ప్రయోజనం పొందేందుకు ఆస్కారం ఉంది. దీనితో వాటికి 500 బిలియన్ డాలర్లకు పైగా లబ్ధి చేకూరే అవకాశం ఉంది.బీసీ జీఎక్స్, భారతీయ పరిశ్రమల సమాఖ్య ఫిక్కీ సంయుక్తంగా రూపొందించిన నివేది కలో ఈ అంశాలు వెల్లడయ్యాయి. భారత్‌లో 6.4 కోట్ల ఎంఎస్‌ఎంఈల ముంగిట అపార అవకాశాలు ఉన్నాయని నివేదిక తెలిపింది. కృత్రిమ మేధ వినియోగానికి సంబంధించి టాప్ దేశాల జాబితాలో భారత్ కూడా ఉంటున్నప్పటికీ, గ్లోబల్ ఏఐ పేటెంట్లలో వాటా మాత్రం 1 శాతం కన్నా తక్కువే ఉంటోంది. ఈ నేపథ్యంలో చిన్న సవాళ్ల పరిష్కారం కోసం ఏఐ ఆధారిత వ్యాపారాలను సృష్టించడంపై దృష్టి పెట్టాలి.ఎంఎస్‌ఎంఈలు, స్టార్టప్‌లు, ప్రాంతీయ వ్యవస్థలవ్యాప్తంగా ఏఐ వినియోగాన్ని ప్రోత్సహించడం ద్వారా భారత్ ఉత్పాదకతపరమైన ప్రయోజనాలు పొందడం, నాణ్యమైన ఉద్యోగాలు కల్పించడంతో పాటు దీర్ఘకాలికంగా సామాజిక-ఆర్థిక పటిష్టతను సాధించవచ్చు.ఏఐపై ఆసక్తి, పెట్టుబడులకు మధ్య భారీ వ్యత్యాసం ఉంటోంది. దాదాపు 44 శాతం ఎగ్జిక్యూటివ్‌లు ఇప్పటికీ తమ టెక్నాలజీ బడ్జెట్‌లో ఏఐకి కేటాయిస్తున్నది 10% లోపే ఉంటోంది.ప్రధానంగా ఏఐ ఆధారిత వ్యాపారాలను నిర్మించడం, మరిన్ని ఆవిష్కరణలు చేయడం, వాటిని అందరికీ అందుబాటులోకి తేవడంలాంటి చర్యలతో కృత్రిమ మేధ పూర్తి సామర్థ్యాలను వినియోగించుకోవచ్చు.

### సత్య సారథ్యంలో సమూల మార్పులు!

సాఫ్ట్‌వేర్ రంగంలో దశాబ్దాల పాటు ఆధిపత్యం చలాయిస్తోన్న మైక్రోసాఫ్ట్ ఇప్పుడు అత్యంత కీలకమైన పరివర్తనకు సిద్ధమైంది. ఏఐ కేవలం ఒక ఫీచర్‌గా మాత్రమే కాకుండా కంపెనీ ఉనికికి పునాదిగా మారుతోందని భావిస్తోంది.ఈ నేపథ్యంలో కంపెనీ సీఈఓ సత్య నాదెళ్ల నాయకత్వంలో మైక్రోసాఫ్ట్ తన పనితీరును, సంస్కృతిని, భవిష్యత్తు వ్యూహాలను పూర్తిగా ప్రక్షాళన చేస్తోంది.బిజినెస్ ఇన్‌సైడర్ నివేదిక ప్రకారం, మైక్రోసాఫ్ట్ ఇకపై ఏఐని కేవలం ఉత్పత్తులకు అదనపు హంగుగా చూడటం లేదు. భవిష్యత్తులో రాబోయే ప్రతి ఉత్పత్తిని ఏఐ ఆధారంగానే తయారు చేయాలని భావిస్తుంది. ప్రస్తుత ఏఐ ప్రభావాన్ని ఒక 'అరుదైన క్షణం'గా సత్య నాదెళ్ల అభివర్ణించారు. ఇది కేవలం సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ వంటిది కాదని, కంపెనీకి ఇదో పూర్తి రీఇన్వెన్షన్‌గా మారే సమయమని అంతర్గత వర్గాలకు స్పష్టం చేశారు.'కంపెనీ ఉత్పత్తుల పరంగా చేసే పనుల్లో సత్య వేగాన్ని, అత్యవసరాన్ని కోరుకుంటున్నారు' అని ఒక మైక్రోసాఫ్ట్ ఎగ్జిక్యూటివ్ వెల్లడించారు. ఈ వేగాన్ని అందుకోలేక పాత పని పద్ధతులకు అలవాటు పడిన కొందరు సీనియర్ ఉద్యోగులపై ఒత్తిడి పెరుగుతోంది. ఈ ఏఐ విప్లవంలో భాగస్వాములు కావాలా లేదా అన్నది తేల్చుకోవాలని నాదెళ్ల పరోక్షంగా హెచ్చరిస్తున్నట్లు చెప్పారు. 'మీరు దీన్ని ఎంత కాలం, ఎంత నిబద్ధతతో చేయాలనుకుంటున్నారో మీరే ప్రశ్నించుకోవాలి' అని అన్నారు

## గుడ్ల ధరలు

| హైదరాబాద్ | వరంగల్ |
|---|---|
| ₹ 6.50 | ₹ 6.52 |

**బంగారం ధరలు** (10 గ్రాములు)
హైదరాబాద్

| ₹ 1,23,000 | ₹ 1,34,180 |
|---|---|
| (22 క్యారెట్లు) | (24 క్యారెట్లు) |

**వెండి ధరలు (కేజీ)**
హైదరాబాద్
₹ 2,21,000

## మరింత ధనవంతులు కావడం ఎలా?: కియోసాకి ట్వీట్



**న్యూఢిల్లీ:**ఎనిమిది ఆర్థిక పాఠాలు చెప్పిన రిచ్ డాడ్ పూర్ డాడ్ రచయిత 'రాబర్ట్ కియోసాకి'.. ఇప్పుడు తాజాగా లెసన్ 9 అంటూ తన ఎక్స్ ఖాతాలో ఒక ట్వీట్ చేశారు.ఇందులో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలినప్పుడు మరింత ధనవంతులు కావడం ఎలా?, అనే విషయం గురించి వెల్ల డించారు.ఫెడ్ భవిష్యత్తు కోసం తమ ప్రణాళికలను ప్రపంచానికి తెలియజేసింది. వడ్డీ రేట్లను తగ్గించింది. భవి ష్యత్తులో భారీగా డబ్బు ముద్రణ జరుగుతుందని, దీనిని కి యోసాకి ఫేక్ మనీ ప్రింటింగ్ అని అభివర్ణించారు. ఈ ఘట ను లారీ లెపార్డ్ తన గొప్ప పుస్తకంలో "ది బిగ్ ప్రింట్" అని పిలిచారు.ప్రభుత్వాలు అతిగా డబ్బు ముద్రిస్తే దాని ఫలితం అధిక ద్రవ్యోల్బణం అని అంటారు. ఇదే జరిగితే డబ్బు విలువ బాగా పడిపోతుంది. అవసరమైన వస్తు వుల ధరలు భారీగా పెరుగుతాయి. ప్రజల జీవితం చాలా ఖరీదవుతుంది. కాబట్టి నా సూచన ఏమిటంటే.. బంగారం, వెండి, బిట్‌కాయిన్, ఇథీరియం కొనండి.గత వారం ఫెడ్ రేట్ల తగ్గింపును ప్రకటించిన వెంటనే నేను మరింత వెండిని కొన్నాను. వెండి ధర భారీగా పెరగనుంది.



## మళ్లీ భగ్గుమన్న బంగ్లా

**ఢాకా:**బంగ్లాదేశ్‌లో మైనార్టీలపై దాడులు నానాటికీ పెరిగిపోతున్నాయి. భారత వ్యతిరేక నాయకుడు ఉస్మాన్ హాదీ మరణం నేపథ్యంలో అక్కడి అల్లరి మూకలు రెచ్చిపోయాయు.గురువారం రాత్రి మైమెన్ సింగ్ అనే జిల్లాలో దైవదూషణ చేశాడనే ఆరోపణలతో ఒక హిందూ యువకుడిని అక్కడి అల్లరిమూకలు తీవ్రంగా కొట్టి చంపారు.బంగ్లాదేశ్‌లో రాజకీయ అనిశ్చితి, హింస తీవ్రస్థాయికి చేరుకుంది. భారత వ్యతిరేఖ భావజాలం గల నేత షరీఫ్ ఉస్మాన్ హాదిని డిసెంబర్ 12న గుర్తు తెలియని వ్యక్తులు తలపై కాల్చారు. దీంతో అతనిని చికిత్స నిమిత్తం సింగపూర్ తరలించారు. కాగా షరీఫ్ ఉస్మాన్ చికిత్స పొందుతూ మృతి చెందాడు. దీంతో బంగ్లాలో మరోసారి హింస చేలరేగింది. ప్రభుత్వ వైఫల్యంతోనే ఉస్మాన్ మృతిచెందారని ఆరోపిస్తూ ఆందోళనకారులు ఢాకాలో పెద్దఎత్తున నిరసన చేపట్టారు. ఈ నేపథ్యంలోనే ఓ హిందూ యువకుడిని కొట్టిచంపారు.ఓ పోలీసు అధికారి మాట్లాడుతూ "ఒక అల్లరిమూకల సమూహం గురువారం రాత్రి 9గంటల ప్రాంతంలో ఒక వ్యక్తిని పట్టుకొని కొట్టి చంపారు. అనంతరం అతనిని కాల్చివేశారు. మంటలలో వేసే ముందు నిరసన కారులు అతని శరీరాన్ని చెట్టుకు పట్టుకొని వ్రేలాడదీశారు." అని అధికారి అన్నారు. విషయం తెలుసుకున్న వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నామని అల్లరి మూకలను చెదరగొట్టి మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నామని పోలీసులు పేర్కొన్నారు.

# కట్టలు తెగిన ఆగ్రహం

### రైతుల ఆందోళనలతో అట్టుడిన బ్రస్సెల్స్ • రణరంగంగా గ్రీస్

బ్రస్సెల్స్: యూరప్ రాజధాని బ్రస్సెల్స్ రైతుల ఆందోళనలతో అట్టుడికి పోతుంది. యూరోపియన్ యూనియన్ కొత్త ప్రతిపాదనలు తమ జీవనోపాదిని దెబ్బతీస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తూ రైతులు పదివేలకు పైగా ట్రాక్టర్లతో నిరసనలు చేపట్టారు.ఆ నిరసన తారా స్థాయికి చేరుకున్నాయి. ఇటీవల యురేపియన్ యూనియన్ బ్రెజిల్, దక్షిణ అమెరికా దేశాలతో వాణిజ్య ఒప్పందం కుదుర్చుకుంది. ఆ ఒప్పందం తమ జీవనోపాధిని దెబ్బతీస్తోందని ఆందోళన చేస్తున్న రైతులు ట్రాక్టర్లతో యూరోపియన్ పార్లమెంట్ భవనం వెలుపల, యూరోపియన్ యూనియన్ నాయకుల సమావేశం జరుగుతున్న ప్రాంతంలో మొహరించారు.కొత్త ప్రతిపాదనలు తమ జీవనోపాధిపై ఎలాంటి ప్రతికూల ప్రభావం చూపుతాయోనని తెలిపేలా.. రైతులు టైర్లు కాల్చి, రహదారులను బ్లాక్ చేసి, బంగాళాదుంపలు, గుడ్లు,సాసేజ్‌లు విసిరారు. ట్రాక్టర్లతో రాజధాని బ్రస్సెల్స్‌ను అష్టదిగ్బంధనం చేశారు. అయితే, రైతుల ఆందోళనల్ని నిలువరించేందుకు పోలీసు దళాలు వారిపై టియర్ గ్యాస్, వాటర్ కానన్లను ప్రయోగించారు. రైతుల సమూహాన్ని చెదరగొట్టారు. ఎక్కడికక్కడే అరెస్టులు చేసి వారిని అదుపులోకి తీసుకున్నారు. యురేపియన్ యూనియన్ బ్రెజిల్, దక్షిణ అమెరికా దేశాలతో వాణిజ్య ఒప్పందం చేసుకుంది. ఆ ఒప్పందంతో ఇరు దేశాల నుంచి చౌకగా మాంసం, పంటలు దిగుమతి అవుతాయని.. ఇది స్థానిక మార్కెట్లను దెబ్బతీస్తుందని రైతులు భయపడుతున్నారు. దీనికి తోడు సబ్సిడీలను తగ్గించడమే కాకుండా కఠినమైన పర్యావరణ నియమాలను అమలు చేస్తాయి. తద్వారా యూరోపియన్ రైతులను ప్రపంచ మార్కెట్లో పోటీ చేయలేని స్థితి నెలకొంటుందని ఆరోపిస్తున్నారు.



**రణరంగంగా గ్రీస్**

మరోవైపు, ఆగ్నేయ ఐరోపా దేశమైన గ్రీస్ రణరంగంగా మారింది. డిసెంబర్ 16-17న గ్రీక్ పార్లమెంట్ 2026 బడ్జెట్‌కు ఆమోదం తెలిపింది. ఈ బడ్జెట్‌పై ప్రజలు ఆందోళనకు దిగారు. కార్మిక సంఘాలు 24 గంటల దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చాయి. ఉద్యోగులు మున్సిపాలిటీ కార్యాలయాల్ని మూసివేశారు. ఉపాధ్యాయులు ఏథెన్స్‌లో కొనసాగుతున్న నిరసనల్లో పాల్గొన్నారు. ఈ నిరసనలకు రైతులు సైతం మద్దతు తెలిపారు. దేశవ్యాప్తంగా రహదారి బారికేడ్లను ఏర్పాటు చేశారు.తక్కువ వేతనాలు, పెరుగుతున్న ఆహారం ధరలు, ఇంటి వ్యయంపై ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కోవాల్సి వస్తుందని ఆరోపిస్తున్నారు. రైతులు, ప్రజా రంగ కార్మికులు కలిసి నిరసన చేయడం వల్ల ప్రభుత్వం పై ఒత్తిడి పెరుగుతోంది. మరోవైపు, గ్రీస్ 2025లో 23.5 బిలియన్ రికార్డు స్థాయి పర్యాటక ఆదాయాన్ని గడించింది. ప్రపంచంలోని టాప్ 10 పర్యాటక గమ్యస్థానాల్లో ఒకటిగా నిలిచింది. పర్యాటక రంగం బలంగా ఉన్నప్పటికీ సాధారణ ప్రజల జీవన ప్రమాణాలు క్షీణిస్తున్నాయంటూ అంతర్జాతీయ నివేదికలు చెబుతున్నాయి.



## రూ.312 కోట్ల వేతన బకాయిలు విడుదల చేసిన ఈడీ

**న్యూఢిల్లీ:**కింగ్‌ఫిషర్ ఎయిర్‌లైన్స్ (కేఎఎల్) మాజీ ఉద్యోగులకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) తీపి కబురు అందించింది. సుదీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న రూ.312 కోట్ల వేతన బకాయిలను కంపెనీ మాజీ ఉద్యోగులకు చెల్లించినట్లు అధికారికంగా ప్రకటించింది.చెన్నైలోని డెట్ రికవరీ ట్రిబ్యునల్ (డీఆర్‌టీ) ఆదేశాల మేరకు ఈ మొత్తాన్ని అధికారిక లిక్విడేటర్‌కు ఈడీ బదిలీ చేసింది.గతంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) నేతృత్వంలోని బ్యాంకుల కన్సార్టియానికి ఈడీ అప్పగించిన షేర్ల విక్రయం ద్వారా వచ్చిన నిధుల నుంచే ఈ బకాయిలను చెల్లించాలని నిర్ణయించారు. సెక్యూర్డ్ క్రెడిటర్ల (బ్యాంకుల) క్లెయిమ్‌ల కంటే కార్మికుల బకాయిలకే ప్రాధాన్యత ఇవ్వడానికి ఎస్‌బీఐ అంగీకరించింది.వేల కోట్ల రూపాయల రుణాల ఎగవేత, మనీలాండరింగ్ ఆరోపణలతో సీబీఐ కేసు నమోదు చేయడంతో 2016లో విజయ్ మాల్యా లండన్‌కు పారిపోయారు. దీనిపై విచారణ చేపట్టిన ఈడీ, మాల్యాను జనవరి 2019లో పరారీలో ఉన్న ఆర్థిక నేరస్థుడిగా ప్రకటించింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్ఏ) కింద ఈడీ ఇప్పటివరకు మాల్యా, కింగ్‌ఫిషర్ సంస్థలకు చెం దిన దాదాపు రూ.5,042 కోట్ల విలువైన ఆస్తులను గుర్తించి జప్తు చేసింది. అదనంగా రూ.1,695 కోట్ల విలువైన ఆస్తులను అటాచ్ చేసింది.ప్రత్యేక పీఎంఎల్ఏ కోర్టు అనుమతితో జప్తు చేసిన ఆస్తులను ఈడీ బ్యాంకుల కన్సా ర్టియానికి అప్పగించింది. వీటి విక్రయం ద్వారా బ్యాంకులు ఇప్పటివరకు దాదాపు రూ.14,132 కోట్లు వసూలు చేసుకున్నాయి.



# ఎక్కడివారు అక్కడే..

### కొందరి చేతుల్లోనే పోగవుతున్న సంపద

**ఒకవైపు ఆకాశాన్ని తాకే ఆడంబరపు అద్దాల భవనాలు.. మరోవైపు ఆ భవనాల నీడలోనే మగ్గిపోతున్న రేకుల షెడ్లు. ఒకరికి వేల కోట్ల సంపద ఎలా ఖర్చు చేయాలో తెలియని సందిగ్ధం..మరొకరికి పూట గడవడానికి కావాల్సిన సరుకులు లేక విచారం. అంకెల్లో చూస్తే అభివృద్ధిలో ప్రపంచంలోనే దేశం పరుగులు పెడుతోంది కానీ, ఆ పరుగులో సామాన్యుడు మాత్రం వెనకబడిపోతున్నాడు.**

**జనంసాక్షి:**వరల్డ్ ఇనీక్వాలిటీ రిపోర్ట్ బయటపెట్టిన తాజా వాస్తవాలు భారత్‌లో పెరుగుతున్న ఈ అగాధాన్ని కళ్లకు కడుతున్నాయి. ఇదే ఆర్థిక అసమానతలు కొనసాగితే సామాజిక అశాంతి పెరుగుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.భారత ఆర్థిక వ్యవస్థ ఒక భారీ వృక్షంలా ఎదుగుతోంది. కానీ దాని ఫలాలు మాత్రం కొద్దిమందికే అందుతున్నాయి. దేశంలోని 1 శాతం మంది చేతుల్లోనే 40 శాతం సంపద పోగుపడటం అనేది కేవలం ఆర్థిక లెక్క మాత్రమే కాదు, అది కోట్ల మంది భారతీయుల నిస్సహాయతకు సాక్ష్యం. అభివృద్ధి అంటే కేవలం జీడీపీ పెరగడమేనా? లేక ఆ పెరిగిన సంపద పేదవాడి ఆకలిని తీర్చడమా? ఈ తరుణంలో పెరుగుతున్న అసమానతలపై విశ్లేషణ చూద్దాం.భారతదేశం ప్రస్తుతం ప్రపంచంలోనే వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా కొనసాగుతోంది. జీడీపీ పరంగా మనం ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగాం. అయితే, ఈ గణాంకాల వెనుక ఒక చేదు నిజం దాగి ఉంది. దేశ సంపద కొద్దిమంది చేతుల్లోనే కేంద్రీకృతం కావడం.. పేద, మధ్యతరగ తి ప్రజల ఆదాయాలు స్తంభించిపోవడం ఆందోళన కలిగిస్తోంది.వరల్డ్ ఇనీక్వాలిటీ ల్యాబ్ విడుదల చేసిన నివేదిక ప్రకారం భారత ఆర్థిక వ్యవస్థలో అంతరాలు గరిష్ట స్థాయికి చేరుకున్నాయి. దేశంలోని కేవలం 1 శాతం అత్యంత ధనవంతుల వద్దే 40 శాతం జాతీయ సంపద ఉంది. సంపదపరంగా టాప్‌లో ఉన్న 10 శాతం మంది జాతీయ ఆదాయంలో 58 శాతాన్ని పొందుతుండగా, దిగువన ఉన్న 50 శాతం మందికి కేవలం 15 శాతం ఆదాయం మాత్రమే దక్కుతోంది. ప్రస్తుత ఆదాయ అసమానతలు బ్రిటిష్ పాలన కాలం నాటి కంటే ఎక్కువగా ఉండటం గమనార్హం.ఆదాయంలో భారీ వ్యత్యాసాలు ఉన్నప్పుడు సమాజంలో అసంతృప్తి పెరుగుతుంది. ఇది నేరాలు పెరగడానికి, వర్గ పోరాటాలకు, పౌర అశాంతికి దారితీస్తుంది. మెజారిటీ ప్రజల వద్ద ఆదాయం లేకపోతే వారు నాణ్యమైన విద్య, వైద్యానికి దూరమవుతారు. ఇది దేశ భవిష్యత్తు శ్రామిక శక్తి నాణ్యతను తగ్గిస్తుంది. ఆర్థిక వ్యవస్థ నడవాలంటే సామాన్యుల దగ్గర కొనుగోలు శక్తి ఉండాలి. కేవలం కొద్దిమంది ధనవంతుల ఖర్చుతో దేశ ఆర్థిక చక్రం పూర్తిస్థాయిలో తిరగలేదు. పేదరికం వల్ల మార్కెట్‌లో వస్తువులకు డిమాండ్ తగ్గి, ఉత్పత్తి రంగం దెబ్బతింటుంది. సంపద కేంద్రీకరణ వల్ల రాజకీయ అధికారం కూడా కొద్దిమంది ధనవంతుల చేతుల్లోకి వెళ్లే ప్రమాదం ఉంది. ఇది సామాన్యుల గొంతుకను నొక్కివేస్తుంది.అత్యంత ధనవంతులపై సంపద పన్ను లేదా వారసత్వ పన్ను వంటివి విధించడం ద్వారా వచ్చిన ఆదాయాన్ని ప్రజా సంక్షేమ పథకాలకు మళ్లించాలి.ప్రభుత్వ విద్య, వైద్య వ్యవస్థలను బలోపేతం చేయడం వల్ల పేద కుటుంబాల ఆర్థిక భారం తగ్గుతుంది. ఇది వారిని పేదరికం నుంచి బయటపడేలా చేస్తుంది.కేవలం కార్పొరేట్ కంపెనీలకే కాకుండా భారీగా ఉపాధి కల్పించే చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు రాయితీలు, ప్రోత్సాహ కాలు అందించాలి.అసంఘటిత రంగంలోని కార్మికులకు ద్రవ్యోల్బణానికి అనుగుణంగా కనీస వేతనాలు అందేలా కఠినమైన చట్టాలు అమలు చేయాలి.ఇప్పటికీ దేశంలో సగం జనాభా ఆధారపడుతున్న వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడం ద్వారా గ్రామీణ ఆదాయాలను పెంచవచ్చు. ఇప్పటికీ దేశంలో సగం జనాభా ఆధారపడుతున్న వ్యవసా యాన్ని లాభసా టిగా మార్చడం ద్వారా గ్రామీణ ఆదాయాలను పెంచవచ్చు. ఆర్థిక వృద్ధి అనేది కేవలం అంకెల్లో కాకుండా సమాజంలోని చివరి వ్యక్తికి కూడా ఫలా లను అందించినప్పుడే అది సమ్మిళిత వృద్ధి సాధ్యం అవుతుంది. భారతదే శం వికసిత్ భారత్‌గా మారాలంటే సంపద సృష్టించడమే కాదు, ఆ సంపద సమంగా పంపిణీ అయ్యేలా చూడటం అత్యవసరం. లేనిపక్షంలో ఈ ఆర్థిక అసమానతలు దేశ సుస్థిరతకు ముప్పుగా మారతాయని గమనించాలి.

# విపత్తుల నిర్వహణ సన్నద్ధతపై 22న మాక్ ఎక్సర్ సైజ్

### నిజామాబాద్ కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

**నిజామాబాద్ బ్యూరో, (జనంసాక్షి):** ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు వాటిని సమర్ధవంతంగా ఎలా ఎదుర్కోవాలనే అంశాలపై ఈ నెల 22వ తేదీన జిల్లాలో ప్రయోగాత్మక రీతిలో ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న టేబుల్ టాప్ (మాక్) ఎక్సర్ సైజ్ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. వరదలు, పారిశ్రామిక ప్రమాదాలు, విపత్తులు సంభవించిన సమయాలలో ప్రాణ నష్టం, ఆస్తి నష్టం నివారించేందుకు చేపట్టాల్సిన తక్షణ చర్యలపై సన్నద్ధతను పెంపొందించేందుకు వీలుగా జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ(నేషనల్ డిజాస్టర్ మేనేజ్ మెంట్ అథారిటీ) సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 22న అన్ని జిల్లాలలో మాక్ ఎక్సర్ సైజ్ ను నిర్వహించాలని ఆదేశించింది. ఈ నేపథ్యంలో శుక్రవారం హైదరాబాద్ లోని టీ.జీ.ఐ.సి.సి.సి నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఎన్.డీ.ఎం.ఎ మేజర్ సుధీర్, ఫైర్ సర్వీసెస్ డైరెక్టర్ జనరల్ హసనైన్, తెలంగాణ ఫైర్ సర్వీస్ డైరెక్టర్ నారాయణరావు, రెవెన్యూ శాఖ కార్యదర్శి లోకేష్ ఇతర ఉన్నథాధికారూలతొ కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. మాక్ ఎక్సర్ సైజ్ చేపట్టాల్సిన ఆవశ్యకత గురించి తెలియజేస్తూ, ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై




సీ.ఎస్, జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ ఉన్నతాధికారులు దిశా నిర్దేశం చేశారు. కాగా, వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి విపత్తుల నిర్వహణపై చేపట్టనున్న మాక్ ఎక్సర్ సైజ్ కార్యక్రమం ఏర్పాట్లపై జిల్లా అధికారులతో సుదీర్ఘ సమీక్ష జరిపారు. కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, అదనపు డీ.సీ.పీ బస్వారెడ్డి, అగ్నిమాపక శాఖ అధికారి పరమేశ్వర్, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, పరిశ్రమల శాఖ రీజినల్ డిప్యూటి చీఫ్ ఇన్స్ పెక్టర్ లక్ష్మి, కలెక్టరేట్ విపత్తుల నిర్వహణ విభాగం పర్యవేక్షకుడు శ్రీనివాస్, ఇరిగేషన్, రెవెన్యూ, ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్, వైద్యారోగం, పోలీస్, మున్సిపల్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# విపత్తుల వేళ ప్రజల భద్రతే లక్ష్యం

### మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లాలో మాక్ ఎక్సర్‌సైజ్‌కు సన్నాహాలు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 19 (జనంసాక్షి) :** ఏదైనా విపత్తు సమయంలో ప్రజలకు అవసరమైన సేవలను సమర్థంగా అందించేందుకు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో అధికార యంత్రాంగం పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉందని జిల్లా కలెక్టర్ మను చౌదరి తెలిపారు. జాతీయ విపత్తు నిర్వహణ ప్రాధికార సంస్థ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఈనెల 22న వరదలు, పరిశ్రమల ప్రమాదాల నివారణపై నిర్వహించనున్న మాక్ ఎక్సర్‌సైజ్ ఏర్పాట్లపై శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామక ృషా?రావు, ఎన్‌డిఎంఏ డైరెక్టర్ సుధీర్ బాల్, ఫైర్ సర్వీస్ డైరెక్టర్ నారాయణరావులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కానారేన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందరరేగా రామకృషారావు మాట్లాడుతూ వరదలు, పరిశ్ర మల ప్రమాదాలు, రహదారి ప్రమాదాలు వంటి విప త్తుల సమయంలో తీసుకోవాల్సిన చర్యలు, ముందస్తు జాగ్రత్తలపై అన్ని శాఖల అధికారులకు పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. వరదల సమయంలో ప్రజలను అప్రమత్తం చేయడం, ప్రమాదంలో చిక్కుకున్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించడం, రిలీఫ్ క్యాంపుల్లో మౌలిక సదుపాయాలు కల్పించడం వంటి అంశాల్లో శాఖల మధ్య సమన్వయం కీలకమన్నారు. క్షతగాత్రులకు అత్యవసర వైద్య సేవలు అందించేందుకు వైద్య బృందాలు అప్రమత్తంగా




ఉండాలన్నారు. మేడ్చల్– మల్కా జిగిరి జిల్లా ఐడిఓసి వీడియో కానారేన్స్ హాల్ నుంచి అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా (లోకల్ బాడీస్), విజయేందర్ రెడ్డి (రెవెన్యూ), డీఆర్ఓ హరిప్రి యతో కలిసి సమావేశంలో పాల్గొన్న కలెక్టర్ మను చౌదరి మాట్లాడుతూ విపత్తు నిర్వహణ సమయంలో జిల్లాలో ఎస్‌డీఆర్ఎఫ్, పోలీస్ బృందాలు అప్రమత్తంగా ఉండటంతో పాటు అన్ని లైన్ డిపార్ట్‌మెంట్ అధికారులు సహాయక చర్యలకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ సమావేశంలో అటవీ, రెవెన్యూ, వైద్య, రవాణా, పౌరసరఫరాల శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల పీఆర్సీ బకాయిల చెల్లింపు

### అంగీకరించిన బోధన్ మున్సిపల్ కమిషనర్




**బోధన్, డిసెంబర్ 19 (జనంసాక్షి) :** బోధన్ మున్సిపాలిటీలో పారిశుధ్యరంగం, ఆటో, ట్రాక్టర్స్ డ్రైవర్స్ అండ్ లేబర్, డోర్ టు డోర్ కార్మికులు, వాటర్ వర్క్స్, ఎలక్ట్రికల్ మున్సిపల్ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్స్ తదితర విభాగాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్/ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు కార్మికులకు రావలసిన పి.ఆర్.సి వేతన బకాయిల గురించి మరి కొంతమంది కార్మికులకు 6 నెలలు పనిచేసిన జీతాలు ఇవ్వాల్సినవి వెంటనే చెల్లించాలని తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (టియుసిఐ) ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష?కు శుక్రవారం వినతి పత్రము అందించారు. ఈ విషయమై స్పందించిన బోధన్ మున్సిపల్ కమిషనర్ జాదవ్ క ృష? మాట్లాడుతూ, పట్టణములో పన్నుల వసూలు చేస్తున్నామని అట్టి డబ్బులతో సోమవారం నాడు పిఆర్సి వేతన బకాయిలతోపాటు మరి కొందరికి ఇవ్వాల్సిన ఆరు నెలల జీతాలను కూడా చెల్లిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బి మల్లేష్ తో పాటు ఎం.గంగాధర్, ఎం. అశోక్, జి. శేఖర్, ఎస్. గంగాధర్, ఎం.అబ్బయ్య, పవన్ కుమార్, సందీప్, కె.స్వప్న, హేమ పాల్గొన్నారు.

# రామగుండం బొగ్గు గని ప్రాజెక్టుపై ప్రజాభిప్రాయ సేకరణ




**పెద్దపల్లి ,డిసెంబర్ 19(జనంసాక్షి) :** ప్రజాభిప్రాయ సేకరణ లో ప్రజలు లేవనెత్తిన సమస్యలు పరిష్కరించబడతాయని ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం రామగుండం బొగ్గు గని ప్రాజెక్టు పై నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి పాల్గొన్నారు.ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ రామగిరి మండలంలోని పన్నూరు, నాగేపల్లి, లద్నాపూర్, రత్నాపూర్ , బుధవారం పేట రామాయపల్లి, కమాన్పూర్ మండలంలోని జూలపల్లి ములకలపల్లి వకీల్ పల్లి గ్రామాల సమీపంలో 4326 హెక్టార్ల విస్తీర?ంలో 21 మిలియన్ టన్నుల ఓపెన్ కాస్ట్ బొగ్గు మైనింగ్ కొరకు రూపొందించిన డిపిఆర్ పై ప్రజాభిప్రాయ సేకరణ స్వీకరిస్తున్నామని అన్నారు.రాబోయే 40 సంవత్సరాల పాటు బోగ్గు ఉత్పత్తికి ఇబ్బందులు కలగకుండా, రామగుండంలో నూతనంగా ఏర్పాటు అయ్యే తెలంగాణ సూపర్ థర్మల్ విద్యుత్ కేంద్రాలకు అవసరమైన బోగ్గు సరఫరా చేసేందుకు ఉపయోగపడేలా ఈ ఓపెన్ కాస్ట్ మైనింగ్ పనిచేస్తుందని అన్నారు.ఓపెన్ కాస్ట్ మైనింగ్ పై ప్రజలు, వివిధ ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు అందించిన అభ్యంతరాలు సూచనలు సలహాలను నమోదు చేసి పర్యావరణ మంత్రిత్వ శాఖ న్యూ డిల్లీ కి నివేదిక అందించడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో ఆర్.డి.ఓ. సురేష్ ,ఈఈ పొల్యూషన్ బోర్డు బిక్షపతి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి పథకాన్ని నీరుగార్చేందుకు బిజెపి కుట్ర

- మహాత్మా గాంధీ పేరును తొలగించడం దుర్మార్గమైన చర్య
- మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే,సీపిఐ సీనియర్ నేత చాడ వెంకటరెడ్డి

**చిగురుమామిడి డిసెంబర్19 (జనంసాక్షి):** దేశవ్యాప్తంగా అనేక సంవత్సరాలుగా వామపక్ష పార్టీలు,ప్రజా సంఘాలు అభ్యుదయ వాదులు,వ్యవసాయ కార్మిక సంఘాలు పోరాడి సాధించుకున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్చి ఉపాధి కూలీల పని హక్కును హరించే విధంగా బిజెపి ప్రభుత్వం కుట్రలు పన్నుతోందని సిపిఐ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి ఆరోపించారు.శుక్రవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వెంకటరెడ్డి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఎంతో మంది కూలీలు పనులు లేక ఇబ్బందులు పడుతూ కుటుంబాలను పోషించుకోలని పరిస్థితుల్లో ఉంటున్నారని నాడు వామపక్ష పార్టీలు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి 2005సంవత్సరంలో యూపీఏ ప్రభుత్వాన్ని అన్ని పక్షాలు ఒప్పించి కూలీలకు పని హక్కును కల్పించడం కోసం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని తీసుకువచ్చిందని ఆ పథకం ద్వారా దేశవ్యాప్తంగా కోట్లాదిమంది కూలీలు బ్రతుకుతున్నారని,ఆనాడు వంద రోజులు పని కల్పిస్తే 200రోజుల పని కల్పించాలని సిపిఐ, వ్యవసాయ కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తూ వస్తున్నాయని,పని ప్రదేశాల్లో అన్ని రకాల సౌకర్యాలు పనిముట్లు,త్రాగడానికి త్రాగు నీరు, మెడికల్ కిట్లు తదితర సౌకర్యాలు కల్పించాలని పోరాటాలు నిర్వహించడం జరిగిందన్నారు.పేద కూలీలకు వరప్రసాదం లాంటి ఈ పథకాన్ని నిర్వీర్యం చేయడానికి బిజెపి ప్రభుత్వం కుట్ర పన్నుతోందని దానికి ఉదాహ రణ మహాత్మా గాంధీ పేరును ఆ పథకానికి తొలగించిం దని,పార్లమెంటులో ప్రతిపక్షాల గొంతు నొక్కి బిల్లు పాస్ చేసుకో వడం దుర్మార్గమైన చర్య, దీనిని సిపిఐ తీవ్రంగా ఖండిస్తుందని వెంకటరెడ్డి పేర్కొన్నారు.భారతదేశానికి స్వాతంత్ర్యం తీసుకురా వడంలో కీలక పాత్ర పోషించి ఎన్నో త్యాగా లు చేసిన గొప్ప మహోన్నతమైన వ్యక్తి మహాత్మా గాంధీ అని అలాంటి గొప్ప వ్యక్తి పేరును ఉపాధి హామీ పథకానికి పెడితే ఆ పేరును తొలగించి వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అజివేకా మిషన్ గ్రామీణ(వి.బి.జి.రామ్‌జీ) పేరు పెట్టి గాంధీని అవమాన పరుస్తు న్నారన్నారు.మహాత్మా గాంధీ అంటే బిజెపికి



ఆర్ఎస్ఎస్ కు ఇష్టం లేదని,ఉపాధి హామీ పథకం కూలీలకు వరప్రసాదం లాంటి పని హక్కును నిర్వీర్యం చేయడానికి బిజెపి కుట్రలు పన్నుతోందని వెంకటరెడ్డి ఆరోపించారు.మహాత్మా గాంధీ పేరును తొలగిం చడంపై,ఆ చట్టాన్ని,కూలీల హక్కులను కాపాడుకోవడం కోసం సిపిఐ దేశవ్యాప్తంగా ఈనెల 22న అన్ని జిల్లాల్లో, మండలాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు.వాటిని విజయవంతం చేయడం కోసం పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాల్లో ఉపాధి కూలీ లతో పాటు ప్రజలు పాల్గొనాలని వెంకటరెడ్డి పిలుపునిచ్చారు.

# పట్టువదలని విక్రమార్కుడు

## గ్రూప్ 3లో విజయ్ ఘనత



**రాయికల్ డిసెంబర్ 19 (జనంసాక్షి):** భూపతిపూర్ గ్రామానికి చెందిన బొద్దు పెల్లి విజయ్ గ్రూప్-3 పరీక్షలో ఉత్తీర?త సాధించి సీనియర్ అకౌంటెంట్ (ఫైనాన్స్) గా బాధ్యతలు స్వీకరిం చను న్నారు. గతంలో గ్రూప్ 1లో కేవలం 1 మార్కు తేడాతో, గ్రూప్2లో 2 మార్కుల తేడాతో అవకాశం చేజారినప్ప టికీ నిరుత్సాహప డకుండా పట్టుదలతో కృషి చేసి ఈ విజయం సాధించారు. ప్రస్తుతం రాయికల్ మండలం వస్తాపూర్ గ్రామ సెక్రటరీగా విధులు నిర్వహిస్తున్న విజయ్‌ను గ్రామ ప్రజలు, అభినందించారు.

# 23న వేంపల్లి డిపోలో కలప వేలపాట

### డీఎఫ్ఓ నీరజ్ కుమార్


**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో (జనంసాక్షి):** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ టి మండలంలోని వేంపల్లి కలప డిపోలో ఈనెల 23వ తేదీన ఉదయం 11 గంటలకు వేలం పాట నిర్వహిస్తున్నట్లు జిల్లా అటవీ శాఖ అధికారి నీరజ్ కుమార్ ఒక ప్రకటనలో తెలి పారు. ట్రేడ్ లైసెన్స్ గల కలప వ్యాపా రులు వేలంపాటలో పాల్గొనాలని సూచించారు. వివరాలకు వేంపల్లిలోని కలపడిపోను సంప్రదించాలని డిఎఫ్ఓ అన్నారు.



# సర్పంచుల పాత్ర కీలకం

### మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ

**కరీంనగర్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 19(జనంసాక్షి):** గ్రామాల అభివృద్ధిలో సర్పంచులదే కీలక పాత్ర అని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్ లో తిమ్మాపూర్ మండలం రాజాపూర్ గ్రామ సర్పంచ్ (స్వతంత్ర) కొంకటి రవితోపాటు వార్డు సభ్యులు గాజుల మహేందర్, కుక్కల రాజమ్మ, రెడ్డి భారతి, మాతంగి వేణు తదితరులు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కాంగ్రెస్ కండువాలు కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందరరేగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ... గ్రామాభివ ృద్ధి విషయంలో సర్పంచులు భేషజాలకు పోకుండా వార్డు సభ్యులను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలన్నారు. అందరి భాగస్వామ్యంతో ఉన్నప్పుడే అభివ ృద్ధి సాధ్యపడుతుందని ఆయన పేర్కొన్నారు. పార్టీలో చేరికల ద్వారా వారంతా కాంగ్రెస్ కుటుంబంలో సభ్యులు కావడం సంతోషకరమని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి పాటుపడాలన్నారు. నూతన సర్పంచులు గ్రామాభివ ృద్ధి, మౌలిక వసతుల



కల్పనపై ప్రత్యేక ద ృష్టి సారించడమే కాకుండా సంక్షేమ పథకాల అమలులో ముందుండాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యుడు, మాజీ జట్పీటీసీ బత్తిని శ్రీనివాస్ గౌడ్, పార్టీ నాయకులు కుర్ర ఓదెలు, గుడిపాటి శ్రీనివాస్ రెడ్డి, గట్టు తిరుపతి, బందారు తిరుపతి, గొట్టె మధు, మధుకర్, గాజుల మహేశ్, రాయిని రమేశ్, జనగాం రాజయ్య పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో అవకతవకలు

### టిఆర్పి జిల్లా నాయకులు ఉమ్మల్ల రాజేందర్

**పెద్దపల్లి ,డిసెంబర్ 19(జనంసాక్షి) :** శ్రీరాంపూర్ మండలం,ఇప్పలపల్లి గ్రామంలోని ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపుల్లో జరిగిన అవకతవకలు జరిగినట్టు టీఆర్పీ జిల్లా నాయకులు ఉమ్మల్ల రాజేందర్ ఆరోపించారు.గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో జరిగిన అక్రమాలను పలుమార్లు అధికారుల ద ృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోకపోవడంతో ఈ విషయంపై సమాచార హక్కు చట్టం ద్వారా ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులు ఏ ప్రతిపాదికన జరిపారో ఇప్పలపల్లి గ్రామ పంచాయతీ నుండి సమాచారాన్ని కోరినట్లు రాజేందర్ పేర్కొన్నారు.తను కోరిన సమాచారం మేరకు గ్రామ పంచాయతీ సెక్రటరీ ఇందిరమ్మ కమిటీ ఎంపిక,ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక తీర్మానాలు,ఇతర ఆధారాలు ఈ గ్రామ పంచాయతీ అందుబాటులో లేవని గురువారం నోటీసు పంపించారని టిఆర్‌పి జిల్లా నాయకుడు ఉమ్మల్ల రాజేందర్ పేర్కొన్నారు.పంచాయతీ సెక్రటరీ అందజేసిన నోటీస్ పై రాజేందర్ అభ్యంతరం వ్యక్తం చేశారు.ఎటువంటి ఆధారాలు,తీర్మానాలు లేనప్పుడు ఇందిరమ్మ ఇండ్లను ఎవరు ఎంపిక చేశారని ప్రశ్నించారు.ఇదే విషయాన్ని స్థానిక ఎంపీడీవోను వివరణ కోరిన దాటవేస్తున్నారని ఆయన ఆరోపించారు.గత నెల నవంబర్ 24న పెద్దపల్లి ప్రజావాణి లో సైతం ఫిర్యాదు చేసిన ఏ అధికారి పట్టించుకున్న పాపాన పోలేదన్నారు.ప్రజలకు జవాబు దారులుగా ఉండాల్సిన అధికారులు ఎవరికోసం,ఏ నాయకుల కోసం పనిచేస్తున్నారని ప్రశ్నించారు.ఇందిరమ్మ కమిటీ ఎంపిక,ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక తీర్మానాల రికార్డులో పేర్కొనకుండా అనర్హులకు ఇండ్లు మంజూరు చేస్తున్న అధికారులపై జిల్లా కలెక్టర్ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.లేనియెడల హైకోర్టును ఆశ్రయించి,తద్వారా బాధ్యులైన అధికారుల పట్ల తగిన చర్యలు తీసుకునేలా పోరాడాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.

## బ్లాస్టింగ్ విధానాన్ని లేటెస్ట్ టెక్నాలజీతో,

# దుమ్ము పరిసర గ్రామాలకు వ్యాపించకుండా చూడాలి

- స్థానికులకే ఓబి కంపెనీల్లో ఉపాధి కల్పించాలి
- పజాభిప్రాయ సేకరణలో మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్

**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా, రామగిరి మండలం మంథని జె.ఎన్.టి.యు హెచ్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాల ప్లే గ్రౌండ్స్‌లో సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ రామగుండం కోల్ మైన్ ప్రాజెక్టు, ఆర్జీ – 3 ఏరియా పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంథని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ మాట్లాడుతూ... సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ సంస్థ ప్రతిపాదించిన రామగుండం కోల్ మైన్స్ ప్రాజెక్టు కేవలం ఉపాధి కల్పనకే కాకుండా, భూగరే గనుల సముదాయంగా ఈ ప్రాంత అభివృద్ధికి దోహద పడుతుందని ఆశిస్తున్నామన్నారు. ఈ ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతి లభిస్తే, స్థానిక ప్రజలకు పరోక్ష ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. రాబోయే 40 సంవత్సరాల కాలంలో ఈ ప్రాజెక్టు ఈ ప్రాంతంతో పాటు రాష్ట్ర సామాజిక....ఆర్థిక అభివ ృద్ధికి, అలాగే సింగరేణి సంస్థ పురోగతికి కీలక పాత్ర పోషిస్తుందన్నారు. అయితే,మరో వైపు మైనింగ్ కార్యకలాపాల వల్ల వెలువడుతున్న భూమి, నీరు,గాలి కాలుష్యం కారణ ంగా మా గ్రామాల ప్రజలు తీవ్రమైన అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రత్యే కించి సింగరేణి మైనింగ్ వల్ల వెలువడే దుమ్ము, విష వాయువుల కారణంగా సమీప గ్రామాల ప్రజలు ఊపిరితిత్తుల వ్యాధులు సహా అనేక ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారని పేర్కొన్నారు. బ్లాస్టింగ్ విధానాన్ని లేటెస్ట్ టెక్నాలజీతో, దుమ్ము పరిసర గ్రామాలకు వ్యాపించకుండా, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వహించాలని కోరారు. ఆర్జీ 3 ఏరియా సెంటే నరి కాలనీలో సింగరేణి ప్రభావిత గ్రామాల ప్రజల కోసం ప్రత్యేకంగా 50 పడకల ఆసుపత్రి ఏర్పాటు చేయా లని డిమాండ్ చేశారు. సింగరేణి సంస్థలోని ఔట్ సోర్సింగ్ కాంట్రాక్టుల్లో భూ నిర్వాసితులకు, పరిసర గ్రామా ల ప్రజలకు



ఉపాధి పరంగా తగిన ప్రాధాన్యత లభించడం లేదని వారికి అవసరమైన నైపుణ్య శిక్షణ అందించి, భూ నిర్వాసితులు స్థాని కులకు ప్రాధాన్యత కల్పించే విధంగా చర్యలు తీసుకోవాల ని కోరారు. ఓబీ కాంట్రాక్టుల్లో ఇతర రాష్ట్రాల వారిని తీసుకురావడం పూర్తిగా నిలిపివేసి, స్థానిక భూ నిర్వాసితులకు, పరిసర గ్రామాల ప్రజలకు ఉపాధి కల్పించే విధంగా విధానాలను అమలు చేయాలని కోరారు. సింగరేణి సంస్థ నిర్వ హించే బ్లాస్టింగ్ కారణంగా ఏర్పడుతున్న భూ కంపనాల వల్ల పరిసర గ్రామాల్లో రోడ్లు,డ్రైనేజ్‌లకు పగుళ్లు వస్తున్నాయి.. వాటి మరమ్మత్తు , నిర్వహణ బాధ్యతను సింగరేణి యాజమాన్యమే తీసుకోవాలన్నారు.

# రిలయన్స్ స్మార్ట్‌పై కేసు నమోదు

### ఎంఆర్‌పి కంటే ఎక్కువ ధరకు ఫేస్ క్రీం విక్రయించిన రిలయన్స్



**వరంగల్ ఈస్ట్, డిసెంబర్ 19 (జనంసాక్షి):** వరంగల్ పోచమ్మ మైదాన్ ప్రాంతంలోగల రిలయన్స్ స్మార్ట్ పై కేసు నమోదు చేసినట్లు జిల్లా లీగల్ మెట్రలాజికల్ ఇన్స్పెక్టర్ మనోహర్ తెలిపారు. ఈ సందరరేగా లీగల్ మెట్రలా జికల్ ఇన్స్పె క్టర్ మాట్లాడుతూ జడల శ్యామ్ వరంగల్ పరిధిలోగల పోచమ్మ మైదాన్ ప్రాంతంలో ఉన్న రి లయన్స్ స్మార్ట్‌లో పాండ్స్ కు చెందిన మాయిశ్చరైజింగ్ క్రీం ను కొనుగోలు చేయగా, అట్టి ప్యాక్ పై ఏం ఆర్ పి రూ.131 అని ఉం డగా కస్టమర్ నుండి రూ.141 వసూల్ చేసిన నేపథ్యంలో కస్టమర్ డబ్బులు చెల్లించిన రసీదుతో తమకు ఫిర్యాదు చేశారని, ఈ నేపథ్య ంలో తాము రిలయన్స్ స్మార్ట్‌లో తనిఖీలు చేసి రిసీవ్ చేసుకున్న (రెండ వబిల్లు) రసీదును పరిశీలించి వాస్తవ నిర్ధారణ జరిపి ఎంఆర్‌పి ధర కంటే ఎక్కువ ధరకు అమ్మినట్లు స్పష్టం ఐన తరుణంలో లీగల్ మెట్ర లజీ ప్యాకేజీ కమోడిటీ రూల్స్ ,2011 ప్రకారం రిలయన్స్ స్మార్ట్ పై కేసు నమోదు చేయడం జరిగిందని లీగల్ మెట్రలాజికల్ ఇన్స్పెక్టర్ తెలిపారు.

# నేడే లాయొలా అకాడమీ స్వరోత్సవ సభ

### సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరు




**అల్వాల్, డిసెంబర్ 19 (జనంసాక్షి):** సికింద్రాబాద్ పాత ఆల్వాల్‌లోని లాయొలా అకాడమీ 50 ఏళ్ల సేవా ప్రస్థానాన్ని పురస్కరించుకుని స్వరో?త్సవ వేడుకలను నేడు నిర్వహిస్తోంది. ఈ సందరరేగా శనివారం ఉదయం 10 గంటలకు స్వరో?త్సవ సభ జరగనుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి అనుముల రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా, కేబినెట్ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) విశిష్ట అతిథిగా హాజరవుతారు. మల్కా జ్‌గిరి ఎంపీ ఈటెల రాజేందర్, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు తదితరులు పాల్గొంటారు. కళాశాల చైర్మన్ రేవ్. ఫా. డా. కే.ఏ. స్టానిస్లాస్, ఉస్మానియా వర్సిటీ ఉపకులపతి ప్రొ. కుమార్ మొలుగరం సహా పలువురు విద్యా వేత్తలు విద్యార్థులకు ప్రేరణాత్మక సందేశాలు ఇస్తారు. స్వరోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయని నిర్వాహకులు తెలిపారు.

# సర్పంచ్ భర్తపై హత్యాయత్నం

- కోట్ పల్లి గ్రామంలో ఉద్రిక్త పరిస్థితి
- రోడ్డుపై బైఠాయించి గ్రామస్తుల ఆందోళన
- నిందితులను వెంటనే గుర్తించి అరెస్టు చేయాలని డిమాండ్
- త్వరలో నిందితులను పట్టుకుంటామని డిఎస్పి శ్రీనివాసరెడ్డి హామీతో ఆందోళన విరమించిన గ్రామస్తులు
- తాండూర్ కోట్ పల్లి రోడ్డుపై ట్రాఫిక్ జామ్ ప్రజల ఇక్కట్లు



**వికారాబాద్ జిల్లా బ్యూరో డిసెంబర్ 19 (జనంసాక్షి):** పచ్చని పల్లెల్లో స్థానిక సంస్థల ఎన్నికలు చిచ్చుపెట్టాయి. ఇంతకాలం అన్యోన్యంగా ఉన్న వారి మధ్య పగలు ప్రతీకారాలు పెరిగాయి. ఓటమి గెలుపు జీర్ణించుకోలేక దాడులు ప్రతి దాడులకు పాల్పడుతున్నారు. ఇలాంటి సంఘటన వికారాబాద్ జిల్లా కోట్ పల్లి మండల కేంద్రంలో జరిగింది. వివరాల్లోకి వెళితే కోట్ పల్లి గ్రామ సర్పంచ్ బసమ్మ భర్త సంగయ్య స్వామి పై గురువారం రాత్రి హత్యాయత్నం జరిగింది. గుర్తుతెలియని దుండగులు ముసుగు ధరించి ద్విచక్ర వాహనాలపై వచ్చి సర్పంచ్ భర్త సంగయ్య స్వామి ఇంట్లోకి వెళుతుండగా వెనుక నుంచి దాడి చేశారు. ఈ దాడిలో సర్పంచ్ భర్త సంగయ్య స్వామి తీవ్రంగా గాయపడ్డాడు. ఈ విషయమై ఒక మహిళ ఇరుగుపొరుగు వారికి సమాచారం ఇవ్వడంతో గ్రామస్తులు నిద్ర మేల్కొని గాయపడిన సర్పంచి భర్త సంగయ్య స్వామి దగ్గరకు చేరుకున్నారు. ఆయన పరిస్థితి విషమించడంతో హుటాహుటిన హైదరాబాదులోని యశోద ఆసుపత్రికి తరలించారు. ఇంటి ముందు రోడ్లపై బైకుల శబ్దం అలికిడి రావడంతో ఒక మహిళ జరిగిన సంఘటనలు చూసింది. నిందితులను గుర్తించేలోపు దాడి అనంతరం వారు పరారీ అయ్యారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి డిసిసి అధ్యక్షుడు ధారాసింగ్ ఆసుపత్రికి వెళ్లి సర్పంచ్ భర్తను పరామర్శించారు. ఇటీవల గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున ఇద్దరు వ్యక్తులు పోటీ చేశారు. అలాగే బిజెపి పార్టీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ బిజెపి కార్యాలయాల ముందు ఆందోళన చేపట్టింది. ఇది పూర్తి చేసుకొని ఇంటికి వెళుతుండగా సర్పంచ్ సంగయ్య స్వామి పై దాడి జరిగింది. అంతకు ముందు తాండూర్ ఎమ్మెల్యే మనో రెడ్డి వర్గీయులుగా ముద్రపడ్డ ఇద్దరు కీలక నేతలు పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేశారు. ఈ పోటీలో నువ్వా నేనా అనే విధంగా ఒకే పార్టీ నుంచి ఇద్దరు వ్యక్తులు హోరాహోరీగా ప్రచారం నిర్వహించి విమర్శలు గుప్పించుకున్నారు. అయితే సర్పంచ్ భర్త సంగయ్య స్వామి వర్గంది పై చేయి అయింది. దీంతో ఓటమి గెలుపును జీర్ణించుకోలేక కాంగ్రెస్ పార్టీ మరో వర్గం దాడి చేసిందా అనే విషయంపై మరో వర్గం ఆందోళన చెందుతుంది. అంతేకాకుండా బిజెపి పార్టీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ వారి కార్యాలయాల ముందు ఆందోళనకు పిలుపునివ్వడంతో ఆ పార్టీ వారు జీర్ణించుకోలేక ఏమైనా దాడి చేశారా అనే విషయమై కాంగ్రెస్ పార్టీ నాయకులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా నిందితులను పట్టుకునే అంతవరకు కదిలేది లేదని రోడ్డుపై బైఠాయించి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆందోళనకు దిగారు. తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సంఘటన స్థలానికి రావాలని వికారాబాద్ ఎస్పీ నిందితులను పట్టుకోవడానికి స్పష్టమైన హామీ ఇవ్వాలని ఆందోళన చేశారు. దీంతో తాండూర్ సంగారెడ్డి వెళ్లే రహదారిపై ట్రాఫిక్ సమస్య తలెత్తింది. ఈ విషయం తెలుసుకున్న వికారాబాద్ డిఎస్పి శ్రీనివాసరెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. నిందితులను త్వరలో పట్టుకుంటామని ఆందోళనకారులకు హామీ ఇచ్చారు. సంఘటనపై దర్యాప్తు జరుగుతుందని నిందితులను గుర్తించే ప్రయత్నంలో పోలీసులు ఉన్నారని తెలియజేశారు. కోట్ పల్లి గ్రామంలో సీసీ కెమెరాలు ఉన్నాయని వాటిలో రికార్డ్ అయిన ఆనవాళ్లను బట్టి నిందితులను గుర్తించాలని గ్రామస్తులు డిఎస్పి కి విజ్ఞప్తి చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కోట్ పల్లి తరచు సంఘటనలు జరుగుతున్న కారణంగా పోలీస్ పి కెట్ వేసి శాంతి భద్రతలను రక్షించాలని ప్రజలు విజ్ఞప్తి చేశారు.

# భాజపా కేంద్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌ను కలిసిన అజిత్ సేనాపతి



**శేరిలింగంపల్లి, డిసెంబర్ 19 (జనంసాక్షి) :** భారతీయ జనతా పార్టీ కేంద్ర కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ నితిన్ నబిన్ ను బిజెపి తెలంగాణ సీనియర్ నాయకులు అజిత్ సేనాపతి శుక్రవారం న్యూఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా పలు విషయాలపై నితిన్ నబిన్ అజిత్ సేనాపతికి సూచనలు చేసినట్లు ఆయన వెల్లడించారు. జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షునిగా భారతీయ జనతా పార్టీలో కొనసాగుతున్నప్పటికీ కనీస హోదాను కనబరచకుండా చాలా సర్వసాధారణంగా వ్యవహరించిన నితిన్ భారతీయ జనతా పార్టీ ఔన్నత్యాన్ని మరింత హిమానింప చేయడం జరిగిందని, అలాంటి గొప్ప నాయకుడిని కలుసుకోవడం తనకెంతో స్ఫూర్తిదాయకమన్నారు. ఒక శాసనసభ్యునిగా, బీహార్ రాష్ట్ర మంత్రిగా కొనసాగుతున్న నితిన్ నబిన్ జాతీయ నాయకత్వం ఆలోచనలను ఒక సామాన్య కార్యకర్తలా అమలుపరుస్తూ దేశ వైభవం కోసం, సనాతన ధర్మ పరిరక్షణ కోసం, భాజపా నిర్మాణం కోసం అవిశ్రాంతంగా కృషి చేయడం పార్టీ నిబద్ధతకు నిలువెత్తు నిదర్శనం అన్నారు. నితిన్ స్ఫూర్తిగా తెలంగాణ రాష్ట్రంలో పార్టీ రాష్ట్ర నాయకత్వం అందించే కార్యాచరణను తూచా తప్పకుండా పాటిస్తూ పార్టీని మరింత ముందుకు తీసుకువెళ్లడానికి తాను కూడా ఓ సైనికుడిలా పనిచేస్తానని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రస్తుతం దేశంలో అవకాశవాద రాజకీయాలు, భారతదేశ పతనానికి అంతర్గత శక్తులు చేస్తున్న కృషిని ఎండగట్టాల్సిన అవసరం ఉందని, ప్రతి భారతీయుడు భారతీయ జనతా పార్టీతో కలిసి జాతీయ భావజాలాన్ని పెంపొందించుకొని దేశ నిర్మాణం కోసం పోరాడాల్సిన సమయం ఆసన్నమైందన్నారు.

## అన్నార్తుల ఆకలి తీరుస్తున్న యువకుడు



**షాద్ నగర్ (జనంసాక్షి) :** ఓ 17 ఏళ్ల యువకుడు అన్నార్తుల ఆకలి తీరుస్తున్నాడు. అసలే చలికాలం రోడ్డుపై చలికి వణుకుతున్న వారికి ఆహారాన్ని అందిస్తూ వారి ఆకలి తీరుస్తున్నాడు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణానికి చెందిన చేతన్ లలిత్ కృష్ణ వారి ఆకలి విషయాన్ని తెలుసు కొని ఆహారాన్ని వారికి అందజేస్తూ షాద్ నగర్ ప్రజల మన్ననలను పొందుతున్నాడు. కేవలం 17 ఏళ్ల అతి చిన్న వయసులో ఈ ఆలోచనతో ముందుకెళ్తున్నాడు. అన్ని దానలోకెళ్ల అన్నదాన మే మిన్న అని సమాజంలో ప్రతి ఒక్కరు పేద ప్రజల కష్టాల ను గుర్తించి తమకు తోచిన సహాయ సహకారాలు అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపాడు.

# 23న మీ డబ్బు మీ హక్కు శిబిరం

- కుటుంబాలకు తెలియకుండా బ్యాంకుల్లో ఆర్థికపరమైన ఆస్తులు
- వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**వికారాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 19 (జనంసాక్షి):** డిసెంబర్ 23న 'మీ డబ్బు మీ హక్కు' ప్రత్యేక శిభిరాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. క్లెయిమ్ చేసుకోని ఆర్థికపరమైన ఆస్తులను ప్రజలు తిరిగి పొందేం దుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన మీ డబ్బు మీ హక్కు కార్యక్రమంలో భాగంగా ఈనెల 23న కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రత్యేక శిబిరం నిర్వహిం చనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ శిబిరం కొనసాగనుందని అన్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి త్వశాఖ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా జరుగుతున్న ఈ కార్యక్రమాన్ని కేంద్ర ఆర్థిక మంత్రి అక్టోబర్ 4న గుజరాత్ గాంధీనగర్ లో ప్రారంభించారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా సంవత్సరాల తరబడి క్లెయిమ్ చేయని బ్యాంకు డిపాజిట్లు, షేర్లు, డివిడెంట్లు, మ్యూచువల్ ఫండ్స్, బీమా పాలసీలు తదితర ఆస్తులను వాస్తవ యజమానులు సులువుగా పొందేందుకు ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజల సొమ్ము యాజ మానులకు వెళ్లాలన్న ప్రభుత్వ సంకల్పానికి ఈ కార్యక్రమం నిదర్శనమని పేర్కొన్నారు. ఆర్బిఐ, ఐఆర్డీఐఏ, పీఎఫ్ఆర్డీఏ వంటి జాతీయ స్థాయి సంస్థలు, బ్యాం కులు, భీమా కంపెనీలు ఉమ్మడిగా శిభిరాలను నిర్వహిస్తున్నాయని పేర్కొన్నారు. ఆస్తుల స్వాధీనంపై ప్రజలకు మార్గనిర్దేశం చేయడంతో పాటు, అవ సరమైన పత్రాల పరిశీలన, ధృవీ కరణ చేసుకోవచ్చని వివరించారు. జిల్లావ్యాప్తంగా ఎన్నో కుటుంబాలకు తెలియకుండానే ఆర్థికపరమైన ఆస్తులు మిగిలి ఉండే అవకా శం ఉందని, ఈ శిబిరం ద్వారా ప్రజలు తమ ఆస్తుల వివరాలు తెలుసుకుని, చట్టపరమైన ప్రక్రియను పూర్తి చేసుకుని, క్లెయిమ్ చేసుకోవాలని ఆయన సూచించారు. ముఖ్యంగా బ్యాంకుల్లో 10 సంవత్స రాలకు పైగా క్లెయిమ్ చేసు కోని డిపాజిట్లు ఉన్న పౌరులు, ఆర్బిఐ ఉద్గం వెబ్సైట్ ద్వారా సులభంగా వివరాలు సేకరించి, తదుపరి చర్యలు తీసుకోవచ్చని సూచించారు. ఉద్గం.ఆర్బిఐ. ఓఆర్జీ.ఇన్ వెబ్ సైట్‌లో ఆర్థిక ఆస్తుల వారసత్వం, చిరునామా మార్పులు, వయోధికులు, నిర్జీవమైన బ్యాంకు ఖాతాలు వంటి కారణాల వల్ల అనేక ఆస్తులు క్లెయిమ్ చేయకుండా ఉండిపోయాయని, ఈ కార్యక్రమం ద్వారా వాటిని తిరిగి యాజమానులకు చేరవేయడం ప్రధాన లక్ష్యమని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, తమ ఆస్తులు తనిఖీ చేసుకుని, తగిన పత్రాలతో కలెక్టరేట్ లో నిర్వహించే శిభిరంలో పాల్గొనాలని కలెక్టర్ పేర్కొన్నారు.

# బీహార్ సీఎం నితీష్ క్షమాపణ రాజీనామా చేయాలి

**హాఫిజ్ మొహమ్మద్ జవ్వాద్ అహ్మద్**



**ఖమ్మం టౌన్ (జనంసాక్షి):** బీహార్ ముఖ్యమంత్రి నితీష్ ఇటీవల బీహార్ లో జరిగిన ఒక కార్యక్రమంలో ముస్లిం మహిళ వైద్యురాలి హిజాబ్ లాగడమనే చర్య హీనం, అనైతికం, రాజ్యాంగ విరుద్ధం, మత మనోభావాలతో పాటు మగువల అభిజాత్యానికి మన ప్రజాస్వామ్య స్ఫూర్తికి గొడ్డలి వేటు వంటిదని, ముఖ్యమంత్రి నితీష్ ఆ వైద్యురాలికి క్షమాపణ చెప్పడంతో పాటు వెంటనే రాజీనామా చేయాలని అవామే హింద్ అండ్ చారిటబుల్ ఫౌండేషన్ చైర్మన్ హాఫిజ్ మొహమ్మద్ జవ్వాద్ అహ్మద్ శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. భారత దేశం ప్రజాస్వామిక దేశమని ఇక్కడ రాజ్యాంగం అన్నీ మతాల వారికి, వారి, వారి మత ఆచారాలతో పాటు వేషధారణ పట్ల స్వేఛ్ఛ కల్పించిందని తెలిపారు. ఈ విషయం ముఖ్యమంత్రి నితీష్ కుమార్ కు తెలియదా అంటూ ప్రశ్నించారు. వయసు పెరగటం వల్ల ఆయనకు మతి బ్రహ్మణ కలిగినట్లుంది లేదా భారతీయ జనతా పార్టీతో అంట కాగడంతో హిందూ ముస్లిం అనే వివక్షత జాడ్యం ఇంజెక్ట్ అయినట్లు అనిపిస్తోందని ఆరోపించారు. గత 11 సంవత్సరాల నుండి బీజేపీ తా ను పాలిస్తు న్న రాష్ట్రాలలో హిందూ ముస్లిం అనే వివక్షతను ఏ విధంగా పోషించిందో ఒక ప్రత్యేక వర్గంపై అనేక రకాల పీడన ఏ విధంగా చేస్తుందో ... అలాంటి వాటికి సీఎం నితీష్ కుమార్ ప్రభావితం అయినా ,లేకున్నా , వయసు పెరిగినప్పటికీ సామర్థ్యం ఉన్నప్పటికీ ... హిజాబ్ లాగటం అనే చర్య మాత్రం క్షమించరానిదని వెంటనే బహిరంగంగా బీహార్ సీఎం నితీష్ క్షమాపణలు చెప్పటంతో పాటు రాజీనామా చేయాలని అవామే హింద్ వెల్ఫేర్ అండ్ చారిటబుల్ ఫౌండేషన్ చైర్మన్ హాఫిజ్ మొహమ్మద్ జవ్వాద్ అహ్మద్ డిమాండ్ చేశారు. త్వరలో ఈ విషయంపై అన్ని వర్గాలతో చర్చించి , ఖమ్మం నగరంలో మహిళల ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన తలపెట్టనున్నట్లు ప్రకటించారు.

## ఓటు వేయలేదని ఇరువురి మధ్య ఘర్షణ



**యాచారం, డిసెంబర్ 19(జనంసాక్షి):** తనకు ఓటు వేయలేదని ఓ వ్యక్తిని తీవ్రంగా గాయ పరిచిన సంఘటన యాచారం మండలం పరిధిలోని చౌదర్పల్లి గ్రామంలో చోటుచేసుకుంది. 8వ వార్డు సభ్యులుగా పోటీ చేసిన బొద్రమోని రవీందర్ (రాజు)కు ఓటు వేయలేదని రవీందర్ తల్లి నాగమణి, రాజేష్, తండ్రి నారాయణ లు అదే వార్డుకు చెందిన బొద్రమోని మల్లేష్ ను తన పిల్లలను స్కూల్ బస్సు ఎక్కించే సమయ ంలో వారు అతని బండికి అడ్డుగా వచ్చి తీవ్రం గా కొట్టి గాయపరిచారు. రవీందర్ కూడా వచ్చి చంపే ప్రయత్నం చేయండంతో విషయంపై మల్లేష్ యాచారం పోలీస్ స్టేషన్ వారిపై చర్యలు తీసుకోవాలని పిర్యాదు చేశారు.

# హైదరాబాద్ నగరం పెట్టుబడులకు అనుకూలం

- భారత్- అమెరికా మధ్య మంచి వ్యాపార సంబంధాలు
- యూఎస్ ఇండియ బిజినెస్ రిలేషన్షిప్ ప్రారంభ సెషన్ లో మధుయాష్కిగౌడ్




**హయత్ నగర్, డిసెంబర్ 19 (జనంసాక్షి):** అమెరికన్ తెలుగు అసోసియేషన్ (ఆట) ఆధ్వర్యం లో గచ్చిబౌలి లోని టీహబ్ లో జరిగిన యూఎస్, ఇండియా బిజినెస్ రిలేషన్ షిప్ ప్రారంభ సెషన్ కు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, యూఎస్ కాన్సులేట్ జనరల్ ( హైదరాబాద్ ) లారా విలియమ్స్ లతో కలిసి టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధు యాష్కి గౌడ్ హాజరయ్యారు. ఈ సందరేగా మధుయాష్కిగౌడ్ మాట్లాడుతూ పెట్టుబడులకు తెలంగాణ రాష్ట్రం ఎంతో అనుకూలమన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా హైదరాబాద్ నగరానికి అన్ని రకాల అవకాశాలు ఉన్నాయన్నారు. ఇటీవల జరిగిన గ్లోబల్ సమ్మిట్‌లో పలు దేశాల కంపెనీలు తెలంగాణలో పెట్టుబడులకు ఆసక్తి చూపా యన్నారు. ఈ విషయంలో సీఎం రేవంత్ రెడ్డి ముందు చూపుతో వ్యవహరిస్తున్నారన్నారు. అతిపెద్ద ప్రజాస్వామ్య దేశాలు అయిన అమెరికా భారత్ కు మధ్య మంచి వ్యాపార సంబంధాలు ఉన్నాయన్నారు. వ్యాపార, వాణిజ్య రంగంలోనే యువతకు అధిక సంఖ్యలో ఉపాధి, ఉద్యోగాలు లభిస్తున్నాయని వారు తెలియజేశారు. మెరుగైన వ్యాపార సంబంధాల కొనసాగింపునకు అమెరికా కూడా భారత్ నుంచి ఎగుమతులపై టారిఫ్ లను నియంత్రించాలని వారు సూచిం చారు. యూఎస్ ఇండియా బిజినెస్ రిలేషన్షిప్ పై సదస్సు నిర్వహించినందుకు ఆట ప్రతినిధులను వారు అభినందిం చారు. ఈ కార్యక్రమంలో ఆట అధ్యక్షుడు జయంత్ రెడ్డి, ప్రతినిధులు సతీష్, గౌతం రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మహా సాంస్కృతిక వేడుక హైడ్.ఆర్ట్ 2025 ఆరంభం

**ప్రత్యేక ఆకర్షణగా ఎంఎఫ్ హుస్సేన్, ఎస్హెచ్ రజా కళాఖండాలు**



**హైదరాబాద్ డిసెంబర్ 19 (జనంసాక్షి):** కుంచె విదిల్చిన కాంతి రేఖలు, చేతిలో ప్రాణం పోసుకున్న అద్భుత కళాఖండాలు సృజనాత్మకతకు తార్కాణంగా నిలిచాయి. ఇవి కళ్ల ముందు ఆవిష్కృతమవుతుంటే భాగ్యనగరం నడిబొడ్డున కళా వసంతం వికసించిందా? అనే భావన కలగక మానదు. ఈ వారసత్వపు గుర్తులు 'హైడ్.ఆర్ట్ 2025' వేదికపై ఒక అద్భుత దృశ్య కావ్యంగా రూపుదిద్దుకున్నాయి. ఇది ప్రదర్శనగా మాత్రమే కాకుండా భారతీయ కళా వైభవాన్ని తరతరాలకు పరిచయం చేసే వేదికగా నిలుస్తుందనడంలో ఎటువంటి సందేహం లేదు. ఈ మహా సాంస్కృతిక వేడుకను నానక్‌రామ్‌గూడలో నవనామి ఈయాన్ హైదరాబాద్‌లో ముఖ్య అతిథి ప్రముఖ సినీ దర్శకుడు శేఖర్ కమ్ముల ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరానికి ఇలాంటి ఒక కార్యక్రమం అవసరమని ఎప్పటి నుంచో భావిస్తున్నానని పేర్కొన్నారు. ఢిల్లీ, ముంబయి వంటి నగరాల్లో కళా ప్రదర్శనలు విరివిగా జరుగుతున్నాయన్నారు. కళాభిమానులు వాటిని ప్రోత్సహిస్తూ సంబరంగా జరుపుకు ంటున్నారని తెలిపారు. గౌరవ అతిథి మల్లారెడ్డి హెల్త్ సిటీ, విద్యాపీఠ్ వైస్ చైర్మన్ డాక్టర్ ప్రీతి రెడ్డి మాట్లాడుతూ కళ హద్దుల్లేని స్వభావం తో పుడుతుందన్నారు. అది ఎక్కడి నుం చి వస్తుందో ముందుగా తెలియదన్నారు. ఈ ప్రత్యేక కళా ప్రదర్శనను హైదరాబాద్‌కు తీసుకు వచ్చిన అన్నపూర్ణకు అభినందనలు తెలిపారు. హైడ్.ఆర్ట్ క్యూరేటర్, షో డైరెక్టర్ అన్నపూర్ణ మడిపడిగ మాట్లాడుతూ హైదరాబాద్ చివరకు తన సిగ్నేచర్ ఆర్ట్ ఫెస్టివల్‌కు ఆతిథ్యం ఇచ్చిందన్నారు. ఈ హైడ్.ఆర్ట్ 2025 ద్వారా రెండు వందల మందికి పైగా కళాకా రులు ఒకే వేదికపై కలుస్తున్నారని చెప్పారు. నవనామి ప్రాజె క్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సీఎంఓ, బిజినెస్ హెడ్ ఆర్ నవీన్ కుమార్ మాట్లాడుతూ కళ, డిజైన్ కలిసినప్పుడు సాంస్కృతిక వాతావరణం మరింత సుసంపన్నమవుతుందని చెప్పారు. ఇదే ఆలోచన మమ్మల్ని హైడ్.ఆర్ట్ 2025తో కలిసేటట్టు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో నవనామి ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ కృష్ణ కాంత్ కోటగిరి పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ సాగులో నిర్దేశించిన ప్రగతిని సకాలంలో పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**




**వరంగల్ ప్రతినిధి, డిసెంబర్ 19 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆయిల్ ఫామ్ విస్తరణ (ఆయిల్ పామ్ సాగు) పథకంను జిల్లాలో సకాలంలో అమలు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సంబంధిత అధికారులను ఆదేశించారు.

జిల్లాకు కేటాయించిన 4250 ఎకరాల లక్ష్యాన్ని ఉద్యాన , వ్యవసాయ శాఖలు సంయుక్తంగా పూర్తి చేయాలని సూచించారు. రైతులను గుర్తించి ఆయిల్ ఫామ్ సాగు వైపు ప్రోత్సహించడంతో పాటు, ప్రభుత్వం అందిస్తున్న రాయితీలు, సబ్సిడీలపై అవగాహన కల్పించి సాగుకు అవసరమైన సహకారం అందించాలని తెలిపారు. ప్రతి క్లస్టర్‌లో ఉన్న వ్యవసాయ విస్తరణ అధికారి తమకు నిర్దేశించిన 35 ఎకరాల లక్ష్యాన్ని సాధించాలన్నారు.మండలాల వారిగా అవగా హన సదస్సులు నిర్వహించి ఆయిల్ ఫామ్ సాగు లాభాలను రైతులకు వివరించి, సాగు విస్తీర్ణం పెరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**రైతులకు మొబైల్ యాప్ ద్వారా యూరియా**

సాగుదారులకు సకాలంలో ఎరువులు అందేలా చూడటం, ఎరువుల విక్రయ కేంద్రాల వద్ద రద్దీని తగ్గించడం కోసం తెలంగాణ ప్రభుత్వం డిసెంబర్ 22 నుండి మొబైల్ యాప్ ద్వారా ఎరువుల పంపిణీ చేయాలని నిర్ణయించినదని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. పట్టాదారు పాస్ బుక్ హోల్డర్లు తమ పట్టాదారు పాస్ బుక్ నంబర్‌తో నేరుగా లాగిన్ అవ్వవచ్చని, పట్టా లేని రైతులు ఆధార్ కార్డు ద్వారా రిజిస్టర్ అవ్వాలని,వీరు ఎరువులు తీసుకునేటప్పుడు ఆధార్ కార్డును తప్పనిసరిగా చూపించాలని, కౌలు రైతులు భూ యజమాని యొక్క పట్టాదారు పాస్ బుక్ నంబర్‌ను నమోదు చేసి యజమాని మొబైల్ నంబర్‌కు వచ్చే ఓటిపి ద్వారా ధృవీకరణ పూర్తి చేసుకున్న తరువాత తమ ఆధార్ నంబర్, పేరు, తండ్రి పేరు నమోదు చేయాలని తమ మొబైల్ నంబర్‌కు వచ్చే ఓటిపి ని వెరిఫై చేసిన తరువాత యూరియా బ్యాగ్స్ బుకింగ్ చేసుకోవాలన్నారు. సాగు విస్తీర్ణాన్ని బట్టి ఎరువులు విడతల్లో తీసుకోవాలని 0-1 ఎకరం వరకు మొత్తం బస్తాలను 1 వాయిదాలో తీసుకోవాలని, 1-5 ఎకరాల వరకు ఎరువులను 2 వాయిదాల్లో తీసుకోవాలని, 5-20 ఎకరాలవరకు ఎరువులను 3 వాయిదాల్లో తీసుకోవాలని, 20 ఎకరాల కంటే ఎక్కువ ఉంటే 4 వాయిదాల్లో తీసుకోవాలని సూచించారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు రెకమెండ్ చేసిన ఎరువులు, కాగా,సాగు చేస్తున్న పంట విస్తీర్ణం ఆధారంగా మీకు గరిష్టంగా ఎన్ని బస్తాలు లభిస్తాయో యాప్ స్వయంగా లెక్కిస్తుందని తెలిపారు. ఒక విడత ఎరువులు తీసుకున్న తర్వాత, తదుపరి స్లాట్ బుకింగ్ చేసుకోవడానికి ఖచ్చితంగా 15 రోజుల వ్యవధి ఉండాలని యాప్‌లో స్లాట్ బుక్ చేసుకున్న 24 గంటలలోపు సంబంధిత డీలర్ వద్దకు వెళ్లి ఎరువులు తీసుకోవాలని లేనిపక్షంలో ఆ బుకింగ్ రద్దవుతుందని తెలియజేసారు. యూరియా బుక్ చేసుకున్న రైతులు జిల్లా లో ఎ ఎరువులు దుకాణం లో ఐనా యూరియా బస్తాలు కొనుగోలు చేయ వచ్చునని అన్నారు. ఈ నేపథ్యంలో మండల క్లస్టర్ స్థాయి వ్యవసాయ అధికారులకు యాప్ వినియోగంపై అవగాహన మరియు శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ గారు, జిల్లా ఉద్యాన అధికారి శ్రీనివాస్ రావు , ఆయిల్ పామ్ కంపెనీ జనరల్ మేనేజర్ సతీష్ నారాయణ, వ్యవసాయ అధికారులు, ఉద్యాన అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, ఆయిల్ ఫామ్ కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల శారీరక మానసిక అభివృద్ధికి క్రీడలు



**జిల్లా స్థాయి గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ - 2025 ప్రారంభం చేసిన మంత్రి కొండా సురేఖ**

**వరంగల్ ప్రతినిధి, డిసెంబర్ 19(జనంసాక్షి):** క్రీడల ద్వారా విద్యార్థుల్లో శారీరక దారుఢ్యం తో పాటు మానసిక అభివృద్ధికి ఆటలు దోహదపడతాయని క్రీడల్లో విద్యార్థులు నైపుణ్యాలను ప్రదర్శించడానికి సద్వినియోగం చేసుకోవాలని దేవాదాయ ధర్మాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. శుక్రవారం వరంగల్ జిల్లాలోని టీజీఎంఆర్ఎస్ జూనియర్ కాలేజ్‌లో జిల్లా పరిధి గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్-2025 కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి దేవా దాయ, ధర్మాదాయ, అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడా పోటీలను ప్రారం భించారు.ఈ కార్యక్రమంలో టీచర్స్ ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి ,స్కూల్ యాజమాన్యం, అధ్యాపకులు, క్రీడా నిర్వాహకులు, విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి 8 పాఠశాలల నుండి 600 మంది విద్యార్థు లు పాల్గొననున్నారు.ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ, విద్యార్థుల శారీరక, మానసిక అభివృద్ధికి క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని, క్రీడల ద్వారా క్రమశిక్షణ, నాయకత్వ గుణాలు పెంపొం దుతాయని తెలిపారు.

విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ కనబరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, ఆర్డీవో సుమ, బీఎండబ్ల్యూ రమేష్, ఆర్ ఎల్ సి జంగా సతీష్, కార్పొరేటర్ సువర్ణ, మైనారిటీ రెసిడెన్షి యల్ ప్రిన్సిపల్ , సిబ్బంది పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలను విక్రయిస్తుండగా మాదాపూర్‌లో వ్యక్తి అరెస్ట్

**శేరిలింగంపల్లి, డిసెంబర్ 19 (జనంసాక్షి) :** సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మాదకద్రవ్యాల సరఫరా, వినియోగం యదేచ్చగా కొనసాగుతుంది. పోలీసు అధికారుల ఉదాసీన వైఖరో, భారత చట్టాలలో ఉన్న లోసుగులో అర్థం కావట్లేదు కానీ... అమ్మేవాడు అమ్ముతున్నాడు, కొనేవాడు కొంటున్నాడు. నెలలో కనీసం ఐదు నుంచి పది సందర్భాలు అనధికారికంగా మాదకద్రవ్యాల సరఫరా కొనసాగుతున్నట్లు, ఇందులో కనీసం 50 శాతం కూడా పోలీసుల వద్దకు సమాచారం చేరకపోవడం సైబరాబాద్ లో పెట్రేగిపోతున్న మత్తు పదార్థాల విస్తరణ సంస్కృతికి అద్దం పడుతోంది. దొరికితేనే దొంగలు, లేదంటే దొరలు అన్న చందంగా చాప కింద నీరులా అంతకంతకు విస్తరిస్తున్న మాదకద్రవ్యాల విష సంస్కృతి మున్ముందు ఎలాంటి దారుణ పరిస్థితులకు వూతమివ్వనుందో అంతు పట్టడం లేదని పలువురు సామాజికవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మాదకద్రవ్యాల విషయంలో భారత న్యాయవ్యవస్థలో అనేక మార్పులు చోటు చేసుకోవాల్సిన పరిస్థితి ఉందని, వాటిని సరఫరా చేసే వ్యక్తులు ఏమాత్రం జంకూ బెంకూ లేకుండా సైబరాబాద్ పరిధిలోకి మతపదార్థాలను తీసుకొచ్చి అమ్ముతు ఒడడం పోలీసు వ్యవస్థ పట్ల, భారత న్యాయ చట్టాలపట్ల కనీస భయం లేకపోవడమేనని విద్యావంతులు స్పష్టం చేస్తున్నారు. పరిధిలో పలువురు ఐటి ఉద్యోగులకు గాంజా, ఎండిఎంఏ డ్రగ్స్ ని అమ్మడానికి ప్రయత్నిస్తున్న విషయాన్ని పసిగట్టిన మాదాపూర్ ఎస్ఓటి విభాగం పోలీసులు అతనిని అదుపులోకి తీసుకొని విచారించగా మహారాష్ట్ర నాందేడ్ నుంచి గంజాయిని తెచ్చి ఐటి ఉద్యోగులకు విక్రయిస్తున్నట్లు నేరాన్ని అంగీకరించడం జరిగిందని అధికారులు వివరించారు. సోహెల్ వద్ద నుండి ఐదుగురు వ్యక్తులు గాంజాను కొనుగోలు చేసినట్లు గ్రహించి వారిని అదుపులోకి తీసుకోవడంతో పాటు సుహేల్ వద్దనుండి 17 కిలోల ఎండు గంజా, ఎండిఎంఏ డ్రగ్ ను స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు.

జనంసాక్షి
www.janamsakshi.org
శనివారం
20 డిసెంబర్ 2025

# రెండేండ్లలోనే తెలంగాణకు కొత్త దిశ


- ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకున్నాం
- మారుతున్న కాలానికి అనుగుణంగా పనితీరు మారాలి
- జిల్లా ప్రజా సంబంధాల అధికారుల వర్క్‌షాపులో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



హైదరాబాద్ (జనంసాక్షి) : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం, రెండేళ్ల పాలనలోనే తెలంగాణకు స్పష్టమైన కొత్త దిశను చూపించిందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రజలు కోరుకున్న మార్పును కేవలం రెండేండ్లలోనే ప్రజల కళ్ల ముందే నిలబెట్టామని తెలిపారు. ప్రజల నమ్మకాన్ని, విశ్వాసాన్ని ప్రజా ప్రభుత్వం నిలబెట్టుకుందని స్పష్టం చేశారు. తెలంగాణ సమాచార పౌర సంబంధాల శాఖ, మీడియా అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో నాంపల్లిలోని మీడియా అకాడమీలో జిల్లా ప్రజా సంబంధాల అధికారులతో శుక్రవారం నిర్వహించిన పునశ్చరణ తరగతులకు మంత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాము అధికారం చేపట్టినప్పుడు తెలంగాణ అన్ని రంగాల్లో తీవ్రమైన సంక్షోభంలో ఉందని, ఒక్కో మెట్టు ఎక్కుతూ ఆ సంక్షోభం నుంచి బయటపడి అభివృద్ధి, సంక్షేమాలను పరుగులు పెట్టిస్తున్నామని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ పేదవాడికి అండగా నిలిచామని తెలిపారు. వ్యవసాయం, విద్య, వైద్యం, గృహ నిర్మాణం, సన్నబియ్యం పంపిణీ, రేషన్ కార్డులు, ఉపాధి కల్పన వంటి ప్రతి రంగంలో ప్రజా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలబెడుతున్నాయన్నారు. ప్రభుత్వం చేస్తున్న మంచి కార్యక్రమాలు ఆశించిన స్థాయిలో ప్రజల్లోకి చేరడం లేదన్నారు. ప్రజలకూ ప్రభుత్వానికీ వారధిగా ఉండాల్సిన ప్రజా సంబంధాల అధికారుల పాత్ర మరింత బలోపేతం కావాల్సిన అవసరం ఉందని సూచించారు. ప్రస్తుత మీడియా మార్పులకు అనుగుణంగా ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా తోపాటు డిజిటల్ మీడియా సమన్వయంతో ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. వేగంగా విస్తరిస్తున్న సోషల్ మీడియాను ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ప్రచారానికి శక్తివంతమైన సాధనంగా వినియోగించాలని అన్నారు. క్షేత్రస్థాయికి వెళ్లి విజయవంతంగా అమలవుతున్న ప్రభుత్వ పథకాలను ప్రత్యక్షంగా పరిశీలించి, వాటిని ప్రజలకు చేరేలా సృజనాత్మక ప్రచారం చేయాలని ఆదేశించారు. ప్రతి జిల్లాకు సమర్థవంతమైన డీపీఆర్‌వోల నియమించాలని, ఇతర విభాగాలలో ఉన్నవారి డిప్యూటేషన్‌లను రద్దు చేయాలని, అర్హులైన ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలని, ఈ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని ఐ అండ్ పీఆర్ కమిషనర్‌ను మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి,ఐడీసీ చైర్మన్ మువ్వ విజయబాబు, ఐ అండ్ పీఆర్ స్పెషల్ కమిషనర్ సిహెచ్. ప్రియాంక, సీఎం సీపీఆర్వో జి.మల్సూర్ తదితరులు పాల్గొన్నారు.

# నైనీలో థర్మల్ పవర్ ప్లాంట్ ఏర్పాటుపై ఆలోచన చేస్తాం

- ఒరిస్సా సీఎం మోహన్ చరణ్ మాంజీతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



హైదరాబాద్ (జనంసాక్షి) : సింగరేణి ఆధ్వర్యంలో కొనసాగుతున్న నైనీ కోల్ బ్లాక్ పిట్ హెడ్ వద్ద థర్మల్ పవర్ ప్లాంట్ ఏర్పాటు సాధ్య అసాధ్యాల పై తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు తెలంగాణ అధికారుల బృందం అధ్యయనం చేస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. గురువారం ఒడిస్సా సీఎం మోహన్ చరణ్ మాంజీతో బేగంపేటలోని ఓ హెూటల్లో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన ఇంధన శాఖ అధికారుల బృందం నైనీ ప్రాంతాన్ని సందర్శించి అంచనాలు రూపొందిస్తుందని తదుపరి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తగు నిర్ణయం తీసుకుంటుందని డిప్యూటీ సీఎం వివరించారు. సమావేశంలో ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ విట్టల్, సింగరేణి సిఎండి కృష్ణ భాస్కర్ సింగరేణి అధికారులు సత్యనారాయణ, తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.

# ఐటి ఉద్యోగులే టార్గెట్‌గా గంజాయి సరఫరా

- రాయదుర్గంలో భారీగా గంజాయి స్వాధీనం

హైదరాబాద్, డిసెంబర్ 19 (జనంసాక్షి) : రాష్ట్రంలో గంజాయి సరఫరాను అడ్డుకునేందుకు పోలీసులు అనేక రకాలుగా చర్యలు తీసుకుంటున్నారు. గంజాయిని అమ్ముతున్నా, కొనుగోలు చేసినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరికలు జారీ చేస్తున్నారు. అయినప్పటికీ ఎక్కడో చోట గంజాయి సరఫరా జరుగుతూ పట్టుబడటం పోలీసులకు సవాల్‌గా మారింది. తాజాగా నగరంలోని రాయదుర్గం పోలీస్‌స్టేషన్‌లో భారీగా గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఐటీ ఉద్యోగులే టార్గెట్‌గా గంజాయి సరఫరా చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. పక్కా సమాచారంతో రంగంలోకి దిగిన మాదాపూర్ ఎస్వోటీ పోలీసులు.. గంజాయి సరఫరా చేస్తున్న సోహెల్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుని వద్ద నుంచి 17 కేజీల గంజాయి, 2 గ్రాముల ఎండీఎంఏ (ఓజీకుష్) డ్రగ్‌ను స్వాధీనం చేసుకున్నారు. మహారాష్ట్రలోని నాందేడ్ నుంచి గంజాయి తెచ్చి ఐటీ ఉద్యోగులకు నిందితుడు సోహెల్ సరఫరా చేస్తున్నట్లు పోలీసుల విచారణలో బయటపడింది. సోహెల్‌తో పాటు గంజాయి వినియోగించిన ఐదు మంది కన్స్యూమర్లను అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసిన రాయదుర్గం పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# మహాత్ముని పేరు తొలగించినా జనం గుండెల్లో ఉంటారు

- కేంద్రం ఉపాధి పని దినాలపై స్పష్టత ఇవ్వలేదు
- ఎంపీ మల్లు రవి



న్యూఢిల్లీ (జనంసాక్షి) : గ్రామీణ ఉపాధి హామీ పథకానికి మహాత్ముని పేరు తొలగించినంత మాత్రాన ఆయన్ని మరిచిపోరని, జాతిపితగా ఆయన్ని దేశ ప్రజలు గౌరవిస్తూనే ఉంటారని ఎంపీ మల్లు రవి అన్నారు. న్యూఢిల్లీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాంతో కలిసి మాట్లాడారు. ఈ పార్లమెంటు సమావేశాల్లో ముఖ్యంగా గ్రామీణ ఉపాధి హామీ పథకానికి సంబంధించి కొత్త బిల్లును ప్రవేశపెట్టారని, ఈ బిల్లు ప్రకారం మహాత్మా గాంధీ పేరును ఆ పథకానికి తొలగించారని, అలాగే పని దినాలపై స్పష్టత లేదు. బడ్జెట్ కేటాయింపు కూడా గందరగోళంగా ఉందని అన్నారు. గతంలో 90 శాతం కేంద్ర ప్రభుత్వం 10% రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు కేటాయించేవని, కానీ ఈ కొత్త బిల్లు ప్రకారం.. కేంద్రం తన వాటాను 60 శాతానికి తగ్గించిందని తెలిపారు. కీలకమైన బిల్లులు ప్రజాభిప్రాయానికి ప్రజాభీషానికి వ్యతిరేకంగా ఉన్నాయన్నారు. ఎస్ఐఆర్, ఉపాధి హామీ పథకానికి గాంధీజీ పేరును తొలగించడంపై తీవ్రంగా వ్యతిరేకించామన్నారు. తాను ఎస్ఐఆర్ వల్ల ఎక్కువగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు ఓటు హక్కును కోల్పోతున్నారని చర్చ సందర్భంగా చెపాపనన్నారు. ఎస్ఐఆర్ లో భాగంగా అడిగే ధ్రువపత్రాలు ఇవ్వడం ఈ వర్గాలకు సాధ్యం కాదున్నారు. మోడీ ప్రభుత్వం ఒక డిక్టేటర్ లాగా పనిచేసిందని, దాదాపు 250 మంది ఎంపీలు స్పీకర్ వెల వద్ద వ్యతిరేకంగా నినాదాలు చేస్తుంటే.. కనీసం పట్టించుకోకుండా గ్రామీణ్ – వీబీ జీరామ్‌జీ బిల్లు–2025 బిల్లును పాస్ చేస్తున్నట్లు ప్రకటించారని తెలిపారు. ఆ బిల్లును స్టాండింగ్ కమిటీకి పంపాలని సూచించిన పట్టించుకోలేదన్నారు.

అనంతరం మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్ మాట్లాడుతూ దేశాన్ని బ్రిటిష్ పాలకులు పరిపాలించినప్పుడు హథీరాం మఠాన్ని నిర్మించారని, 600 ఎకరాల భూమిని కేటాయించారని, ఆ భూములను అమ్మేశారని, అనంతరం మఠం కోసం ట్రస్టును ఏర్పాటు చేశారు. అయితే ఇటీవల తిరుమల కొండపై ఉన్న హథీరాం మఠానికి సంబంధించిన నిర్మాణాన్ని కూల్చేస్తున్నారని, కూల్చవద్దని మేము ఏపీ సీఎం చంద్రబాబును కోరామని తెలిపారు. గతంలో జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు టీటీడీలో బంజారా జాతికి చెందిన వ్యక్తిని బోర్డు మెంబర్‌గా నియమించారు. ఇప్పుడు చంద్రబాబు ఆ అవకాశం ఇవ్వలేదన్నారు. ఏపీకి చెందిన బంజారా జాతి వ్యక్తికి టిటిడి బోర్డులో అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ విలేఖరుల సమావేశంలో.. తెలంగాణ కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ (సీపీపీ) కన్వీనర్ మల్లు రవితో పాటు.. ఎంపీ బలరాం నాయక్, రామసహాయం రఘురాంరెడ్డి పాల్గొన్నారు.

# గాంధీ పేరు తొలగించడం ఆక్షేపణీయం

- ఇది దేశ సమాఖ్య వ్యవస్థపై జరుగుతున్న దాడి
- మాజీ మంత్రి హరీష్ రావు



హైదరాబాద్ (జనంసాక్షి) : ఉపాధి హామీ పథకానికి ఉన్న మహాత్మా గాంధీ పేరును తొలగించి వికసిత్ భారత్ జీ రామ్ జీగా మార్చడం అత్యంత ఆక్షేపణీయమని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రతిపాదించిన ఈ కొత్త బిల్లు కేవలం ఒక పేరు మార్పు మాత్రమే కాదని ఇది దేశ సమాఖ్య వ్యవస్థపై జరుగుతున్న ప్రత్యక్ష దాడి అని తీవ్రంగా మండిపడ్డారు. ఈ మేరకు ఆయన ఎక్స్ (ట్విట్టర్) వేదికగా కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ఎండగట్టారు. పథకంలో 60:40 నిధుల నిష్పత్తిని తెరపైకి తెచ్చి కేంద్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా ఉపాధి హామీ పథకాన్ని బలహీనపరచాలని చూస్తోందని హరీష్ రావు విమర్శించారు. ఈ నిబంధన వల్ల రాష్ట్రాలపై అదనపు ఆర్థిక భారం పడుతుందని ఇది పేదలకు పని కల్పించే పథకాన్ని దెబ్బతీయడమేనని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రాల అధికారాలను తగ్గిస్తూ కేంద్రం తన పెత్తనాన్ని పెంచుకోవడానికి ఈ బిల్లును ఒక ఆయుధంగా వాడుకుంటోందని, ఇది రాజ్యాంగం కల్పించిన రాష్ట్రాల స్వయంప్రతిపత్తిని కాలరాయడమేనని ఆయన తెలిపారు. ముఖ్యంగా ఈ కీలక విషయంలో కాంగ్రెస్ పార్టీ వహిస్తున్న మౌనాన్ని హరీష్ రావు తప్పుబట్టారు. 60:40 నిష్పత్తి వల్ల రాష్ట్రాలకు జరిగే అన్యాయాన్ని ప్రశ్నించకుండా కాంగ్రెస్ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం వెనుక ఉన్న కపటత్వాన్ని ఆయన ఎండగట్టారు. బయట సమాఖ్య వ్యవస్థ గురించి, రాష్ట్రాల హక్కుల గురించి మాట్లాడే కాంగ్రెస్.. పార్లమెంట్ లోపల మాత్రం రాష్ట్రాలను బలహీనపరిచే బీజేపీ చర్యలకు లోపాయికారీగా మద్దతు ఇస్తోందని అన్నారు. అధికార కేంద్రీకరణ విషయంలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు రెండూ ఒకే నాణేనికి రెండు ముఖాలు అని ఈ బిల్లు ద్వారా మరోసారి స్పష్టమైందన్నారు. నిరుపేదలకు పని కల్పించే ఈ పథకాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటూ దీనిని సంస్కరణగా చిత్రీకరించడం హాస్యాస్పదమని హరీష్ రావు పేర్కొన్నారు. ఇది ముమ్మాటికీ సమాఖ్య స్ఫూర్తిపై జరుగుతున్న దాడి అని రాష్ట్రాలను ఆర్థికంగా ఇబ్బందుల్లోకి నెట్టే ఏ నిర్ణయమైనా దేశాభివృద్ధికి విఘాతమని ఆయన స్పష్టం చేశారు. ఉపాధి హామీ చట్టాన్ని దాని మౌలిక స్వరూపం దెబ్బతినకుండా కాపాడాలని, గాంధీ గారి పేరును యథావిధిగా కొనసాగిస్తూ రాష్ట్రాల హక్కులను గౌరవించాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

# శ్రీశైలం పర్యటనలో ఎన్నికల ప్రధానాధికారి జ్ఞానేశ్ కుమార్

నాగర్‌కర్నూలు, డిసెంబరు19 (జనంసాక్షి) : భారత ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్ హైదరాబాద్ చేరుకున్నారు. శ్రీశైలం వెళ్లే క్రమంలో నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ స్వాగతం పలికారు. శుక్రవారం భారత ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్ కుటుంబ సమేతంగా కలిసి శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి, అమ్మవార్లను దర్శించుకునేందుకు ఢిల్లీ నుండి ప్రత్యేక విమానంలో శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్నారు. అక్కడి నుండి నేరుగా రోడ్డు మార్గాన శ్రీశైలం దర్శనానికి వెళ్తూ మార్గమధ్యంలో నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మున్ననూర్ గ్రామ పరిధిలో ఉన్న తెలంగాణ టూరిజం మృగవాణి గెస్ట్ హౌస్‌కు చేరుకున్నారు. భారతదేశ ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్ కు నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ గణపట్ రావు పాటిల్, నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ కే కార్తీక్ పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు.



# వికారాబాద్ జిల్లాలో దారుణం

- కట్టుకున్న భర్తే కాలయముడయ్యాడు
- దుడ్డుకర్రతో కొట్టి చంపిన దుండగుడు

వికారాబాద్, డిసెంబర్19 (జనంసాక్షి) : వికారాబాద్ జిల్లాలో దారుణం జరిగింది. ప్రేమించి పెళ్లాడిన వాడే ఆమె పాలిట కాలయముడయ్యాడు. పెళ్లయినప్పటి నుంచి అదనపు కట్నం కోసం చిత్రవధలకు గురిచేశాడు. చివరకు విచక్షణా రహితంగా కొట్టి చంపేశాడు. ఈ దారుణ ఘటన వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలో గురువారం చోటుచేసుకుంది. తాజాగా ఈ కిరాతకానికి సంబంధించిన వీడియో బయటకొచ్చింది. వివరాల్లోకి వెళ్తే.. వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణంలోని సాయిపూర్‌కు చెందిన పరమేశ్, అనూష (22) ప్రేమించుకున్నారు. పరమేశ్ పట్టుబట్టడంతో అతని తల్లిదండ్రులకు ఇష్టం లేకపోయినా సరే, 8 నెలల క్రితం పెళ్లి జరిపించారు. ప్రేమించి పెళ్లాడిన వ్యక్తితో సంతోషంగా గడపొచ్చని భర్తతో మెట్టింటికి అడుగుపెట్టిన అనూషకు నిరాశే ఎదురైంది. అత్తమామలతో పాటు భర్త నుంచి వరకట్న వేధింపులు మొదలయ్యాయి. కొద్దిరోజులుగా కట్నం కోసం వారు వేధింపులకు గురిచేశారు. వారం రోజుల క్రితం విచక్షణారహితంగా కొట్టారు. ఈ విషయం తెలిసిన అనూష తల్లి, సోదరుడి వరసయ్యే వ్యక్తి వచ్చి ఆమెను పుట్టింటికి తీసుకెళ్లి చికిత్స చేయించారు. అయితే అనూషను మంచిగా చూసుకుంటానని చెప్పిన పరమేశ్.. గురువారం నాడు ఆమెను తీసుకుని ఇంటికి వెళ్లాడు. ఆ తర్వాత మరోసారి అనూషతో గొడవపడ్డాడు. ఆమెను తీవ్రంగా కొట్టాడు. దీంతో అనూష అపస్మారక స్థితిలోకి చేరుకుంది. ఇది గమనించిన స్థానికులు ఆస్పత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ అనూష మృతిచెందింది. బాధితురాలి సోదరుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. అనూషను పరమేశ్ ఇంటి బయట విచక్షణారహితంగా కొట్టడం అక్కడే సీసీ కెమెరాల్లో రికార్డయ్యింది. దీనికి సంబంధించిన వీడియో ఇప్పుడు వైరల్‌గా మారింది.

# పాతబస్తీలో 7 ఎకరాల ప్రభుత్వ భూమిని కాపాడిన హైడ్రా



- రూ. 400 ల కోట్ల విలువైన భూమి చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు..
- హైడ్రాను అభినందించిన పాతబస్తీవాసులు

హైదరాబాద్, డిసెంబర్ 19 (జనంసాక్షి) : పాతబస్తీలో గజం ఖాళీ జాగా లేకుండా లక్షలాది నివాసాలున్న చోట.. ఏకంగా 7 ఎకరాలను ఓ ప్రబుద్ధుడు కబ్జా చేస్తే.. ఆ భూమిని హైడ్రా శుక్రవారం కాపాడింది. పోలీసు స్టేషన్లో కేసులకు వెరవకుండా.. కోర్టు ఫైన్లు కూడా పట్టించుకోకుండా.. చుట్టూ ఇనుప రేకులతో లోపల ఏం జరుగుతుందో తెలియకుండా ప్రహరీ నిర్మించి.. ఆక్రమణలో ఉన్నవారిని హైడ్రా ఖాళీ చేయించింది. రెవెన్యూ అధికారుల సమక్షంలో.. పోలీసు బందోబస్తు మధ్య ఇనుప రేకుల ప్రహరీని తొలగించి.. అక్కడ హైడ్రా ఫెన్సింగ్ ఏర్పాటు చేసింది. ప్రభుత్వ భూమిగా వివరాలు పేర్కొంటూ హైడ్రా బోర్డులు పెట్టింది. దీంతో అక్కడి స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. జనాభా ఎక్కువగా ఉన్న పాతబస్తీలో గజం జాగా దొరకని ప్రాంతంలో ఏకంగా 7 ఎకరాల ప్రభుత్వ భూమి ఉండడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. హైడ్రా శుక్రవారం కాపాడిన 7 ఎకరాల భూమి విలువ దాదాపు రూ. 400 కోట్ల వరకూ ఉంటుందని అధికారులు అంచనా వేశారు. కబ్జాదారులు మాయం చేసిన చెరువుతో పాటు.. నాలాలను పునరుద్ధరిస్తే బమ్ రుక్నుద్దౌలా మాదిరి ఆహ్లాదకర వాతావరణం ఏర్పడుతుందని చెబుతున్నారు.

### కేసులున్నా వెరవని కబ్జాదారులు..

హైదరాబాద్ జిల్లా బండ్లగూడ మండలం కందికల్ విలేజ్‌లోని మొహమ్మద్‌నగర్ – లాలితాబాగ్ ప్రాంతం, రైల్వే ట్రాక్ సమీపంలో టౌన్ సర్వే నంబర్ 28, బ్లాక్:ఎఫ్, వార్డు నంబర్ 274లో మొత్తం 9.11 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఇప్పటికే 2 ఎకరాలు కబ్జా అయి.. నివాసాలు వచ్చేశాయి. ఆ నివాసాల జోలికి వెళ్లకుండా కబ్జాలో ఉన్న 7 ఎకరాల భూమిని హైడ్రా కాపాడింది. సర్వే ఆఫ్ ఇండియా మ్యాప్స్ ప్రకారం అక్కడ చెరువు ఉన్నట్టు నిర్ధారణ అయ్యింది. కాని ఆ చెరువు ఆనవాళ్లు ఎక్కడా లేకుండా మట్టితో కబ్జాదారులు కప్పేశారు. ఈ భూమిని కబ్జా చేసి తనదంటూ ఆర్. వెంకటేష్ కుటుంబ సభ్యులు మరియు ఇతరులు పోరాడుతున్నారు. వీరి పై భవానిపురం పోలీసు స్టేషన్‌లో రెవెన్యూ అధికారులు కేసులు కూడా పెట్టారు. ఇప్పుడు ఆయన వారసులు ఒక పక్కన ఈ భూమి తమదంటూ చెబుతుండగా.. వారి వద్ద నుంచి పట్టాభి రామి రెడ్డి కొన్నానంటూ మరోవైపు కబ్జాలో భాగస్వామ్యం అయ్యాడు. ఈ మేరకు కోర్టులో కేసు కూడా వేశాడు. అయితే ప్రభుత్వ భూమిని ఏ ప్రాతిపదికన తనదిగా చెప్పుకుంటారని.. కోర్టు సమయం వృథా చేసినందుకు కోటి రూపాయలు ఫైన్ కూడా వేసింది. అయినా కబ్జాదారులు ఖాళీ చేయకుండా కోర్టులు చుట్టూ తిరుగుతున్నారు.

మొహమ్మద్‌నగర్ – లాలితాబాగ్ ప్రాంతంలో, రైల్వే ట్రాక్ సమీపంలో ప్రభుత్వ భూమితో పాటు నాలా, కుంటను కబ్జా దారుల చెర నుంచి విముక్తి కల్పించిన హైడ్రాకు స్థానికులు ధన్యవాదాలు తెలిపారు. హైడ్రాకు ఫిర్యాదు చేయగానే.. స్థానికంగా విచారించి.. వెంటనే చర్యలు తీసుకోవడాన్ని కుమ్మరి వాడి పీస్ వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులు ఆనందం వ్యక్తం చేశారు. రెండు కమ్యూనిటీల మధ్య ఉన్న సున్నితమైన ప్రాంతంలో కబ్జాలకు పాల్పడిన వారు ప్లాట్లుగా మార్చి అమ్మేందుకు ప్రయత్నించడం వివాదంగా మారింది. వీరి వెనుక బడాబాబులు ఉన్నారంటూ ఫిర్యాదు దారులు పేర్కొన్నారు. హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆక్రమణదారులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని.. అక్కడ నాలాతో పాటు.. చెరువును పునరుద్ధరిస్తే పాతబస్తీలో చాలా ప్రాంతాలకు వరద ముప్పు తప్పుతుందని స్థానికులు పేర్కొన్నారు.

# నిజాంపేటలో 13 ఎకరాల ప్రభుత్వ భూమిని కాపాడిన హైడ్రా

- రూ. 1300 కోట్ల విలువైన భూమి చుట్టూ ఫెన్సింగ్ నిర్మాణం



హైదరాబాద్, డిసెంబర్ 19 (జనంసాక్షి) : మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా, బాచుపల్లి మండలం, నిజాంపేట విలేజ్‌లో 13 ఎకరాల ప్రభుత్వ భూమిని హైడ్రా శుక్రవారం కాపాడింది. ఈ భూమి విలువ దాదాపు రూ. 1300 కోట్ల వరకూ ఉంటుందని అంచనా. సర్వే నంబరు 186, 191తో పాటు 334లలో ప్రభుత్వ భూమి కబ్జా అవుతోందని.. కాపాడాలని బాచుపల్లి మండల రెవెన్యూ అధికారులు హైడ్రాను కోరారు. కబ్జాలతో ఇప్పటికే కొంత భూమి ఆక్రమణలకు గురి అయ్యిందని ఫిర్యాదులో పేర్కొన్నారు. వెంటనే ఫెన్సింగ్ ఏర్పాటు చేసి కాపాడాలంటూ హైడ్రాను కోరారు. హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్ గారి ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారులతో కలిసి హైడ్రా అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సర్వే నంబరు 334లో ఇప్పటికే 4 ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జాలు జరిగి శాశ్వత నివాసాలు కూడా వచ్చినట్టు నిర్ధారించుకుంది. నివాసాల జోలికి వెళ్లకుండా.. అక్కడ మిగిలి ఉన్న 13 ఎకరాల ప్రభుత్వ భూమిలో వెలిసిన తాత్కాలిక షెడ్డులను హైడ్రా తొలగించింది. 13 ఎకరాల ప్రభుత్వ భూమి చుట్టూ హైడ్రా ఫెన్సింగ్ వేసింది. అలాగే హైడ్రా బోర్డులు కూడా ఏర్పాటు చేసింది.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370